PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 219 | విజయవాడ, బుధవారం 12 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 12 March 2025 | Rs

లోక్‌సభ ఎన్నికల వరకే ఇండియా బ్లాక్

- 'ద హిందూ' ఇంటర్వ్యూలో ప్రకాశ్ కరత్

7

చివరి లీగ్‌లో ముంబయికి నిరాశ

- బెంగళూరు చేతిలో 11 పరుగుల తేడాతో ఓటమి
- ఫైనల్‌కు ఢిల్లీ

8

జనాభా విధానంపై
ప్రత్యేక దృష్టి

- పాపులేషన్ డైనమిక్స్ సెమినార్‌లో చంద్రబాబు
- పెద్ద కుటుంబాలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- ఇద్దరు పిల్లలకన్నా తక్కువ ఉంటే పోటీకి అనర్హులు చేయడంపై ఆలోచన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి/మంగళగిరి రూరల్

రాష్ట్రంలో జనాభా విధానం రూపకల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పణాళిక శాఖ, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయాల అధ్వర్యంలో మంగళవారం పాపులేషన్ డైనమిక్స్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ జనాభాను సరైన రీతిలో పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిఉందని చెప్పారు. అంతకుముందు ఇదే అంశంపై వివిధ ప్రాంతాలు, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన డెమోగ్రఫీ నిపుణులు చర్చలు జరిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో జనాభా పెరుగుతుండగా, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గుతోందని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొత్తలో జనాభా పెరుగుతోందితప్ప భూమి, నీరు, ఆహారం వంటివి పెరగడం లేదని గుర్తించానని, అప్పట్లో ఒకరు లేదా ఇద్దరు చాలని కూడా చెప్పానని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితులతో తాను కూడా రియలైజ్ అవ్వాల్సివస్తోందన్నారు. పిల్లలు, యువత, వృద్ధుల మధ్య వయసు అంతరం పెరుగుతోందని, అందుకే పిల్లలు పెరగాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు వివరించాఉరు. జననాల రేటు అత్యధికంగా బీహార్‌లో మూడు శాతం ఉండగా, రాష్ట్రంలో 1.5 శాతం ఉందని, తమిళనాడులో s1.4 శాతంగా ఉందని చెప్పారు. దేశంలోని అనేక మంది విదేశాలకు వెళ్లిపోతున్నందున కూడా సమస్య పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో స్టెరిలైజేషన్ రేటు కూడా 70 శాతంగా ఉందని వివరించారు. సాధారణ ప్రవవమే ఉత్తమమైనదని, అయితే ఆసుపత్రుల్లో ఆపరేషన్ల ద్వారానే ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయని సదస్సుల్లో నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలపైనా ఆయన స్పందించారు. దీనివల్ల మహిళలు ట్యూబెక్టమీకి మొగ్గు చూపిస్తున్నారని, సంతానం తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణమని వ్యాఖ్యానించారు. అందుకే ఇకపై కొత్త విధానాలను తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇద్దరు కన్నా తక్కువ పిల్లలు కనేవారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా చేసే బిల్లును తీసుకువచ్చే మిగతా 7లో

అత్యంత కాలుష్య రాజధానిగా ఢిల్లీ

- కాలుష్య నగరంగా బైర్నిహట్
- టాప్ 20 నగరాల్లో 13 భారత్‌లోనే

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంగా వున్న టాప్ 20 నగరాల్లో 13 నగరాలు భారత్‌లోనే వున్నాయి. వీటిల్లో మేఘాలయలోని బైర్నిహట్ నగరం ప్రపంచలోనే ప్రథమ స్థానంలో వుందని మంగళవారం ప్రచురితమైన కొత్త నివేదిక పేర్కొంది. కాలుష్య రాజధాని నగరాల్లో ఢిల్లీ తన మొదటిస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచ నగరాల్లోని వాయు నాణ్యతపై స్విస్ ఎయిర్ టెక్నాలజీ కంపెనీ ఐక్యు ఎయిర్ 2024 సంవత్సరానికి వెలువరించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన దేశంగా భారత్ 2023లో మూడో స్థానంలో ఉండగా, 2024లో ఐదవ స్థానంలోకి వచ్చింది.కొంత మెరుగుదల ఉన్నప్పటికీ ఇంకా చేయవలిసింది ఎంతో ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీని దాటి బైర్నిహట్ మొదటి స్థానంలో చేరడానికి అక్కడ ఉన్న పరిశ్రమలు వెదజల్లే కాలుష్య ప్రధాన కారణం. ప్రపంచంలోని టాప్ 20నగరాల్లో పొరుగునున్న పాకిస్తాన్‌లో నాలుగు నగరాలుండగా, చైనాలో ఒకటి వుంది. క్యూబిక్ మీటర్‌కు 50.6 మైక్రోగ్రాములు చొప్పున గతేడాది భారత్‌లో పిఎం 2.5 కాన్‌సెంట్రేషన్‌ల్లో ఏడు శాతం క్షీణత నమోదైంది. 2023లో ఇది 54.4 మైక్రోగ్రామ్స్‌గా వుంది. గాలి నాణ్యత ఢిల్లీలో చాలా అధ్వాన్న స్థితికి చేరుకుంది. 2023లో క్యూబిక్ మీటర్ గాలిలో 102.4 మైక్రో గ్రాములుండగా, 2024కి వచ్చేసరికి అది 108.3కి చేరుకుంది. భారత్‌లోని అత్యంత కలుషితమైన నగరాల్లో బైర్నిహట్, ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లాన్‌పూర్, ఫరిదీబాద్, లోని, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్‌నొయిడా, భివాండి, ముజఫర్‌నగర్, హనుమాన్‌ఘడ్, నొయిడాలు వున్నాయి. డబ్ల్యుహెచ్‌ఓ పరిమితి విధించిన కాలుష్యం కన్నా 10రెట్లు అధికంగా వున్న నగరాలు భారత్‌లో 35శాతం వున్నాయని నివేదిక పేర్కొంది.

ధర్మేంద్రపై
ఆగ్రహజ్వాలలు

పార్లమెంటు ఉభయ సభల్లో రెండో రోజూ దుమారం

నల్ల దుస్తులతో డిఎంకె నేతల నిరసన

కేంద్ర విద్యామంత్రిపై ప్రివిలేజ్ నోటీస్

ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు వద్ద నల్ల దుస్తులు ధరించి ఆందోళన చేస్తున్న తమిళనాడు ఎంపీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమిళనాడు ఎంపీలు అనాగరికులు, అప్రజాస్వామికవాదులంటూ దురహంకార వ్యాఖ్యలు చేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం పలుచోట్ల నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పార్లమెంటు ఉభయసభల్లో రెండో రోజూ ధర్మేంద్ర వ్యాఖ్యలు, ఆయన వ్యవహరించిన తీరుపై దుమారం చెలరేగింది. డిఎంకెకు చెందిన ఎంపీలందరూ నల్లని దుస్తులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. ధర్మేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ అటు సభలోనూ, సభ వెలుపల ఆందోళన చేపట్టారు. వీరికి ప్రతిపక్షాలకు చెందిన పలువురు ఎంపీలు మద్దతు తెలియజేశారు. ఒక ప్రాంతానికి చెందిన ఎంపీలందరినీ అనాగరికులు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేయడం ద్వారా ధర్మేంద ప్రధాన్ సభా హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని, ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా లోక్‌సభలో డిఎంకె ఎంపీ కనిమొళి ప్రివిలేజ్ నోటీసులు ఇచ్చారు. అనంతరం పార్లమెంటు ప్రాంగణం వద్ద జరిగిన ఆందోళనలో కనిమొళి మాట్లాడుతూ తమిళనాడులో పిల్లల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని విమర్శించారు. జాతీయ విద్యా విధానం, త్రిభాషా విధానాన్ని అమలు చేయకపోతే విద్యా రంగానికి నిధులు నిలిపివేస్తామని కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తోందని ఆమె విమర్శించారు. తమిళనాడులో పిల్లలకు రావాల్సిన నిధులను నిలిపివేసే అధికారం కేంద్రానికి లేదన్నారు.

రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం విద్యాశాఖ పనితీరుపై చర్చ మొదలైంది. చర్చ ప్రారంభించాలని కాంగ్రెస్ సభ్యుడు దిగ్విజయ్ సింగ్‌ను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సూచించారు. ఇదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పాలని డిఎంకె ఎంపిలు డిమాండ్ చేశారు. ఈ గందరగోళం మధ్య జోక్యం చేసుకున్న ఖర్గే ఉదయం తాను మాట్లాడేటప్పుడు కూడా విద్యాశాఖ మంత్రి సభలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తోందన్నారు. అప్రజాస్వామిక చర్యలను ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని చెబుతూ..ఖర్గే ఓ హిందీ పదాన్ని వాడారు. దీనిపై అధికార పక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతిపక్ష నేత వాడిన పదజాలం ఖండించదగిందని రాజ్యసభ పక్షనేత జెపి నడ్డా అన్నారు. ఖర్గే క్షమాపణలు చెప్పాలని, ఆయన అన్న మాటలను రికార్డుల నుంచి మిగతా 7లో

రంగు మారింది!

- కొత్త రంగులతో యూనిఫారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫారం దుస్తుల రంగు మారనుంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కొత్త రంగులతో విద్యాశాఖ అందించనుంది. ఇందుకు సంబంధించిన డిజైన్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఖరారు చేశారు. సిమెంట్ కలర్ ప్యాంట్, లైట్ బిస్కెట్ కలర్‌పై చెక్స్ ఉన్న చొక్కాతో యూనిఫారం అందించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

'అన్నదాతా...సుఖీభవ'
ఒకేసారి ఇవ్వలేం...!

- కౌలు రైతు చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణ
- వ్యవసాయ సంక్షోభంపై మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇచ్చే పెట్టుబడి సాయాన్ని ఒకే సారి ఇవ్వలేమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు చెప్పారు. వ్యవసాయ సంక్షోభంపై మండలిలో మంగళవారం జరిగిన లఘు చర్చలో పిడిఎఫ్ సభ్యుడు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ సొమ్మును విడతలవారీగా కాకుండా ఒకే సారి ఇస్తే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఒకేసారి ఇవ్వడం సాధ్యం కాదని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎంకిసాన్ సమ్మాన్ నిధి సొమ్ముతో పాటు మూడు వాయిదాల్లోనే తాము చెల్లిస్తామని చెప్పారు. రూ.12,500 ఒకే సారి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ తరువాత పిఎంకిసాన్‌కు ముడిపెట్టి విడతల వారిగా ఇచ్చారని, తాము కూడా రూ.14 వేలు మూడు విడతలలో ఇస్తామని చెప్పారు. కేంద్రం ఆరు వేల రూపాయలను యదాతథంగా ఇస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కౌలు రైతు చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చేందుకు రైతులు, రైతు సంఘాలతో పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్టు తెలిపారు. 2019లో వైసిపి అధికారంలోకి రాగానే తీసుకువచ్చిన కౌల్దారి చట్టం వల్ల రైతులు ఇబ్బందులుపడుతున్నారని, భూ యజమాని సంతకం ఉంటేనే ప్రభుత్వం సాగు ధృవీకరణపత్రం(సిసిఆర్‌సి) ఇచ్చేలా రూపొందించిన నిబంధనల వల్ల చాలా మంది రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇబ్బందులు వస్తున్నాయని గుర్తించి చట్టం మార్పునకు తగిన కసరత్తు జరుగుతోందని ఇందులో భాగంగా రైతులు, రైతు సంఘాలు, వామపక్షాలు, ప్రజలతో చర్చిస్తున్నట్టు ఆయన వివరించారు. మండలిలో ప్రతిపక్షనాయకుడు బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ ఎక్కువ మంది కౌలు రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో 2019లో వైసిపి ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చినట్టు తెలిపారు. ఆర్‌బికేల ద్వారా రైతులకు అనేక సదుపాయాలు మిగతా 7లో

వర్గీకరణపై సిఎస్‌కు నివేదిక

- సమర్పించిన ఏకసభ్య కమిషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన సీనియర్ ఐఎఎస్ అధికారి అధ్యక్షతన నియమితులైన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా తన నివేదికను మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు అందచేశారు. గత నవంబరు 15 ప్రభుత్వం కమిషన్‌ను నియమించగా నవంబరు 27న కమిషన్ బాధ్యతలు స్వీకరించింది. మూడు నెలల పాటు 13 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజాభిప్రాయసేకరణ చేశారు. వివిధ సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పలు సిఫార్సులతో తుది నివేదికను మంగళవారం సమర్పించారు.

అమరావతిలో రూ.37వేల కోట్ల పనులకు ఆమోదం

2

దూసుకొచ్చిన మృత్యువు

- ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన కర్ణాటక ఆర్‌టిసి బస్సు
- ఐదుగురు దుర్మరణం
- మృతుల్లో భార్యాభర్తలు

ప్రజాశక్తి- ఆదోని రూరల్ (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండవగల్లు గ్రామ సమీపంలో అతివేగంగా వెళ్తున్న కర్ణాటక ఆర్‌టిసి బస్సు రెండు బైకులపైనుంచి దూసుకెళ్లడంతో ఇద్దరు భార్యాభర్తల సహా ఐదుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఉన్నారు. మంగళవారం చోటుచేసుకున్న ఈ విషాద ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... కర్ణాటక రాష్ట్రం గంగావతి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు ఆదోని నుంచి రాయచూర్‌కు అతివేగంగా వెళ్తూ అదుపు తప్పి ముందు వెళ్తున్న రెండు బైకులను బలంగా కొట్టింది. దీంతో, ఒక బైక్‌పై కుప్పగల్ నుంచి ఆదోని వస్తున్న కురువ ఈరన్న (25), ఆయన భార్య ఆదిలక్ష్మి (20) అక్కడికక్కడే మృతి చెందారు. ఇంకో బైక్‌పై వెళ్తున్న కర్ణాటక రాష్ట్రం మాన్వికి చెందిన హేమాద్రి (40), ఆయన భార్య నాగరత్న (35) దుర్మరణం పాలయ్యారు.

తీ వ్రంగా గాయ పడిన వారి కుమారుడు దేవ రాజు (22) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనా స్థలిని డిఎస్‌పి మర్రిపాటి హేమలత, తాలూకా సిఐ నల్లప్ప,పెద్దతుంబలం ఎస్ఐ మహేష్ కుమార్ పరిశీలించారు.

మృతదేహాలను ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఘటనా స్థలానికి కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ చేరుకుని వివరాలు సేకరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. గంగావతి డిపోకు చెందిన కర్ణాటక బస్సు డ్రైవర్ మహబూబ్ బాషాపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఆదిలక్ష్మి(ఫైల్)

ఈరన్న(ఫైల్)

హేమాద్రి (ఫైల్)

నాగరత్న (ఫైల్)

దేవరాజ్ (ఫైల్)

పాకిస్తాన్‌లో రైలు హైజాక్

- బందీలుగా 182 మందికి పైగా ప్రయాణికులు
- ఆపరేషన్‌లో 20 మంది సైనికుల మృతి
- బలూచ్ లిబరేషన్ ఆర్మీ పంజా

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లోని వాయవ్య బెలూచిస్తాన్‌లో ప్రయాణికుల రైలును సాయుధ తీవ్రవాదులు మంగళవారం హైజాక్ చేశారు. 182మందికి పైగా ప్రయాణికులన బందీలుగా తీసుకున్నారు. రైలు డ్రైవర్‌ను గాయపరిచారని అధికారులు తెలిపారు. క్వెట్టా నుంచి పెషావర్‌కు రైలు ప్రయాణిస్తుండగా, బోలన్ జిల్లాలో ఈ దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ తెలిపారు. డ్రైవర్ గాయపడడంతో నిర్జన ప్రాంతంలో రైలు ఆగిపోయిందని చెప్పారు. కాగా సైనిక బలగాలు సంఘటనా ప్రాంతానికి చేరగా.. ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో 20 మంది సైనికులు చనిపోయారని మీడియా కథనాలు వస్తున్నాయి. బందీలను విడిపించుకోవటానికి పాక్ ప్రభుత్వం ఎయిర్ స్ట్రైక్‌కు రంగం సిద్ధం చేసినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. అయితే రైలులో ప్రయాణికుల పరిస్థితి ఎలా వుందో వెంటనే తెలియరాలేదు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో రైలు క్వెట్టా నుంచి బయలుదేరింది. పెషావరకు చేరుకోవడానికి 30 గంటలకు పైగా పడుతుంది. పాకిస్తాన్‌లో ఏండ్ల తరబడి తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వేర్పాటువాద బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్‌ఎ) ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. అత్యవసర చర్యలు చేపట్టాల్సిందిగా బలూచిస్తాన్ ప్రభుత్వం స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రైలుకు 9 బోగీలు వున్నాయని, దాదాపు 500 మంది ప్రయాణికులు వుంటారని రైల్వే కంట్రోలర్ తెలిపారు. సొరంగం నెంబరు 8లో రైలును సాయుధులు ఆపేశారు. ట్రాక్‌ను పేల్చేసి..ఉగ్రవాదులు ట్రైన్‌ను హైజాక్ చేశారు. ప్రయాణికులు, సిబ్బందితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నామని కంట్రోలర్ చెప్పారు. సైనిక ఆపరేషన్ ప్రారంభిస్తే బందీలందరినీ ఊచకోత కోస్తామని ముందస్తుగా బిఎల్‌ఎ హెచ్చరించింది. ఈ రక్తపాతానికి పూర్తిగా ప్రభుత్వానిదే, సైన్యానిదే బాధ్యత అవుతుందని ప్రకటించింది. హోంమంత్రి మొహిసిన్ నక్వి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకులైన ప్రయాణికులపై దాడులు చేసిన వీరు ఎలాంటి క్షమాభిక్షకు అర్హులు కాదని విమర్శించారు.

డీలిమిటేషన్ వ్యతిరేక సదస్సుకు బిజెడి

భువనేశ్వర్ : లోక్‌సభ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్)ను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో చెన్నయ్‌లో ఈ నెల 22న డిఎంకె నిర్వహించనున్న సదస్సుకు ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతా దళ్ (బిజెడి) హాజరు కానుంది. ఈ మేరకు డిఎంకె నాయకులు దయానిధి మారన్, తమిళనాడు ఐటిశాఖ మంత్రి టిఆర్‌బి రాజాజా భువనేశ్వర్ వెళ్లి నవీన్ పట్నాయక్‌ను ఆహ్వానించగా అందుకు ఆయన సమ్మతించారు. ఈ విషయాన్ని బిజెడి ఉపాధ్యక్షులు దేబీ ప్రసాద్ మిశ్రా తెలిపారు. డీలిమిటేషన్ సమస్య పట్ల తమ పార్టీ కూడా ఆందోళన వ్యక్తం చేస్తోందని, 22న జరిగే సమావేశానికి నవీన్ పట్నాయక్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దయానిధి మారన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్ష ధోరణితో చేస్తున్న డీలిమిటేషన్ కసరత్తుకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఇప్పటికే తమ అధినేత స్టాలిన్ నొక్కి చెప్పారని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, పంజాబ్‌కు ఎక్కువ ఎంపీ స్థానాలను కోలోనష్టపోతాయని మారన్ చెప్పారు. ఇప్పటికే నిధుల్లో కేంద్రం కోత విధిస్తోందని, ఇక ఎంపీ స్థానాలు తగ్గిపోతే అస్సలు పట్టించుకోబోదని ఆందోళన వ్యక్తం చేశారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

విఒఎలకు గుదిబండలా కాలపరిమితి సర్క్యులర్

- ఉపసంహరించుకోవాలంటూ ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ

విఒఎలకు గుదిబండగా తయారైన మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌పై శాసన మండలిలో మాట్లాతానని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో విఒఎలు మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.రూపాదేవి అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. విఒఎలకు టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విఒఎలకు కాలపరిమితి సర్క్యులర్ ఉద్యోగుల మెడపై కత్తిలాగా ఉందని, వెంటనే దాన్ని రద్దు చేయాలని కోరారు. అన్యాయంగా తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, మహిళా మార్టుల్లో బలవంతపు కొనుగోళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. విఒఎల సమస్యలపై సంబంధిత మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు అయ్యేంత వరకు విఒఎలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అండగా ఉంటారని తెలిపారు. విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా విఒఎలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు ఇవ్వడం లేదని, దీనివల్ల పెరిగిన ధరలతో విఒఎల కుటుంబాలు గడవటం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు అయ్యేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడు తూ.. విఒఎల ఉపాధికి, మిగతా 7లో

లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టానికి ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణీకరణ, పారిశ్రామికవృద్ధి జరుగుతున్న నేపథ్యంలో లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగం, నిర్వహణ, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. దీన్ని మంగళవారం అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. బహుళ అంతస్తుల భవనాల వినియోగం నేపథ్యంలో ప్రమాదాలూ పెరిగే అవకాశం ఉన్నందున ఈచట్టం తీసుకొచ్చినట్లు పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టం 2025'గా పేర్కొన్న ఈ చట్టం కింద ఇక ముందు లిఫ్టు, ఎస్కలేటర్ల యజమానులు, నిర్వహణదారులు నమోదు చేసుకుని అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. లిఫ్టులు వినియోగించేవారి భద్రత నేపథ్యంలో తమిళనాడు, కేరళ, కర్నాటక, ఉత్తరప్రదేశ్, బీహార్లలో ఉన్న ఈ విధమైన చట్టాలను అధ్యయనం చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పెట్టాలనుకునే వారందరూ తప్పనిసరిగా చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుని అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని బిల్లులో పేర్కొన్నారు.

17న పంచాయతీ కార్మికుల మహాధర్నా

- ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పంచాయతీ కార్మికులు దశాబ్దాల తరబడి వెట్టిచాకిరీ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, కోర్టు తీర్పులు, కార్మికులు పోరాడి సాధించుకున్న ఉత్తర్వులను బుట్టదాఖలు చేస్తూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ అంశాలపై ఈ నెల 17న విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాలో గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో 28 వేల మంది పంచాయతీ కార్మికులు, మరో 20 వేల మంది గ్రీన్ అంబాసిడర్లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. వీరికి నెలకు రూ.5 నుంచి 12 వేల లోపే జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. 4 నుంచి 18 నెలల వరకూ కొన్నిచోట్ల బకాయిలు పేరుకుపోయినట్లు చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న జిఒలు 551, 132, 142, 680 అమలు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వేలాదిమందిని రాజకీయ కక్షలతో తొలగిస్తున్నారని తెలిపారు.

అమరావతి అప్పులపై చంద్రబాబు అబద్ధాలు

- వైసిపి నాయకులు వెంకటరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి అప్పుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసిపి సహాయ కార్యదర్శి కారుమూరి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి కోసం ప్రపంచబ్యాంకు, ఎడిబి, హడ్కో నుండి తీసుకున్న అప్పుల్లో కేంద్రసాయం రూ.1,500 కోట్లు మాత్రమేనని వివరించారు. అమరావతి కోసం గతంలో చంద్రబాబునాయుడు రూ.5,335 కోట్లు అప్పు చేశారని, దానికి వడ్డీ కింద రూ.1,573 కోట్లు కడుతున్నారని వివరించారు. ఇంకా రూ.37 వేల కోట్ల రుణం తీసుకుంటున్నారని వివరించారు. వైసిపిసి ఎంపి గురుమూర్తి అడిగిన ప్రశ్నలో కేంద్ర గ్రాంటు రూ.1500 కోట్లు మాత్రమేనని, మిగిలినదంతా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని స్పష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి దాన్ని తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు.

18 నుంచి ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ముగింపులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం బహుమతులు , క్రీడా సామాగ్రిని పరిశీలించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో పరిశీలించారు. ఈ పోటీలపై స్పీకర్ అధికారులు, చీఫ్ విప్‌లతో సమావేశం నిర్వహించారు. 18వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభం కానుంది. విజేతలకు ప్రైజులు, మెమెంటోలు అందజేయడం, క్రీడల్లో పాల్గొనే వారికి గాను ప్రత్యేక డ్రెస్సు శాప్ చైర్మన్ రవి నాయుడుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలు రాజకీయ నాయకులకు రిలీఫ్ కలిగించేలా నిర్వహించాలని, ఇంకా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. శాసనసభ్యులు, మండలి సభ్యులు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. మార్చి 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. మండలిలో చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, శాసనసభలో విప్ గణబాబు,శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రాజకీయ ముసుగులో నేరాలను సహించం

- హోమ్‌శాఖ పద్దుపై చర్చలో సిఎం చంద్రబాబునాయుడు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయ ముసుగులో నేరాలు చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హోమ్‌శాఖ పద్దుపై మంగళవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తామని అన్నారు. మహిళల రక్షణ కోసం శక్తియాప్ తెచ్చినట్లు చెప్పారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ ముఖ్యమని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వాడకం విపరీతంగా పెరిగిందని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా టిడిపి ఆందోళన చేస్తే తమ కార్యాలయంపైనే దాడికి దిగారని అన్నారు. ఏ రాజకీయ పార్టీకైనా కార్యాలయమంటే దేవాలయమని, గతంలో ఎక్కడా పార్టీ ఆఫీసులపై దాడులు జరిగిన ఘటనలు లేవని అన్నారు. రాజకీయ కక్షసాధింపులకు తాను దూరంగా ఉంటానని చెప్పారు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయి సాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు తెలిపారు. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదన్నారు. గంజాయి సాగుచేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని, తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కోరారు.

పిచ్చిరాతలు రాస్తే అంతే సంగతులు

గత పాలకులు రాజకీయ లబ్ధికోసం ఎంతకైనా దిగజారారని, సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారని తెలిపారు, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేసి ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా పిచ్చి రాతలు రాస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఠా నాయకులు, రౌడీ అనేమాట వినబడకూడదని గతంలో మెసేజ్ ఇచ్చి ఆచరణలో చూపించానని, ఇప్పుడూ అదే చేస్తామని అన్నారు.

22ఏ ఉపయోగించి భూ దందాలు

ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ కింద కొత్తచట్టం తీసుకొస్తున్నామని, గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంత కాదని తెలిపారు. 22ఏ ఉపయోగించి భూదందాలు చేశారని, రికార్డులు తారుమారు చేస్తూ ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారని అన్నారు. ఈ నేపథ్యంలో కొత్త చట్టం తీసుకువస్తున్నామని, ఎవరైనా భూ కబ్జాకు పాల్పడాలంటే భయపడే విధంగా ఉంటుందని తెలిపారు.

వివేకా కేసులో సాక్షుల మరణంపై ఆందోళన

సంచలనం కలిగించిన వివేకానంద రెడ్డి హత్య కేసు తలుచుకుంటేనే ఆందోళన కలుగుతోందని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ కేసులో ఆరుగురు సాక్షులు చనిపోయారని, దీనిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. 2019లో వివేకా హత్య జరిగిన సమయంలో గుండెపోటుతో చనిపోయినట్లు మెసేజ్ వచ్చిందని, ఎన్నికల హడావుడిలో అదే నిజమనుకున్నామని అన్నారు. నేరస్తులు ఏ విధంగా ట్రాప్‌లో వేస్తారో ఇదొక ఉదాహరణని, మధ్యాహ్నం బాడీ పోస్టుమార్టం చేయాలని ఆయన కూతురు సునీత అడగకపోయి ఉంటే నిజం సమాధయ్యేదని అన్నారు. అప్పటి వరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టివి ఛానల్ పోస్టుమార్టం తరువాత మాట మార్చిందని చెప్పారు. నారాసుర రక్తచరిత్ర అంటూ విష ప్రచారం చేశారని తెలిపారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా నేడు రాజకీయాలు చేస్తున్నారని, తన 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాలు మరక అంటకుండా ఉన్నానని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకోవచ్చునుకుంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వవని హెచ్చరించారు.

వరద బాధితులందరికీ సాయం అందించాం : హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ వరదల్లో బాధితులందరికీ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనమండలి ప్రశ్నోత్తరాలు చైర్మన్ కె మోషేన్ రాజు అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రూ.497.07 కోట్లు విరాళంగా వచ్చాయని వైసిపి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్, మహమ్మద్ రూహుల్లా అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో మంత్రి అనిత సమాధానం చెప్పారు. వరద బాధిత కుటుంబాలు, వ్యక్తులకు సహాయం, ఉపశమనం అందించడానికి విరాళాల నుంచి రూ.274.95కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పరిహారం అందక చాలా మంది బాధితులు రోడ్డెక్కి ధర్నా చేశారని, వారిపై పోలీసులు కూడా లాఠీచార్జ్ చేశారని తెలిపారు. వరద వచ్చిన సమయంలో ఆపరేషన్ బుడమేరు చేపడతామని మున్సిపల్ శాఖమంత్రి పి నారాయణ వెల్లడించారని తెలిపారు. ఈ పనులు ఎంత వరకు వచ్చాయో చెప్పాలని కోరారు. రూహుల్లా మాట్లాడుతూ సాయం అందని బాధితులు చాలా మంది ఉన్నారని, ఈ అంశంపై కమిటీ వేయాలని కోరారు. మంత్రి అనిత మాట్లాడుతూ సాయం అందని బాధితులు కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అందిస్తామన్నారు. పరిహారం అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది.

మద్యం అమ్మకాల్లో 99వేల కోట్ల నగదు లావాదేవీలు: మంత్రి కొల్లు

గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాల్లో నగదు లావాదేవీలు రూ.99వేల కోట్లు జరిగాయని ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. 2019 నుంచి 2024 వరకు సుంకం చెల్లించని మద్యంపై 34,177 కేసులు నమోదు అయినట్లు, 40,918 మందిపై కేసులు నమోదు చేశామని టిడిపి సభ్యులు పి అశోక్‌బాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గత ప్రభుత్వం మద్యం ధరలను పెంచడం వల్ల ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకున్నారని, తద్వారా రాష్ట్రానికి ఆదాయం తగ్గిందన్నారు.

పాఠశాలలను దత్తత తీసుకోండి

ఎంఎల్‌ఏలకు లోకేష్ సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ ప్రాంతంలోని పాఠశాలలను ఎంఎల్‌ఏలు దత్తత తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష సూచించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ పాఠశాలలను దత్తత తీసుకోవడం, సిఎస్‌ఆర్ నిధులు, ఇతర కార్యక్రమాలతో నిధులు సమకూర్చుకుని పాఠశాలలను అభివృద్ధి చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 5 స్టార్ రేటింగ్ స్థాయికి తీసుకురావడానికి రూ.13,524 కోట్లు అవసరమని, ఇది ఒకే సారి చేయడం సాధ్యమయ్యే పని కాదన్నారు. రాష్ట్రంలోని 44,292 పాఠశాలల్లో 5 స్టార్ రేటింగ్ పాఠశాలలు ఒక్కటి కూడా లేవని, 4 స్టార్ రేటింగ్‌లో 6,700, 3 స్టార్ రేటింగ్‌లో 19,131, 2 స్టార్ రేటింగ్‌లో 16,416, 1 స్టార్‌లో 1,958, 0 స్టార్ రేటింగ్‌లో 87 పాఠశాలలు ఉన్నట్లు చెప్పారు. తెలంగాణలో ఉన్న రాష్ట్ర ప్రాచీన పత్ర భాండాగారం నుంచి అధికారిక పత్రాలు, శాసనాలు, రికార్డులు రాష్ట్రానికి రప్పించే విషయమై సభ్యులడిన ప్రశ్నకు సమాధానమిస్తూ...1769 నుంచి 1953 వరకూ రికార్డులు అన్ని వచ్చాయని, 15 కేలగిరిల రికార్డులకు గాను 7 కేలగిరిలు ఇచ్చినట్లు చెప్పారు.

జూన్‌కు హంద్రీ నీవా పనులు

హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి నిలిచిపోయిన పనులు జూన్ నాటికి పూర్తి చేసి, వచ్చే వర్షాకాలంలో ఈ పథకం పరిధిలో ఉన్న అన్ని చెరువులు నింపుతామని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీనికోసం రూ.3,040 కోట్లు కేటాయించినట్లు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టులో 13 నుంచి 37వ బ్లాక్ వరకూ జివిపిఆర్ ఇంజనీరింగ్ సంస్థకు పనులు కేటాయించడగా 73 శాతం మాత్రమే పూర్తి చేసి ప్రీకోజ్ చేసిందని మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పుత్తూరు మున్సిపాలిటీలో రూ.54.60 లక్షల పనుల్లో రూ.45.82 లక్షల విలువైన పనులు నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు లేకుండానే పూర్తి చేశారనిఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. డ్రైన్ల నిర్మాణం, తక్కు విక్రయం వంటి విషయాల్లోను నిబంధనలు పాటించలేదని దీనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. దొనకొండ ప్రాంతంలో 11 వేల ఎకరాల్లో రెండు అల్ట్రా మెగా సోలార్ పార్కులు ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సభ్యులకు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండు వృద్ధాశ్రమాలు మచిలీపట్నం, చిత్తూరులో నిర్వహిస్తున్నట్లు వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మరో 12 వృద్ధాశ్రమాలను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసినట్లు తెలిపారు.

అమరావతిలో రూ.37వేల కోట్ల పనులకు ఆమోదం

- సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని పరిధిలో రూ.37,702 కోట్ల విలువైన నిర్మాణ పనులకు సిఆర్‌డిఏ అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన అథారిటీ 45వ సమావేశం మంగళవారం ఉదయం జరిగింది. సమావేశ వివరాలను మంత్రి నారాయణ మీడియాకు వివరించారు. ప్రస్తుతం అమోదం పొందిన పనులకు 17వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో అనుమతి పొందుతామని, అనంతరం ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే నెలలో సుమారు 20 వేలమంది పనుల్లో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో దాదాపు రూ.48,012 కోట్ల విలువైన మొత్తం 73 పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. వీటిల్లో రూ.37,702 కోట్ల విలువైన పనులకు సంబంధించి 59 టెండర్లను సోమవారం తెరచినట్లు తెలిపారు. వీటిల్లో సిఆర్‌డిఏకు చెందిన 22 పనుల విలువ రూ.22,607 కోట్లని, ఎడిసికి సంబంధించిన 37 పనుల విలువ రూ.15,095 కోట్లని తెలిపారు. సిఆర్‌డిఏ ఆధ్వర్యాన చేయాల్సిన పనులు 24 ఉన్నాయని, ప్రస్తుతానికి 22 మాత్రమే చేస్తున్నామని వివరించారు. మిగిలిన రెండు పనులకు ఈ నెల 17న టెండర్లు ఓపెన్ చేస్తామని వివరించారు. అలాగే ఎన్‌టిఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, జాతీయ రహదారికి ఇంటర్‌నల్ రోడ్ల అనుసంధానం, కరకట్ట రహదారి నిర్మాణం తదితర పనులకు సంబంధించి రూ.16,781 కోట్ల విలువైన మరో 19 పనులకు ఈ నెలాఖరులోపు టెండర్లు పిలుస్తామని చెప్పారు. అమరావతి అభివృద్ధికి 2014-19 మధ్యకాలంలో దాదాపు రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిస్తే రూ.9 వేల కోట్లు వెచ్చించినట్లు పేర్కొన్నారు. 2014-19 మధ్య కాలంలో పలు సంస్థలకు భూములు కేటాయించామని, ఈ అంశంపై మంత్రుల బృంద సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 31 సంస్థలకు కేటాయించిన భూములకు అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. రెండు సంస్థలకు స్థలం మార్పునకు, మరో 11 సంస్థలకు స్థలం మార్పుతోపాటు కాల పరిధిని కూడా పొడిగించినట్లు పేర్కొన్నారు.

పన్నులతో రాజధాని కట్టం

అమరావతి అభివృద్ధికి దాదాపు రూ.64 వేల కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల నుండి ఏమాత్రమూ దీనికోసం ఖర్చు పెట్టేది లేదని మంత్రి తెలిపారు. . రైతుల నుండి సేకరించిన భూముల్లో 6203 ఎకరాలు సిఆర్‌డిఏకు మిగిలిందని, అందులో 1900 ఎకరాలు పలు సంస్థలకు కేటాయించామని పేర్కొన్నారు. అన్నీపోగా సిఆర్‌డిఏ వద్ద అభివృద్ధి చేసిన స్థలం 4000 ఎకరాలు ఉంటుందన్నారు. ఈ భూమి తనఖా పెట్టడం, వేలం వేసి అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో క్యాపిటల్ సిటీని నిర్మిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు, ప్రపంచబ్యాంకు నుండి రూ.15 వేల కోట్లు, వివిధ బ్యాంకు ద్వారా రూ.5 వేల కోట్లు సమీకరించినట్లు తెలిపారు. వాటితో పనులు ప్రారంభిస్తున్నామని, అభివృద్ధి పనుల వల్ల భూమిరేట్లు కూడా పెరుగుతాయని, అప్పుడు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంతో అసలు, వడ్డీలు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. అమరావతి రాజధాని ప్రాంతంలో అన్ని రకాల భూములు కలుపుకుని 53,500 ఎకరాలు ఉందని, అందులో 30 శాతం వరకూ గ్రీన్ అండ్ బ్లూ ఏరియాని అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎ అశోక్, కె ప్రసన్నకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన యూనివర్సిటీ కేంద్రం తెలంగాణలో ఉందని తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత పదేళ్ల అక్కడే కొనసాగించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. పదేళ్ల పూర్తికావడంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని సేవలను ఆకస్మికంగా నిలిపివేసిందని తెలిపారు. ఇప్పటికే కోర్సుల్లో చేరి పరీక్ష రాయాల్సిన విద్యార్థులు రెండు లక్షల మంది ఉన్నారని, వీరి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వివరించారు. మరో సెమిస్టర్ పూర్తయితేనే డిగ్రీ పట్టా విద్యార్థుల చేతికి వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే పరీక్షలు నిర్వహిస్తారో లేదోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే చొరవచూపి యూనివర్సిటీ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపకులపతిని నియమించాలని కోరారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్లో ఆమె మాట్లాడుతూ పెట్టుబడిసాయం లేదని, పండించిన పంటకు గిట్టుబాటుధర లభించక రైతులు కుదేలవుతున్నారని చెప్పారు. అయినా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అన్నారు. 'అన్నదాతా సుఖీభవ' పేరుతో పెట్టుబడిసాయంగా ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పారని, దానిలో కేంద్రం సాయం ప్రస్తావించలేదని, ఇప్పుడు కేంద్ర సాయాన్ని కలిపి చెబుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పంట విస్తీర్ణం 85 లక్షల ఎకరాల నుండి 70 లక్షల ఎకరాలకు తగ్గిపోయిందని పేర్కొన్నారు. ఎరువులతో రైతులు దగా పడుతున్నారని, నాణ్యమైన విత్తనాలూ అందడం లేదని వివరించారు. జగన్ సిఎంగా ఉన్న సమయంలో మిర్చికి క్వింటాకు రూ.21 వేలు నుండి రూ.27 వేలు ధర ఉందని, ఇప్పుడు క్వింటా తొమ్మిది వేలకు పడిపోయిందని అన్నారు. పత్తిధర ఐదువేలు దాటడం లేదని పేర్కొన్నారు.

ఉనికి కోసమే వైసిపి 'యువత పోరు'

- టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉనికి కోసమే వైసిపి 'యువత పోరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం విమర్శించారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.4,271 కోట్లు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో మాజీ సిఎం జగన్ ఆడుకున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే మంత్రి లోకేష్ చొరవ తీసుకొని రూ.800కోట్లు చెల్లించారని తెలిపారు. జగన్ హయాంలో నిరుద్యోగం పెరిగిందని, 2,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఫీజు పోరు అంటూ డ్రామాలాడుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే పరీక్షల సమయంలో ధర్నాలంటూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.

పంచాయతీ కార్మికులను పట్టించుకోండి

- 'జీరో అవర్'లో పలు సమస్యల ప్రస్తావన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్స్, డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసన సభలో మంగళవారం జరిగిన 'జీరో అవర్'లో రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మంది పంచాయతీల్లో పని చేస్తున్నారని, వీరికి తక్కువ మొత్తంలో జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులకు చాలా తక్కువ జీతాలు ఇచ్చి, సెలువులు కూడా ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని, అడ్మిషన్లకు టార్గెట్లు పెట్టి వేదిస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారధి తెలిపారు. వీరికి పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రశ్నిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. నందిగామలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. గిరిజన ప్రాంతాల్లో నివశిస్తున్న గిరిజనేతరులకు ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష కోరారు. పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో రోడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే చినరాజప్ప ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. టిటిడి బస్సులను గూడురుకు నడపాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కోరారు. గతంలో ఉన్న బస్సులను మాజీ మంత్రి పెద్దిరెడ్డి పుంగనూరుకు మార్చుకున్నారని చెప్పారు. వేసవిలో స్వర్ణముఖి నదికి 2 టిఎంసిల నీటిని విడుదల చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకినాడ స్మార్ట్ సిటీ పనులను పున్ణప్రారంభించాలని ఎమ్మెల్యే కొండబాబు కోరారు. గంగాధర నెల్లూరు జిల్లాలో 6 మండలాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే థామస్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. పిచ్చాటూరు, సత్యవేడుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని, పిచ్చాటూరు, బి.ఎన్ కండ్రిగలో బాలికల హైస్కూల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. పాతపట్నంకు ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బాపట్లకు రెండవ మంచినీటి చెరువు తవ్వించాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మ కోరారు.

చోడవరం సుగర్ ఫ్యాక్టరీ సమస్యలు పరిష్కరించండి

- ముఖ్యమంత్రికి వి. శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

క్రషింగ్ సీజన్లో అనకాపల్లి జిల్లా చోడవరం సహకార చక్కెర కర్మాగారంలో తరచూ చెరకు క్రషింగ్ ఆగిపోతోందని, ఈ సంవత్సరమూ (2024-25) ఆగిపోయిందని, వెంటనే సమస్యలు పరిష్కరించి ఫ్యాక్టరీ నడిచేలా చూడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఆయన మంగళవారం లేఖ రాశారు. రోజులు తరబడి ఫ్యాక్టరీ నడవకపోవడంతో చెరకు ఎండల్లో ఎండిపోతూ రికవరీ, టన్నేజ్ రాక రైతులు నష్టపోతున్నారని లేఖలో ఆయన వివరించారు. ఫ్యాక్టరీకి తెచ్చిన లారీలు, ట్రాక్టర్లు, ఎడ్లబళ్లు వారం రోజుల వరకు అన్లోడ్ కాకపోవడంతో వాహనాల అద్దెల భారం భరించలేక రోజుల తరబడి పశువులను ఫ్యాక్టరీ వద్ద ఉంచలేక రైతులు నలిగిపోతున్నారని పేర్కొన్నారు. సీజన్ ప్రారంభం నుండి ఫ్యాక్టరీలో సాంకేతిక లోపాలు తలెత్తాయని, స్కిల్డ్ వర్కర్లు లేకపోవడం, కరెంటు అంతరాయాలు వంటి కారణాల వలన క్రషింగ్ సజావుగా జరగక చెరుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఫ్యాక్టరీ 1955వ సంవత్సరంలో రిజిస్టరయి 1962వ సంవత్సరంలో 1,000 టన్నులు క్రషింగ్ సామర్థ్యంతో ప్రారంభించారని, 2003 నాటికి 4,000 టన్నులకు పెంచారని పేర్కొన్నారు. ప్రస్తుతం 23,477 మంది షేర్ హోల్డర్స్, 14,500 మంది చెరుకు సప్లై చేస్తున్న రైతులూ ఉన్నారని, దశాబ్దాల క్రితం నిర్మించిన కర్మాగారం యంత్రాలు పాతవై, పనిచేయక మొరాయిస్తున్నాయని వివరించారు. మరోవైపున మెయింటినెన్స్ ఓవరాల్ పనుల్లో నాణ్యత లేమి కారణాల వల్ల ఫ్యాక్టరీ సరిగా నడవక తరచూ అంతరాయం ఏర్పడుతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో నడుస్తున్న ఈ ఒక్క చక్కెర ఫ్యాక్టరీనీ కాపాడాలనే రైతాంగం కోరికను నెరవేర్చాలని కోరుచున్నాము. 2025 జనవరి 20న సీజన్ ప్రారంభించిన నాటి నుండి ఇంతవరకు సప్లై చేసిన రైతులకు పేమెంట్లు ఇవ్వలేదని వివరించారు. షుగర్ కంట్రోల్ యాక్ట్ 1966 ప్రకారం చెరుకు సరఫరా చేసిన 15 రోజులకు రైతులకు డబ్బులు చెల్లించాలని చట్టం చెబుతున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించలేదని, గత సంవత్సరం బకాయిలు, ఈ సంవత్సరం పేమెంట్స్ ఇంతవరకు చెల్లింపులు లేవని తెలిపారు. రైతులు అప్పులు చేసి మరీ ఫ్యాక్టరీకి చెరుకు సప్లై చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు బకాయిలు జీతాలూ చెల్లించాలని, ప్రభుత్వం జోక్యం చేసుకొని బకాయిల చెల్లింపు కోసం తక్షణ సహాయంగా 35 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరపై 'రాష్ట్ర సలహాధర' మన రాష్ట్రంలో అమలు కాలేదని, దాని వల్ల టన్ను చెరుకుకి రైతు రూ.500 నష్టపోతున్నాడని, దేశంలో అన్ని రాష్ట్రాలూ సలహాధర ఆయా రాష్ట్రాల్లో చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సలహాధరలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గతంలో పనిచేసిన 29 షుగర్ ఫ్యాక్టరీలకు 24 ఫ్యాక్టరీలు మూతపడ్డాయని, ఈ సంవత్సరం ఐదు ఫ్యాక్టరీలు మాత్రమే నడుస్తున్నాయని, వీటికి సరిపడినంత చెరకు లేదని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చక్కెరకు డిమాండ్ ఉన్నప్పటికీ ఫ్యాక్టరీలు మూతపడటం రాష్ట్రాభివృద్ధికి దోహదపడే చర్య కాదని, రైతులు చెరకు పంట ధర గిట్టుబాటుగాక సాగు తగ్గించారని వివరించారు. ప్రభుత్వం రాష్ట్రంలో చక్కెర పాలసీ రూపొందించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రతి 15 రోజులకు చెల్లింపులు జరపాలని కోరారు. మంచి రికవరీ టన్నేజ్ వచ్చే చెరకు వంగడాలను రైతుకు అందించాలని, రాష్ట్రంలో చెరకు పరిశ్రమకు పూర్వ వైభవం తేవాలని, తక్షణం గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునికరించాలని శ్రీనివాసరావు ముఖ్యమంత్రిని కోరారు.

మిర్చికి క్వింటాలు రూ. 20 వేలకు కొనండి

- మండలిలో కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఈ ఏడాది ధరలు లేక మిర్చి రైతులు ఇబ్బంది పడుతున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. రైతు సమస్యలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ మిర్చికి గత ఏడాది వరకు క్వింటాలు కనీస ధర రూ.18 వేలు, గరిష్టంగా రూ.27 వేలకు పలికిందని కానీ ఈ ఏడాది కనీస ధర రూ. 9 వేలకు తగ్గిందని గరిష్ట ధర రూ.13 వేలకు కొంటున్నారని దీని వల్ల రైతులకు ఎకరాకు రూ.10 వేలు నష్టం వస్తుందన్నారు. నల్లతామర వల్ల దిగుబడి తగ్గిందని తెలిపారు. పత్తి కొనుగోలు చేయాల్సిన సిసిఐ ప్రేక్షకపాత్ర పోషించిందని రైతుల నుంచి మద్దతు ధర రూ.7521కి కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం రూ.5 వేలుకు వ్యాపారులు కొంటున్నారని తెలిపారు. మార్కెట్ యార్డులో కొనుగోలు చేయాల్సిన సిసిఐ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు చేస్తుందని దీని వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో శనగల ధర పడిపోయిందని, క్వింటాలు రూ.5వేలకు కొంటున్నారని తెలిపారు. కోకో పంట ధర కూడా బాగా పడిపోయిందన్నారు.బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో 2 లక్షల ఎకరాల్లో పండించిన బర్లీ పొగాకుకు ధర లేదని, పొగాకు బోర్డు తమకు బర్లీ పొగాకు తమకు సంబంధం లేదని చెబుతోందని ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఉత్పత్తి అయిన ధాన్యం దిగుబడులు ఇంకా 60 శాతం వరకు పొలాల్లో కుప్పలు వేసి ఉంచారని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ధరల స్థిరీకరణ నిధిని రూ.300 కోట్లకు పరిమితం చేయడం తగదన్నారు. ప్రస్తుతం ఉన్న కౌలు రైతు చట్టం మార్పునకు చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు జిల్లాలో 40 వేల మంది రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇచ్చినా ఐదు వేల మందికి కూడా రుణాలు ఇవ్వలేదన్నారు. ఆత్మహత్యల్లో కౌలు రైతులు 95 శాతం ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి రైతులకు మేలు చేయాలన్నారు.

సులభతర వాణిజ్యంలో ఉత్తమంగా నిలపాలి : సిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సులభతర వాణిజ్యంలో ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సులభతర వాణిజ్య విధానంపై కేంద్ర ప్రభుత్వ అధికారి వందన గుర్నానితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు వేగంగా అవసరమైన అనుమతులు జారీచేయడంతోపాటు ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారానికి సంబంధించి సింగిల్ విండో డెస్క్ విధానంలో తగినచర్యలు తీసుకోవాలని సిఎస్ అన్నారు. కేంద్ర కేబినెట్ సెక్రటేరియెట్ సెక్రటరీ కోఆర్డినేషన్ రాష్ట్ర నోడల్ అధికారి వందన గుర్నాని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సులభతర వాణిజ్యం కంప్లెయెన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించిన అంశాలను వివరిస్తూ కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలో 18 మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో ప్రత్యేక టాస్కు ఫోర్సు కమిటీ జాతీయ స్థాయిలో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రాల్లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ పనిచేస్తోందని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ వికసిత్ ఎపి 2047లో భాగంగా ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పన లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు.

పిల్లలను నీటిలో తోసి తల్లి ఆత్మహత్యాయత్నం

- తల్లీ, కుమారుడు క్షేమం
- కుమార్తె గల్లంతు

ప్రజాశక్తి-వంగర (విజయనగరం జిల్లా)

ఆర్థిక సమస్యల కారణంగా ఓ వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి మడ్డువలస కుడి కాలువలో దూకి మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగర మండలం కింజంగి గ్రామానికి చెందిన శ్రావణితో బలిజిపేట మండలం గంగాడ గ్రామానికి చెందిన కళింగ సుధాకర్‌కు పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి తొమ్మిదేళ్ల కుమారుడు సిద్ధు, ఏడేళ్ల కుమార్తె కళింగ సైనీ ఉన్నారు. సుధాకర్ మానసిక స్థితి కోల్పోవడంతో ఐదేళ్ల క్రితం శ్రావణి తన పిల్లలను తీసుకొని తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయారు. మూడు రోజుల క్రితం బురద వెంకటాపురంలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో మడ్డువలస కాలువ వద్దకు చేరుకున్నారు. ముందుగా పిల్లలను కాలువలో తోసేసి, ఆమె కూడా దూకారు. అటువైపుగా చేపల వేటకు వెళ్తున్న జగన్‌మోహన్ చూసి కాలువలో దూకి శ్రావణి, సిద్ధును కాపాడి ఒడ్డుకు చేర్చి పోలీసులకు సమాచారమిచ్చారు. బాలికను కాపాడే ప్రయత్నం చేస్తుండగా... ఒడ్డున ఉన్న శ్రావణి తన కుమారుడిని తీసుకొని మళ్లీ నీటిలో దూకారు. జగన్ మళ్లీ వారిని రక్షించారు. ఆ ప్రయత్నంలో బాలిక గల్లంతైంది.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు వద్దు : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు రద్దు చేయాలని ఎపిటిఎఫ్ కోరింది. పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్, పబ్లిక్ పరీక్షల సన్నద్ధత వంటి బిజీ షెడ్యూల్ ఉండగా బుధవారం కాంప్లెక్స్ సమావేశాల అవసరం ఏముందని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ నెల 17 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలు కాబోతున్నాయని పేర్కొన్నారు.

జగ్గయ్యపేటకు 'వర్రా' తరలింపు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డిని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీసులు పిటి వారెంట్‌పై మంగళవారం తీసుకెళ్లారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్న ఆయనను తీసుకెళ్లేందుకు జగ్గయ్యపేట పోలీసులు కడపకు వచ్చారు. జైలు సూపరింటెండెంట్‌ను కలిసి వర్రాను తమకు అప్పగించాలని కోరుతూ ఇందుకు సంబంధించిన పిటి వారెంట్ అందజేశారు. సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వర్రాను వైద్య పరీక్షల నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వర్రాను జగ్గయ్యపేట పోలీసులకు అప్పగించడంతో జగ్గయ్యపేటకు తరలించారు.

ప్రభుత్వ ఆధీనంలోకి హయగ్రీవ భూములు

- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని ఎండాడ కొండపై హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ సంస్థకు 12.51 ఎకరాల భూ కేటాయింపులను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10న రద్దు చేసిన నేపథ్యంలో ఆ భూముల్లో విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ మంగళవారం రెవెన్యూ సిబ్బందితో హెచ్చరిక బోర్డులు పెట్టించారు. రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆర్‌పి సిసోడియా నుంచి వచ్చిన ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఈ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. పలు రకాల వసతులతో వృద్ధుల ఆశ్రమం కోసం 12.51 ఎకరాల్లో నిర్మాణాలు చేసేందుకుగాను ఇక్కడ 2008లో అనుమతులు లభించాయి. అయితే వృద్ధుల ఆశ్రమం కోసం కాకుండా గత వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ఎంపి ఎంవివి.సత్యనారాయణ, ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు (జివి) తదితరులు తమ స్వప్రయోజనాల కోసం ఈ భూముల్లో ఫ్లాట్లు నిర్మించి అమ్మకాలు సాగించారన్నది ప్రధాన ఆరోపణ. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొత్తంగా ఈ కేటాయింపులను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ఈ భూముల్లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

దిక్కున్నచోట చెప్పుకోమన్నారు

- హోం మంత్రి అనిత తీరుపై కాగిత గ్రామ దళితుల ఆవేదన
- ప్రజా చైతన్య యాత్రలో వి శ్రీనివాసరావు వద్ద విసిఐసి నిర్వాసితుల గోడు

సమస్యలపై వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న కాగిత గ్రామ దళితులు

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి, నక్కపల్లి

'దిక్కులేక మా బాధను చెప్పుకోవడానికి మా నియోజకవర్గ ఎమ్మెల్యే, హోం మంత్రి అనిత వద్దకు వెళితే మీకు దిక్కున్న చోట చెప్పుకోమన్నారు. భూ సేకరణలో జిరాయితీ భూములతో సమానంగా డి-పట్టాదారులకు నష్టపరిహారం ఇప్పించి మాట నిలుపుకోవాలని కోరితే మంత్రిగారు ఇలా స్పందించారు. మేమెవరికి చెప్పుకోవాలి' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముందు నక్కపల్లి మండలం కాగిత దళిత నిర్వాసితులు వాపోయారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలోని నక్కపల్లి మండలం కాగిత, పాటిమీద, మూలపర్ర, తమ్మయ్యపేట, రాజయ్యపేట, బుచ్చిరాజు పేటల్లో మంగళవారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర జరిగింది. విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి) భూ సేకరణలో బాధిత గ్రామమైన కాగితలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి యాత్రను వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. భూములకు పరిహారం చెల్లింపులో జరిగిన అన్యాయాన్ని నిర్వాసితులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 'మంత్రి అనిత ప్రాతినిధ్యం వహిస్తోన్న పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్కు పనులు వేగంగా జరుగుతున్నాయి. పరిహారం పూర్తిగా చెల్లించకుండా, ఇళ్లకు ప్రస్తుత ధరలకు తగినట్లు డబ్బులు ఇవ్వకుండా రోడ్డు పనులు చేపట్టారు. పాటిమీద, తమ్మయ్యపేట, బుచ్చిరాజుపేటలో ఎవరికీ ఇళ్లకు డబ్బులు పడలేదు. డి-పట్టా, సాగు భూముల్లోని చెట్లకు డబ్బులు చెల్లించకుండా రోడ్డు పనులు ప్రారంభించారు. బల్క్ డ్రగ్ పార్కు పనులను పోలీసుల సమక్షంలో చేస్తున్నారు. ఇళ్లకు తక్షణ ధర ఇవ్వని ప్రత్యామ్నాయం చూపకుండా మమ్మల్ని వెళ్లగొట్టాలని చూస్తున్నారు' అని పాటిమీద గ్రామానికి చెందిన మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. రోడ్డు పనులకు అడ్డు పడితే పోలీసులు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. గ్రామ కంఠంలోని ఇళ్లకు డబ్బులు చెల్లించలేదని తమ్మయ్యపేట, మూలపర్ర గ్రామస్తులు వి.శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. ఊరు పోతుందని చీడి చెట్లు వేసుకోలేదని, జలజీవన్ మిషన్ నిధులతో పైపులు వేసినా నీరు సరఫరా చేయకపోవడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని తమ్మయ్యపేటకు చెందిన పద్మ వాపోయారు. కొంతమందికి పరిహారం సొమ్ములు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారని అక్కడి ప్రజలు తెలిపారు. పంటకొచ్చిన జీడి మామిడి చెట్ల దగ్గరకు వెళ్లనివ్వడం లేదని బుచ్చిరాజుపేట మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

పరిహారం, పునరావాసం కల్పించకుండా పనులెలా చేపడతారు : వి.శ్రీనివాసరావు

విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల భూములకు పూర్తి పరిహారం, నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా పనులెలా చేపడతారని ప్రభుత్వాన్ని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. పిడిఎఫ్ గ్రామాల్లో భూములు, చెట్లకు పూర్తి పరిహారం, మేజర్లకు ప్యాకేజీ చెల్లించకుండా చేపడుతున్న పనులను బాధితులు అడ్డుకోవాలని కోరారు. న్యాయమైన పరిహారం కోసం నిర్వాసితులు చేసే పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నక్కపల్లి మండలం కాగిత, పాటిమీద, మూలపర్ర, తమ్మయ్యపేట, రాజయ్యపేట, బుచ్చిరాజుపేటలో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం జిరాయితీ భూములతో సమానంగా డి-పట్టా భూములకూ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారం చెల్లింపులో చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను జైల్లో పెట్టాలన్నారు. నిర్వాసితులను బెదిరించి భూములు, ఇళ్ల స్వాధీనం చేసుకునే అధికారులకు కలెక్టర్ నోటీసులు జారీ చేయాలని కోరారు. మిట్టల్ వంటి పెట్టుబడిదారులకు అమ్ముడుపోయి ప్రజాప్రతినిధులు జులుం ప్రదర్శిస్తే ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భూములు, ఇళ్ల నుంచి వెళ్లగొట్టే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. తీర ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్, ఈ ప్రాంతవాసులకు మరణశాసనంలా తయారైందన్నారు. గ్రామసభ, ప్రజల ఆమోదం లేకుండా పార్కు పెట్టకూడదన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ రాజయ్యపేటలో సాగులో ఉన్న మత్స్యకారులకు, పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు బోల్తా

- తొమ్మిది మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో ప్రయివేట్ పాఠశాల బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... జగ్గంపేటలోని స్వామి వివేకానంద పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొచ్చేందుకు మండలంలోని కాండ్రేగుల గ్రామానికి మంగళవారం ఉదయం వెళ్లింది. అక్కడ 13 మంది విద్యార్థులను ఎక్కించుకుని తిరుగుపయనమైంది. మార్గమధ్యలో పంట పొలాల వద్ద రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. వెంటనే స్థానికులు బస్సులో నుంచి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. గాయపడిన తొమ్మిది మంది విద్యార్థులను జగ్గంపేట సిహెచ్‌సికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అంగన్‌వాడీలపై కూటమి సర్కార్ కర్కశం

- ప్రభుత్వ మాజీ సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాటపట్టిన అంగన్‌వాడీల పట్ల కూటమి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే మర్చిపోయారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఉద్యోగ భద్రతకు పాలనా సాగుతోందని అన్నారు. డిసెంబర్ 2023న కృష్ణలో జరిగిన మీటింగ్‌లో అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల సమస్యలు నెరవేరుస్తామని చంద్రబాబునాయుడు హామీనిచ్చారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తీరు పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. తమ బాధలు వినిపించేందుకు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న అంగన్‌వాడీ వర్కర్లను విజయవాడలోకి రానివ్వకుండా పోలీసులను మోహరించి ఎక్కడికక్కడ నిరోధించారని తెలిపారు. ట్రైనింగ్‌లో నిద్రపోతున్న అంగన్‌వాడీల ఫోటోలు తీసి పోలీసులు వారికి షోకాజు నోటీసు ఇవ్వాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను తొలగించొద్దు

- ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ధర్నా

లేబర్ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులను వెంటనే ఆపాలని కోరుతూ విశాఖ అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం ఎదురుగానున్న రీజనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ (సెంట్రల్) కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌లో అనేక సంవత్సరాల నుంచి 15 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారిలో పెక్కు మంది స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములను త్యాగం చేసిన నిర్వాసితులే ఉన్నారని తెలిపారు. వారంతా ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షిస్తామని, దానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఒకపక్క చెబుతూ మరోపక్క ప్లాంటును ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు.

ఇప్పటికే 900 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారని, ప్రతి మూడు నెలలకు 1400 మంది చొప్పున మొత్తం 5600 మందిని తొలగించేందుకు కుటిలయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వారందరికీ ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె చేయడానికి కార్మికవర్గం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి కుమార్, ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు జి శ్రీనివాస్, నమ్మి రమణ, మంత్రి రవి, కె వంశీ, యు అప్పారావు, పి భాస్కరరావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

స్టీల్ హెచ్‌ఒడి కార్యాలయాల వద్ద ఆందోళనలు

కాంట్రాక్టు కార్మికుల తొలగింపులను ఆపాలని, ఉక్కు నేత అయోధ్యరామ్‌కు ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్‌లోని హెచ్‌ఒడిల కార్యాలయాల వద్ద ఉక్కు కార్మికులు ధర్నాలు నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కెఎస్‌ఎన్ రావు, జె అయోధ్యరామ్, రమణమూర్తి, పి శ్రీనివాసరాజు, వైటి దాస్, యు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోండి : ఆర్‌ఎల్‌సి

నాలుగు రోజుల క్రితం అక్రమంగా తొలగించిన 248 మందిని ఈ నెల 15వ తేదీలోపు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం విధుల్లోకి తీసుకోవాలని రీజనల్ లేబర్ కమిషనర్ ఎకె.మహంతి ఆదేశించారు. కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిరసిస్తూ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆందోళనలు, వినతులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన స్టీల్‌ప్లాంట్ యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నేతలతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ అక్రమంగా తొలగించిన వారిని తిరిగి పనిలో పెట్టుకోవాల్సిందేనన్నారు. చట్ట విరుద్ధంగా కార్మికులను తొలగించకూడదని, కార్మిక సంఘాల నేతలు, కాంట్రాక్ట్ కార్మికులతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తదుపరి చర్యలకు ఉపక్రమించాలని స్పష్టం చేశారు. దీంతో అక్రమంగా తొలగింపబడిన కాంట్రాక్ట్ కార్మికులకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. ఈ చర్చల్లో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తరపున జిఎం (హెచ్ఆర్) ఎం.మధుసూదన్, సిజిఎం (హెచ్ఆర్) ఎస్‌కె.కార్, ఎజిఎం ఐఆర్.శంకర్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల తరుపున కెఎం.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ, మంత్రి రవి, కె.వంశీ, కాంట్రాక్టర్ల ప్రతినిధులు చక్రధర్‌రెడ్డి, పి.అప్పలనాయుడు, సన్యాసిరావు పాల్గొన్నారు. అనంతరం కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మరో 644 మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు సంబంధించి ఈ నెల 20న, తుది చర్చలు 26న జరగనున్నాయని తెలిపారు. యాజమాన్య తీరు మారే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

150 కేజీల గంజాయి స్వాధీనం

- ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం (తూర్పు గోదావరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నుంచి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి డి.నరసింహకిషోర్ ఈ వివరాలను వెల్లడించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరులోని అండర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారుజామున వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీలను చూసి ఆటో, కారు వెనక్కి వెళ్లిపోవడాన్ని పోలీసులు గమనించారు. ఈ వాహనాలను పట్టుకుని తనిఖీ చేశారు. కారు డిక్కీలో 75 ప్యాకెట్లలో ఉన్న 150 కేజీల గంజాయిని గుర్తించారు. దీని విలువ రూ.7.50 లక్షలు ఉంటుందని ఎస్‌పి తెలిపారు. ప్రకాశం జిల్లా కంభం గ్రామానికి చెందిన షేక్ ఇంతియాజ్, షేక్ అబ్దుల్ సలీమ్, ఎఎస్‌ఆర్ జిల్లా రంపచోడవరానికి చెందిన సంకురు బుచ్చిరెడ్డి, ముర్ల చిన్నారెడ్డి అలియాస్ జెట్లీ, ఉలుగుల రవికిరణ్ రెడ్డి అలియాస్ పండులను అరెస్టు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రభుత్వ లాంఛనాలతో గరిమెళ్ల అంత్యక్రియలు

- భౌతికకాయానికి నివాళులర్పించిన కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ అంత్యక్రియలు ముగిశాయి. మంగళవారం ఉదయం తిరుపతి భవానీనగర్‌లోని ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర నిర్వహించారు. హరిశ్చంద్ర శ్మశాన వాటికలో సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో ఆదివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి ఆయన ఇద్దరు కుమారులు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్ కడసారి వీడ్కోలు పలికేందుకు భారీగా అభిమానులు చేరుకున్నారు. ముందుగా గరిమెళ్ల భౌతికకాయానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ నివాళులర్పించి మాట్లాడారు. గరిమెళ్ల తిరుమల తిరుపతి దేవస్థానంలోనే కాకుండా యావత్ భారతదేశానికి అందించిన విశేష సేవ స్ఫూర్తిదాయకమని అన్నారు. అన్నమయ్య సంకీర్తనకు స్వరకల్పన చేసిన ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు. అన్నమయ్య కీర్తనలు ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి గరిమెళ్ల చేసిన కృషి దేశానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తిరుపతి ఆర్‌డిఒ రామ్మోహన్, చీఫ్ పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి రామ్ రఘునాథ్, అన్నమాచార్య ప్రాజెక్టు సిబ్బంది కళాకారులు, ఆస్థాన గాయకులు పాల్గొన్నారు.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి చిరునామా: 40-5-9/17, 1వ ఫ్లోర్, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010, ఫోన్: 0866-2474781, 2481731, 76250 79119
Email: vijaywada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ.10,96,698/-**(అక్షరాల పది లక్షల తొంబై ఆరు వేల ఆరు వందల తోంబై ఎనిమిది మాత్రమే) మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **శ్రీమతి భీమవరపు పుష్పలత, భర్త. లేటు భీమవరపు శ్రీనివాసరావు మరియు లేటు భీమవరపు శ్రీనివాసరావు గారి చట్టపరమైన వారసులు** వారిని కోరుతూ **ది. 01-01-2025** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.

రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.10-03-2025**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి **రూ.10,96,698/-**(అక్షరాల పది లక్షల తొంబై ఆరు వేల ఆరు వందల తోంబై ఎనిమిది మాత్రమే) మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు:

కృష్ణాజిల్లా, SRO గుణదల, రామవరప్పాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డోర్ నెం.9-9, ప్లాట్ నెం.118, ఆర్.యస్ నెం.108/1 కలిగి మొత్తం 190 చ॥గ॥ లేదా 158.86 చ॥మీ॥లలో 13.57 చ॥గ॥ లేదా 11.34 చ॥మీ॥ల అవిభాజ్యపు జాయింట్ షేర్ '' కామాక్షి రెసిడెన్సి''(రాము రెసిడెన్సి),1వ ఫ్లోర్ నెం.2 388 చ॥అ॥ల ప్లింత్, 55 చ॥అ॥ల కామన్, 20 చ॥అ॥ల టూ వీలర్ పార్కింగ్ కలిగి ఉన్నది. **ఫ్లాట్ సరిహద్దులు :తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.1 **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **సైట్ సరిహద్దులు :తూర్పు:** 18 అడుగుల వైడ్ బజార్-38అ॥, **దక్షిణం:** ప్లాట్ నెం.117-45అ॥ **పడమర:** ప్లాట్ నెం.115-38అ॥ **ఉత్తరం:** ప్లాట్ నెం.119-45అ॥.

తేది : 11-03-2025
స్థలము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) / కోఅబ్లిగెంట్ / తనఖాదారు / హామీదారు: 1) మెస్సర్స్ ఎ.పి.సి.సి. నెట్‌వర్క్ (తరపున యజమానురాలు : శ్రీమతి జంజనం వెంకట రత్నం), చిరునామా : ఎ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, నవోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు -522501, **2) శ్రీమతి జంజనం వెంకట రత్నం(తనఖాదారు/సహపూచీదారు)**, చిరునామా : 8-337, భార్గవ్‌పేట, మంగళగిరి, గుంటూరు-5220503, **3) మెస్సర్స్ గణపతి కమ్యూనికేషన్స్ (తరపున యజమానురాలు : శ్రీమతి వంగర కవిత), భర్త : దుర్గా వెంకట మహేశ్వరరావు**, చిరునామా : ఎ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, నవోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు -522501, **4) శ్రీ జంజనం ప్రసన్న(హామీదారు), తండ్రి : దుర్గా ప్రసాద్**, చిరునామా : ఎ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, నవోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు -522501, **5) శ్రీమతి జంజనం వెంకట రత్నం(తనఖాదారు/హామీదారు)**, చిరునామా : ఎ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, నవోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు -522501, **6) శ్రీమతి జంజనం వెంకట రత్నం(తనఖాదారు/హామీదారు)**, చిరునామా : 8-337, భార్గవ్‌పేట, మంగళగిరి, గుంటూరు-5220503.

విషయం : బ్యాంక్ వారికి శ్రీమతి జంజనం వెంకట రత్నం ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.07-12-2022** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్ధేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్ధేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.08-05-2023** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.

ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు దిగువ పేర్కొనబడినవి :

ఆస్తి 1 : (ది.10-02-2006 నాటి విక్రయ దస్తావేజు నెం.693/2006 ప్రకారం) గుంటూరు జిల్లా మరియు మంగళగిరి రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్/తాలూక పరిధిలోని భార్గవ్‌పేట, లైబ్రరీ దగ్గర, వార్డు నెం.8, డోరు నెం.8-337 నందు **శ్రీమతి జంజనం వెంకట రత్నంకు చెందిన** 103 చ॥గ॥ల లేదా 86.52 చ॥మీ॥లు విస్తీర్ణములోని ఫ్రీ హోల్డ్ ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 2 పైఅంతస్తులు గల రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : గోలి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి 24.3 అ॥లు, **పడమర : 15'.0" రోడ్డు. ఉత్తరం:** రామనాథం రామమూర్తి(లేటు) యొక్క ఆస్థి 38.3 అ॥లు, **దక్షిణం** : ముంగల సాంబశివరావు యొక్క ఆస్తి. పైన తెలిపిన ఆస్తి మెస్సర్స్ గణపతి కమ్యూనికేషన్స్‌కు కూడా విస్తరించి ఉన్నది. అక్షాంశ రేఖాంశములు : 16.42771, 80.56957.

స్థలం : విజయవాడ
తేది : 05-03-2025
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్, డి.నెం. 2-12-102, స్తంభాలగరువు, రాజ్య లక్ష్మి నగర్, గుంటూరు, ఏపి-522006. **1(ఏ) శ్రీ ఉప్పు సత్యనారాయణ (ప్రొప్రయిటర్)**, కేరాఫ్: మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్ (టి.ఎం.సి), డి.నెం. 8-229, ఏటుకూరు బైపాస్, ఎన్.హెచ్- 5, గుంటూరు, ఏపి-522017. **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2(ఏ) శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్**, తండ్రి: మస్తాన్ రావు, డి.నెం. 7-18-39, 7/4, శ్రీనగర్, గుంటూరు, ఏపి-522002. **2(బి) శ్రీ ఉప్పు మహేష్**, తండ్రి: శంకరరావు, ఫ్లాట్ నెం. 14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-06-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.17-09-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-06-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

1. గుంటూరు, గోరంట్ల, XXX సోప్ కంపెనీ ఎంప్లాయిస్ క్వార్టర్స్ దగ్గర, పక్కన డి.నెం.131-1-466, గోరంట్ల డి.నెం.381, ప్లాట్ నెం.1లో 1263 చ.గ.ల వాణిజ్య భూమి మరియు భవనం శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్, తండ్రి: మస్తాన్ రావు గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.9281/2006, తేది: 05-07-2006) డాక్యుమెంట్ మరియు ప్రస్తుత ప్రకారం **తూర్పు:** రావెల మట్టయ్య గారి ఆస్తి, **పడమర:** తాడి పెద్దయ్య & ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం.2, ప్లాట్ నెం.12 & 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** యు.వెంకట సుబ్బారావు గారి ఆస్తి.

తేది: 10.03.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ రామకృష్ణ ట్రేడర్స్, రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం. 4/132, షాప్ నెం. 12 & 13, భవానీ గుడి ఎదురుగా, సప్తగిరి కళ్యాణ మండపం, మెయిన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు, ఏపి-522004. **1ఏ) శ్రీ కాకర్ల వెంకట శివ రామారావు**, తండ్రి: కృష్ణ మూర్తి (భాగస్వామి), డి.నెం. 19-3-35, పాదర్తివారి వీధి, సంగడిగుంట, గుంటూరు, ఏపి-522003. **1బి) శ్రీమతి కాకర్ల కాశీ రత్న కుమారి (భాగస్వామి)**, భర్త: వెంకట శివ రామారావు, డి.నెం. 19-3-35, పాదర్తివారి వీధి, సంగడిగుంట, గుంటూరు, ఏపి-522003. **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2. శ్రీ కాకర్ల వెంకట శివ రామారావు**, తండ్రి: కృష్ణ మూర్తి, డి.నెం.19-3-35, పాదర్తివారి వీధి, సంగడిగుంట, గుంటూరు, ఏపి-522003. **3. శ్రీమతి కాకర్ల కాశీ రత్న కుమారి**, భర్త: వెంకట శివ రామారావు, డి.నెం. 19-3-35, పదర్తివారి వీధి, సంగడిగుంట, గుంటూరు, ఏపి-522003.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ రామకృష్ణ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.24.11.2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03.02.2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.24-11-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

1: ఏపి, గుంటూరు, ఆనందపేట పొడిగింపు, పొన్నూరు రోడ్డు, పాత వార్డు నెం.9, ఆర్.ఎస్.నెం. 778/3ఎఫ్, 778/3జి మరియు 778/3హెచ్, టి.ఎస్.నెం. 778/3, బ్లాక్ నెం.06, బ్లాక్ నెం.3, డి.నెం.17-11-19, పంచవటి అపార్ట్‌మెంట్స్, 1100.00 చ.అ.ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) మరియు 100.00 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా (12150.00 చ.గ.లలో 44.00 చ.గ.ల విభజించబడని వాటా)తో గల మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.102 శ్రీ కాకర్ల వెంకట శివ రామారావు, తండ్రి: కృష్ణ మూర్తి గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4618/2009, తేది: 28-07-2009) **భూమికి హద్దులు: తూర్పు:** రామగిరి రామారావు & ఇతరుల ఆస్తి - 129 అడుగులు, **పడమర:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 140 అడుగులు, **ఉత్తరం:** 2వ యజమానికి చెందిన స్థలం - 68 అడుగులు, **దక్షిణం:** అక్కడి నుండి ఏపి ట్రాన్స్‌కో ఆస్తి బచ్చు శ్రీరాములు ద్వారా ఎస్.కె మునీర్ & ఇతరులకు అమ్మిన స్థలం - 770 అడుగులు, **మళ్ళీ పడమర:** రెండవ యజమానికి చెందిన స్థలం - 25 అడుగులు, **మళ్ళీ ఉత్తరం:** అబ్దుల్ హకీన్ కు చెందిన స్థలం - 811 అడుగులు, **నివాస ఫ్లాట్ హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము. **2.** గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్‌జిల్లా, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, అగతవరప్పాడు గ్రామం, డి.నెం.148, తరువాత సబ్-డివిజన్ కింద, ఆర్.ఎస్.నెం.148/1లో విస్తీర్ణం ఎకరా 11.98 సెంట్లు, దీనిలో ఎకరా 3.00 సెంట్ల భూమి, ఆర్.ఎస్.నెం.156/బి విస్తీర్ణంలో ఎకరా 7.56 సెంట్లలలో ఎకరా 0.50 సెంట్లు, రెండు ఆర్.ఎస్.నెం.లలో కలిపి ఒకే భూమి అయిన ఎకరా 3.50 సెంట్ల భూమిని ప్లాట్ నెంబర్లు 16, 17 గా విభజించి 555.8 చ.గ.లు మరియు 11 అంగుళాలు, సమీప డి.నెం.15/16/158/1 లో ఉన్న స్థలం శ్రీ కాకర్ల వెంకట శివ రామారావు, తండ్రి: కృష్ణమూర్తి గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10147/2014). హద్దులు: **తూర్పు:** మోపర్తి వెంకట సుబ్బయ్యకు చెందిన భూమి - 83.0 అడుగులు, **పడమర:** 22 అడుగుల వెడల్పు రోడ్డు - 83.03 అడుగులు, **ఉత్తరం:** చిగురుపాటి బాపయ్యకు చెందిన భూమి - 60.06 అడుగులు, **దక్షిణం:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.18 యొక్క స్థలం - 60.06 అడుగులు. **3.** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లె సబ్ జిల్లా, కంకణాలపల్లి గ్రామ పంచాయితి ఏరియా పరిధి, కంకణాలపల్లి అవుట్ స్కర్ట్స్, వెన్నాదేవి గ్రామంలో, కంకణాలపల్లి గ్రామం ఆర్.ఎస్.నెం.215/1, సమీప డి.నెం. 3-204లో 750.00 చ.గ.ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ కాకర్ల కాశీ రత్న కుమారి గారి పేరున కలదు - (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4836/1999), **హద్దులు: తూర్పు:** కాకర్ల వెంకట శివ రామారావు నుండి అమ్మకందారునికి బహుమతిగా ఇచ్చిన స్థలం, **పడమర:** మేడంశెట్టి వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **ఉత్తరం:** హైవే రోడ్డు, **దక్షిణం:** చీమలమర్రి జయ రామి రెడ్డి @ సైదా రెడ్డి గారి ఆస్తి. **4.** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లె సబ్ జిల్లా, కంకణాలపల్లి గ్రామ పంచాయితీ పరిధి, కంకణాలపల్లి అవుట్ స్కర్ట్స్, వెన్నాదేవి గ్రామంలో, కంకణాలపల్లి గ్రామం ఆర్.ఎస్.నెం.215/1, సమీప డి.నెం.3-204లో 750.00 చ.గ.ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ కాకర్ల కాశీ రత్న కుమారి గారి పేరున కలదు - (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4837/1999), **తూర్పు:** ఊటుకూరి అనసూర్యమ్మ నుండి పనిచేసిన వ్యక్తి కొనుగోలు చేసిన స్థలం, **పడమర:** మేడంశెట్టి వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **ఉత్తరం:** హైవే రోడ్డు, **దక్షిణం:** చీమలమర్రి జయ రామి రెడ్డి @ సైదా రెడ్డి గారి ఆస్తి. **5.** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి, ఆర్.ఎస్.నెం. 207/ఏలో విస్తీర్ణం ఎకరా 11.88 సెంట్లు (ఎకరా 11.88 - ఎకరా 0.27 సెంట్లు = ఎకరా 11.61 సెంట్లు) ఇందులో మహారాష్ట్ర వీధిలోని 2వ వార్డులో డోర్ నెం.18-3-1/1కి ఉత్తరం వైపు విస్తీర్ణం 454 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ కాకర్ల కాశీ రత్న కుమారి పేరున కలదు. హద్దులు: - (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2144/2005). **తూర్పు:** బజార్ - 48 అడుగులు, **పడమర:** విక్రేతలు షేక్ మహిబుల్లాకు ఈ డి.నెం.లో అదే తేదీన విక్రయించిన స్థలం - 48 అడుగులు, **ఉత్తరం:** విక్రేతలు అదే రోజున ప్రస్తుత టైటిల్ హోల్డర్‌కు స్థలాన్ని విక్రయించారు - 86 అడుగులు, **దక్షిణం:** ఇల్లు ప్రజాపత్ గోపికి చెందినది - 84 అడుగులు. **6.** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి, ఆర్.ఎస్.నెం. 207/ఏ, విస్తీర్ణం ఎకరా 11.88 సెంట్లు (ఎకరా 11.88 - ఎకరా 0.27 సెంట్లు = ఎకరా 11.61 సెంట్లు) ఇందులో మహారాష్ట్ర వీధిలోని 2వ వార్డులో డోర్ నెం.18-3-1/1కి ఉత్తరం వైపు 454 చ.గ.ల విస్తీర్ణం శ్రీ కాకర్ల కాశీ రత్న కుమారి పేరు మీద ఉన్న ఖాళీ స్థలం హద్దులు: (రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2143/2005). **తూర్పు:** బజార్ - 48 అడుగులు, **పడమర:** విక్రేతలు షేక్ మహిబుల్లాకు ఈ డి.నెం.లో అదే తేదీన విక్రయించిన స్థలం - 48 అడుగులు, **ఉత్తరం:** బజార్ - 48 అడుగులు, **దక్షిణం:** ఇల్లు ప్రజాపత్ గోపికి చెందినది - 84 అడుగులు.

తేది: 10.03.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ఎట్టకేలకు...

తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడలో దళిత యువకుడు ప్రణయ్ కులదురహంకార హత్య కేసులో నల్గొండ ఎస్‌సి, ఎస్‌టి కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అటువంటి దురాగతాలకు పాల్పడిన వారికి హెచ్చరికలాంటిది. ఒకరికి ఉరిశిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పు ప్రణయ్ భార్య అమృతకు, ఆయన కుటుంబానికి కొంత ఊరట. తెలుగునాట కమ్యూనిస్టులు, హేతువాదులు సమరశీల పోరాటాలతోపాటు కుల, మతాలకు అతీతంగా ఎన్నో ఆదర్శ వివాహాలు చేశారు. నాటి సమాజాన్ని ఎదిరించి బాల్య వివాహాల నివారణ, వితంతు పునర్వివాహాలు చేసిన కందుకూరి వీరేశలింగం లాంటి ఎందరో ఆదర్శనీయులు తెలుగు నాట వెలిశారు. అయితే ఇప్పుడు కొన్నిచోట్ల కులం తెగులు పొడసూపుతుండటం ఆందోళనకరం. 21వ శతాబ్దంలో సైతం మధ్య యుగాల నాటి హీన సంస్కృతిని కీర్తిస్తూ... కుల, మత, దురహంకార చర్యలను, దాడులను ప్రోత్సహించే, సమర్ధించే మనువాద పాలకులు దేశాన్ని ఏలుతుండటం కూడా ఇందుకు ఆజ్యం పోస్తోంది.

2018 నాటి ఘటన నేటికీ కళ్లముందు కదలాడుతూనే ఉంటుంది. ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించిన భర్తను కోల్పోయి, గర్భంతో ఉన్న అమృతకు అభ్యుదయ శక్తులు అండగా నిలవగా, మనువాదులు లవ్ జీహాద్ పేరుతో నానాయాగీ చేసిన తీరు నేటికీ ఖండనార్హమే! ఇప్పుడు సైతం ఆమె వ్యక్తిగత జీవితంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుండటం అనాగరికం. కులం పరువు కాపాడటానికే హత్య చేయించానని అప్పట్లో ప్రకటించిన అమృత తండ్రి మారుతీరావు కరడుగట్టిన ఫ్యూడలిస్టు మనస్తత్వానికి ఓ నమూనా! నాటి నుంచి అలుపెరగకుండా పోరాడిన అమృత, ప్రణయ్ తల్లిదండ్రులు అభినందనీయులు. సామాజిక దురాచారాలు, ఫ్యూడలిస్టు సంస్కృతి, పితృస్వామ్య ఆధిపత్య భావజాలం కలిసికట్టుగా సాగించిన దాడిలో బలైన వారిలో అత్యధికులు దళితులు, అణగారిన వర్గాల వారే. దళితులపైన, ముస్లింలపైన దాడుల పరంపర సాగిస్తూ, విషం చిమ్మటం కులతత్వ, మతోన్మాద శక్తులకు నిత్యకృత్యంగా మారిపోయింది. భారత రాజ్యాంగం కుల, మత, లింగ ఆధారంగా వివక్షను నిషేధించింది. 1955 హిందూ వివాహ చట్టం కులాంతర వివాహాలను చట్టబద్ధం చేసింది. ఎన్ని చట్టాలున్నా... దేశవ్యాప్తంగా దాష్టీకాలు సాగిపోతూనే ఉన్నాయి. 2016లో తమిళనాడు దళిత యువకుడు గౌతమ్, ప్రియాంక జంట, 2018లో కర్ణాటక మండ్య జిల్లాలో దళిత యువకుడు కృష్ణప్ప, శ్రుతి, 2019లో హర్యానా హిస్సార్ జిల్లాలో దళిత యువకుడు అమర్, మనీష దారుణంగా హత్యకు గురై, ఆనవాళ్లు లేకుండా బుగ్గిపాలైనవారే. 2021లో గుంటూరు జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్నందుకు విగత జీవులుగా మారిన అమర్, ప్రియాంకలదీ ఇదే కథ. 2023లో తెలంగాణలో దళిత యువకుడు హోన్నప్ప హత్యకు గురయ్యాడు. అంతెందుకు ఈ వారంలోనే చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రేమవివాహం చేసుకున్న జంటపై కత్తితో దాడి చేసి అమ్మాయి తండ్రి తీవ్రంగా గాయపరిచాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో తమ మాట కాదని మరో వ్యక్తిని పెళ్లి చేసుకుందని కుటుంబమంతా కలిసి కూతుర్ని చంపేసి, ఇంటి సమీపంలోనే పూడ్చేసిన ఉదంతం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మనాభసత్రంలో వెలుగుచూసింది. కుల దురహంకార హత్యలు జరిగినప్పుడల్లా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటిస్తున్నా, శిక్షలు పడటానికి చాలా సమయం పట్టడం, కొన్ని కేసుల్లో అసలు శిక్షలే లేకపోవడం సరికాదు. కుల దురహంకార హత్యలను 'పరువు హత్యలు' అని పాలకులు, మీడియా పిలవడం కూడా సరైనది కాదు. సామాజిక హోదా, సాంప్రదాయం, కులం లేదా మతపరమైన కట్టుబాట్లకు భిన్నంగా తల్లిదండ్రుల అనుమతి లేకపోయినా నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకుంటే కుటుంబ పరువు ప్రతిష్టలకు నష్టం జరిగిపోతోందనే భావనే తప్పు. పరువు హత్యలు (హానర్ కిల్లింగ్స్) అనే పదాన్నే మార్చాలని ఐరాస మానవ హక్కుల కమిషన్ చాలాఏళ్ల క్రితమే చెప్పినా నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలకు గాని, నేటి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి గానీ పట్టలేదు. ఈ కేసులో లాగానే... మిగతా కేసుల్లో కూడా శిక్ష పడుతుందన్న భయం మనువాద భావజాలం తలకెక్కిన ఉన్మాదులకు అర్థం కావాలి. ప్రజల్లో కుల, మత, ఛాందసవాద భావనలను తొలగించేందుకు ప్రజాతంత్ర, అభ్యుదయగాముకులు కృషి చేయాలి. సామాజిక చైతన్యం, న్యాయ వ్యవస్థ ఇందుకు తోడ్పాటునందించాలి.

మహనీయుల మాట



నేను...స్వేచ్ఛను, స్వేచ్ఛాయుతమైన అభివృద్ధిని కోరుకుంటున్నా. కేవలం నా దేశానికి మాత్రమే కాదు. ప్రపంచంలో ఉన్న ప్రజలందరి కోసం కోరుకుంటున్నా.

- లాల్ బహదూర్ శాస్త్రి,
పూర్వ ప్రధాని.

వాణిజ్య యుద్ధం

ట్రంప్‌నకు చైనా హెచ్చరిక! మన వైఖరేమిటి?

అంతర్జాతీయం

ట్రంప్ ప్రకటన వెలువడగానే ఈ నెల పది నుంచి అమల్లోకి వచ్చే విధంగా మంగళవారం నాడు పలు వస్తువులపై పది నుంచి 15 శాతం మేరకు చైనా అదనంగా ప్రతి పన్ను ప్రకటించింది. వాటిలో కోడి, పంది, గొడ్డు మాంసం, పలు వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి. తైవాన్‌కు ఆయుధాలను విక్రయించే 15 సంస్థలపై ఆంక్షలను విధించింది. మరో పదింటిని నమ్మకూడని వాటి జాబితాలో చేర్చింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడోవ్ కూడా ట్రంప్ ప్రకటన వెలువడగానే అదే రోజు అర్ధరాత్రి నుంచి 155 బిలియన్ డాలర్ల విలువగల అమెరికా వస్తువులపై 25 శాతం ప్రతి పన్ను విధించినట్లు ప్రకటించాడు. అమెరికా వెనక్కు తగ్గేంతవరకు అవి కొనసాగు తాయన్నాడు. అమెరికాలోని 30 రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్, చమురు సరఫరాలపై కూడా ఆంక్షలు విధించే అవకాశం ఉంది. దశలవారీగా ఇతర వస్తువులు, పది కోట్ల డాలర్ల ఎలన్ మస్క్ స్టార్‌లింక్ ఇంటర్నెట్ ఒప్పందంపై ఆంక్షలు ప్రకటించే దిశగా కెనడా ఉంది.

అమెరికా వాంఛిస్తున్న మాదిరి యుద్ధమే కోరుకుంటే అది సుంకాల పోరు, వాణిజ్య పోరు లేదా మరేదైనా యుద్ధాన్ని కోరుకుంటే కడవరకు పోరాడేందుకు తాము సిద్ధమని చైనా ప్రకటించింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఎక్స్ పోస్టులో సవాలు విసిరింది. రెండవసారి అధికారానికి వచ్చిన తరువాత తొలిసారి అమెరికా పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి మంగళవారం నాడు ప్రసంగించిన ట్రంప్ ఏప్రిల్ రెండవ తేదీ నుంచి చైనా, భారత్‌లపై ప్రతి సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పాడు. తాను విధించే సుంకాలు మరోసారి అమెరికాను ధనవంతురాలిగా, గొప్పదానిగా చేస్తాయని చెప్పుకున్నాడు. మోటారు వాహనాలపై భారత్ వంద శాతానికి మించి పన్నులు విధిస్తున్నదని, అమెరికా వేస్తున్నదాని కంటే రెట్టింపు చైనా పన్నులున్నాయని, తాము మిలిటరీ సాయం చేస్తున్నప్పటికీ దక్షిణ కొరియా నాలుగు రెట్లు ఎక్కువగా సుంకాలు విధిస్తున్నదని ట్రంప్ ఆరోపించాడు. దశాబ్దాల తరబడి ఇతర దేశాలు తమ మీద పన్నులు విధిస్తున్నాయని ఇప్పుడు తమ వంతు వచ్చిందన్నాడు. లేడిపిల్ల కన్నీళ్లను చూసి వేటగాడి మనసు మారుతుందా? మారదు గనుకనే అమీతుమీ తేల్చుకొనేందుకు చైనా నిర్ణయించింది.

ఎం. కోటేశ్వరరావు

మరి మన దేశం! ట్రంప్ ప్రకటించిన మేరకు నిజంగానే సుంకాలు అమల్లోకి వస్తే ఏటా మన దేశానికి 700 బిలియన్ డాలర్లు నష్టమని సిటీ పరిశోధన సంస్థ విశ్లేషకులు ప్రకటించారు. 2030 నాటికి ఉభయ దేశాల వాణిజ్య లావాదేవీలను 500 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వెళ్లినపుడు ఒక అవగాహనకు వచ్చారు. ఆ మేరకు అక్టోబరులో ఒప్పందం కుదరవచ్చని వార్తలు వచ్చాయి. కానీ దాన్ని దెబ్బతీసే విధంగా ట్రంప్ సుంకాల ప్రకటన వెలువడ నుందని ఉప్పందిందేమో మార్చి ఎనిమిదవ తేదీవరకు ఉన్న కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ఆకస్మికంగా వాషింగ్టన్ బయలుదేరి వెళ్లారు. అక్కడి వాణిజ్య మంత్రితో మాట్లాడారు. అయినప్పటికీ ఆ తరువాతే ట్రంప్ ప్రకటన వెలువడింది. వెళ్లటం తప్పని కాదు, ఉన్న కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని అంత ఆకస్మికంగా పరుగు పెట్టాల్సిన అవసరం ఏమిటన్నదే ప్రశ్న. అమెరికాలో సూపర్ అధ్యక్షుడిగా పేరు తెచ్చుకున్న ఎలన్‌మస్క్ మన దేశంలో తన కార్లను అమ్ముకోవాలంటే దిగుమతి పన్ను తగ్గించాల్సిందే అని ఒత్తిడి తెస్తున్నాడు. అతగాడి కోసమే ట్రంప్ పన్నుల ప్రకటన అన్నది స్పష్టం. తగ్గిస్తే మన దేశంలోని టాటా, ఎంజి, మహింద్రలకు కోపం, లేకపోతే ట్రంప్‌కు ఆగ్రహం. ఎవరిని వదులుకోవాలన్నది ఇప్పుడు నరేంద్ర మోడీ ముందున్న ప్రశ్న. ఒకవేళ ఒత్తిడికి లొంగి కార్ల మీద పన్ను తగ్గించిన తరువాత మిగతావాటి సంగతేమిటని మెడపట్టుకు కూర్చుంటే..!

తమపై వాణిజ్య యుద్ధం ప్రారంభించిన అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ మీద తగ్గేదేలే అంటున్నాయి దేశాలు. కెనడా, మెక్సికోలపై పన్ను విధింపులో ట్రంప్ పునరాలోచన చేయవచ్చన్న సూచనలు అమెరికా వాణిజ్య మంత్రి నుంచి వెలువడినప్పటికీ అది జరగలేదు. పన్ను పోరు ఎటువైపు దారితీస్తుందో, దాని పర్యవసానాలు ఏమిటో చర్చగా మారాయి. చైనా, కెనడా ప్రతి పన్ను ప్రకటన చేయగా మెక్సికో ఏక్షణంలోనైనా పోరులో పాల్గొనవచ్చని వార్త. చైనా మీద రెండు సార్లుగా పది శాతం చొప్పున పన్ను విధించగా మిగతా రెండు దేశాల మీద 25 శాతం ముందుగానే ప్రకటించిన సంగతి తెలిసిందే. సంవత్సరాల తరబడి మేమంటే నవ్వులాటగా మారింది, మా తడాఖా చూపుతాం అన్నాడు ట్రంప్. అక్రమంగా వలస వచ్చే వారిని కెనడా, మెక్సికో నిలువరించాయని, ఫెంటానిల్ రవాణాను నిలిపేందుకు మరింతగా చేయాల్సి ఉందని అంతకు ముందు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్‌నిక్ అన్నాడు.

ట్రంప్ ప్రకటన వెలువడగానే ఈ నెల పది నుంచి అమల్లోకి వచ్చే విధంగా మంగళవారం నాడు పలు వస్తువులపై పది నుంచి 15 శాతం మేరకు చైనా అదనంగా ప్రతి పన్ను ప్రకటించింది. వాటిలో కోడి, పంది, గొడ్డు మాంసం, పలు వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి. తైవాన్‌కు ఆయుధాలను విక్రయించే 15 సంస్థలపై ఆంక్షలను విధించింది. మరో పదింటిని నమ్మకూడని వాటి జాబితాలో చేర్చింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడోవ్ కూడా ట్రంప్ ప్రకటన వెలువడగానే అదే రోజు అర్ధరాత్రి నుంచి 155 బిలియన్ డాలర్ల విలువగల అమెరికా వస్తువులపై 25 శాతం ప్రతి పన్ను విధించినట్లు ప్రకటించాడు. అమెరికా వెనక్కు తగ్గేంతవరకు అవి కొనసాగుతాయన్నాడు. అమెరికాలోని 30 రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్, చమురు సరఫరాలపై కూడా ఆంక్షలు విధించే అవకాశం ఉంది. దశలవారీగా ఇతర వస్తువులు, పది కోట్ల డాలర్ల ఎలన్ మస్క్ స్టార్‌లింక్ ఇంటర్నెట్ ఒప్పందంపై ఆంక్షలు ప్రకటించే దిశగా కెనడా ఉంది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పన్నులను ఎదుర్కొనేందుకు తమ దగ్గర నాలుగు పథకాలు ఉన్నాయని, సహనం పాటిస్తున్నట్లు, ఆదివారం నాడు మెక్సికో సిటీలో జరిపే ఒక బహిరంగ సభలో వెల్లడిస్తామని చెప్పారు. అమెరికాతో ఎంతో అనుభవం ఉందని, వారి చర్య కొంత మేరకు యుద్ధం తప్ప మరొకటి కాదని పెట్టుబడిదారు వారెన్ బఫెట్ అన్నాడు.

తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంతో 2018 నుంచి అమెరికా దిగుమతులపై ఆధారపడటాన్ని చైనా క్రమంగా తగ్గిస్తున్నది. స్వంతంగా ఉత్పత్తి లేదా ఇతర దేశాల నుంచి తెచ్చుకుంటున్నది. అంతకు ముందుతో పోలిస్తే 2023లో 20 శాతం తగ్గితే 2024లో 14 శాతం తగ్గించి 29.25 బిలియన్ డాలర్ల మేర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. అయినప్పటికీ అమెరికా రైతాంగానికి చైనా అతి పెద్ద మార్కెట్‌గా ఇప్పటికీ కొనసాగుతున్నది. అక్కడ పండే సోయాలో 2016లో 40 శాతం చైనాకు ఎగుమతి చేయగా గతేడాది 21 శాతానికి తగ్గాయి. మొక్కజొన్నల దిగుమతి 260 కోట్ల డాలర్ల నుంచి 2024లో 56 కోట్ల డాలర్లకు పడిపోయింది. కోళ్ల దాణాకు ఉపయోగించే వీటిని దేశీయంగా ఉత్పత్తి పెంచటం, కొంత మేరకు బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకుంటున్నది. అమెరికాలో కోడి కాళ్లు, పంది చెవులు, పందితలలను తినరు, వాటిని 2021లో 411 కోట్ల డాలర్ల మేర దిగుమతి చేసుకోగా గతేడాది 254 కోట్లకు తగ్గించింది. జొన్నల దిగుమతి పెరిగింది. అమెరికా 2023లో మొత్తం 3.1 లక్షల కోట్ల డాలర్ల విలువగల వస్తువులు, వ్యవసాయ పంటలు ఆహారాన్ని దిగుమతి చేసుకోగా, ఇప్పుడు కూడా అంతే మొత్తం దిగుమతి చేసుకుంటే ట్రంప్ విధించిన పన్నుల భారం 43 శాతం మీద పడనుందని అంచనా. ఆ మేరకు అమెరికా వినియోగదారులపై దాదాపు ప్రతి రోజువారీ వస్తువుపై అదనపు భారం మోపినట్లే. అమెరికాలోని ఆటో పరిశ్రమ తీవ్ర సమస్యలను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. సగానికి పైగా ఇంజన్లు, విడిభాగాలు కెనడా, మెక్సికోల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. వాటి మీద 25 శాతం పన్నులు అంటే ఒక్కో కారు ధర పన్నెండు వేల డాలర్లు పెరిగే అవకాశం ఉందని అంచనా. కాస్త బాధ ఉన్నప్పటికీ అమెరికాను అగ్రభాగాన నిలిపేందుకు ఆ మాత్రం మూల్యం చెల్లించాల్సిందే అని ట్రంప్ అన్నాడు.

గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు చూస్తే మన ఉక్కు దిగుమతులు రికార్డులను బద్దలు కొడితే ఎగుమతులు ఏడేళ్ల కనిష్టానికి పడిపోయాయి. ప్రపంచంలో ముడి ఇనుము ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్న మన దేశం అంతిమంగా తయారైన ఉక్కు ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే దేశంగా నరేంద్ర మోడీ ఏలుబడిలో మారింది. దక్షిణ కొరియా, చైనా, జపాన్ నుంచి దిగుమతులు గణనీయంగా పెరిగాయి. మన మొత్తం దిగుమతుల్లో 78 శాతం ఈ దేశాల నుంచే జరుగుతున్నాయి. దిగుమతులు పెరగటంతో 15 నుంచి 25 శాతం వరకు దిగుమతి పన్ను విధింపు గురించి ఆలోచిస్తున్నట్లు ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామి గత నెలలో చెప్పారు. మన దేశంలో తయారైన ఉక్కు ఎగుమతులు ఎక్కువగా ఇటలీ, బెల్జియం, నేపాల్, స్పెయిన్లకు జరుగుతుండగా గణనీయంగా పడిపోయాయి.

అమెరికా పన్ను విధింపునకు కట్టుబడి ఉంటే పీఠమెక్కి రెండు నెలలు కూడా గడవక ముందే తాను రాజునని ప్రకటించుకున్న డోనాల్డ్ ట్రంప్ తనకు లొంగరు అనుకున్నవారి మీద ఎడాపెడా కొరడా ఝుళిపిస్తున్నాడు. సుంకాలు, ప్రతి సుంకాలు విధిస్తూ బస్తీ మే సవాల్ అంటున్నాడు. తల వంచేట్లు చేసేందుకు బెదిరింపులా, బేరమాడేందుకు వేస్తున్న పాచికలా చివరకు ఏం జరుగుతుంది, ఎలా ముగుస్తుందన్నది ఎవరూ చెప్పలేరు. ప్రతి దేశానికి బలం-బలహీనతలు ఉన్నాయి, దానికి అమెరికా మినహాయింపు కాదు గనుక ట్రంపు కూడా వెనక్కు తగ్గినా ఆశ్చర్యం లేదు. జి7 కూటమిలో ఉండటమే గాక అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న కెనడాను 51వ రాష్ట్రంగా విలీనం చేసుకోవాలన్న సంకల్పాన్ని ట్రంప్ వెలిబుచ్చాడు. ప్రతి సుంకాలు విధిస్తే మరింతగా పెంచుతామంటూ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. తోటి దేశాధినేత అని కూడా చూడకుండా సుంకాల విషయాన్ని "కెనడా గవర్నర్ జస్టిన్ ట్రుడోవ్‌కు" వివరించండని కూడా దానిలో సలహా ఇచ్చాడు. అమెరికాలో రాష్ట్ర పాలకులను గవర్నర్ అంటారు గనుక కెనడా తమ మరొక రాష్ట్రమని చెప్పటమే అది. ట్రంప్ టిప్‌టాప్‌గా ఉన్నప్పటికీ అతగాడి చర్యలు పిచ్చివాడి పనిగా ఉన్నాయంటూ ఒక పత్రిక చేసిన వ్యాఖ్యను ట్రుడోవ్ ఉటంకించాడు. అత్యంత సన్నిహితం, భాగస్వామిగా ఉన్న కెనడా మీద వాణిజ్య యుద్ధం ప్రకటించి అదే సమయంలో హంతక పుతిన్‌ను సంతుష్టీకరించేందుకు పూనుకోవటం మతి ఉండి చేస్తున్న పనులేనా అన్నట్లుగా విరుచుకుపడ్డాడు. నిజంగా వాణిజ్య పోరు జరిగితే చివరి వరకు కెనడా నిలుస్తుందా లేదా అన్నది వేరే అంశం.

చివరికి కెనడాలో అత్యధిక జనాభా గల ఒంటారియో రాష్ట్ర ప్రధాని డగ్ ఫోర్డ్ కూడా ట్రంప్‌ను దుయ్యబట్టాడు. మేమిచ్చే విద్యుత్, ఇంధనం మీద ఆధారపడుతూ మమ్మల్ని బాధిస్తారా మేం తలుచుకుంటే న్యూయార్క్ నగరంలో పదిహేను లక్షల మందికి విద్యుత్ నిలిచిపోతుంది జాగ్రత్త అన్నాడు. కమ్యూనిస్టు చైనీయుల సంగతి వదిలేద్దాం, కెనడియన్లే అలా స్పందిస్తే మన సంగతేమిటి? తాను ప్రపంచమంతా తిరిగి పోయిన భారత ప్రతిష్టను తిరిగి తెచ్చానని ఆత్మగౌరవాన్ని నిలిపానని చెప్పిన ప్రధాని నరేంద్రమోడీ నోటి నుంచి ట్రంప్ సుంకాల ప్రకటన మీద ఎలాంటి స్పందన లేదు. ఆత్మగౌరవమా, లొంగుబాటా ఏమనుకోవాలి? ఫిబ్రవరి రెండవ వారంలో మోడీ అమెరికా పర్యటన జరపటానికి ముందే నమస్కార బాణం వేసినట్లుగా కొన్ని రకాల మోటారు సైకిళ్ల మీద 50 శాతం పన్నును 30కి, విస్కీ మీద 150 నుంచి 100 శాతానికి, అలాగే మరికొన్నింటి మీద పన్నులు తగ్గించి ట్రంప్‌ను ప్రసన్నం చేసుకొనేందుకు చూశారు. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదనుకోవాలా? ఏదైనా 140 కోట్ల మంది జనానికి ఏదో ఒకటి చెప్పాలా వద్దా! మౌనానికి అర్థం ఏమిటి?

★

స్టాక్ మార్కెట్‌లో 'దిద్దుబాటు' జరుగుతోందా?

ప్రభుత్వాల ఫైనాన్స్ పెట్టుబడులకు అనుకూలమైన నయా సరళీకరణ విధానాలు సామాన్య మదుపుదార్లను బలి చేస్తున్నాయి. బ్యాంకులు, పోస్టాఫీసులలో ప్రజల డిపాజిట్లపై ఇచ్చే వడ్డీలను తగ్గించి, షేర్ మార్కెట్ వైపు మళ్లించటం కొనసాగుతోంది. ఉద్యోగులు, కార్మికులకు చెందిన రూ.లక్షల కోట్ల పి.ఎఫ్, పెన్షన్ నిధులను న్యూ పెన్షన్ స్కీం లేదా కంట్రిబ్యూటరీ పి.ఎఫ్ పేరుతో జూదపూరిత షేర్ మార్కెట్‌కు పాలకులు తరలిస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల ఆర్థిక సంక్షోభాలు వచ్చినా వాటి ప్రభావం తీవ్రంగా స్టాక్ మార్కెట్‌పై పడుతోంది. పెన్షన్ నిధులు ఆవిరైపోయి పెన్షనర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు.

వాటాల అమ్మకాలు, కొనుగోళ్లలో ఎక్కువ లావాదేవీలు నడుస్తున్న 30 అతి పెద్ద కార్పొరేట్ కంపెనీల వాటాల విలువలు పెరగటం, తరగటాన్ని బట్టి బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజ్ (బిఎస్‌ఇ) ఇండెక్స్ ఎగుడు దిగుడులకు లోనవుతోంది. ఫైనాన్స్ పెట్టుబడులకు ఆలవాలంగా నిలుస్తున్న బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజి 1986లో స్థాపించబడి 1991 తరువాత సరళీకరణ విధానాలు తీవ్రమయ్యే కొద్దీ స్టాక్ (షేర్లు) మార్కెట్ ప్రాబల్యం పెరిగింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ఎగుమతులపై సుంకాలు పెంచుతానని ప్రకటించాడు. దీన్ని సాకుగా చూపించి ప్రభావిత కంపెనీల వాటాలను విదేశీ పెట్టుబడి సంస్థలు అమ్మకాలకు పాల్పడుతున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ అమ్మకాలకు పూనుకున్నపుడు, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ కొనుగోళ్లకు పూనుకుంటున్నాయి. మార్కెట్ ఇండెక్స్ అస్థిరత్వం బొంబాయి స్టాక్ మార్కెట్‌లో రిజిస్టరైన 5 వేలకు పైగా ఉన్న కంపెనీల వాటాల విలువపై కూడా పడుతోంది.

పి.అజయ కుమార్

2024 సంవత్సరం మొత్తం మీద విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.41 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.44 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి. అదే సమయంలో స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.34 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.29 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి. నికరంగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.3 లక్షల కోట్లు మేర ఎక్కువ అమ్మకాలు చేస్తే, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.5 లక్షల కోట్లు ఎక్కువ కొనుగోళ్లు చేశాయి. వెరసి షేర్ మార్కెట్‌ను స్వదేశీ పెట్టుబడులు నిలబెడుతున్నాయి. వీటిలో పెద్దదైన ఎల్.ఐ.సి. మ్యూచువల్ ఫండ్‌ను ఈ కర్తవ్య నిర్వహణకు పాలకులు ఉపయోగించుతున్నారు.

2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.లక్షన్నర కోట్లు తరలివెళ్లాయి. వీటి వలన డాలరుకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ పడిపోతోంది. విదేశీ వాణిజ్య లోటు రూపాయి విలువ పడిపోవటంలో తన వంతు పాత్ర పోషిస్తోంది. రూపాయి-డాలరు స్పెక్యులేటివ్ ట్రేడింగ్ కూడా రూపాయి విలువపై ప్రభావం చూపిస్తోంది.

సెప్టెంబరు 27న 85,571 పాయింట్లకు చేరిన తరువాత విదేశీ సంస్థాగత పెట్టుబడులు కొనుగోళ్లకు మించి అమ్మకాలు ఎక్కువ చేయటం మొదలుపెట్టి 2025 ఫిబ్రవరి ముగిసే నాటికి తారాస్థాయికి చేర్చాయి. విదేశీ సంస్థగత పెట్టుబడులు సరైన కారణాలు లేకుండానే అత్యధిక కొనుగోళ్లు చేసి వాటాల విలువను పెంచి తరువాత కాలంలో అమ్ముకున్నాయి. విదేశీ పెట్టుబడులు తమ లాభాలను బుక్ చేసుకుంటున్నాయి కాబట్టి ఎక్కువ అమ్మకాలు చేస్తున్నాయని ఆర్థికమంత్రి సీతారామన్ సాదాసీదాగా చెప్పారు. రూపాయి విలువ పడిపోవటంగానీ, వ్యక్తిగత మదుపుదార్లు నష్టపోవటంగానీ సాధారణ అంశంగా ఆమెకు కనిపించింది.

1992లో హర్షద్ మెహతా, 2001లో కేతన్ పరేఖ్ కుంభకోణాలు స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. అక్రమ నిధులను స్టాక్‌మార్కెట్‌కు మళ్లించి వాటాలకు విలువలను పెంచి వాటిని అమ్ముకుని లాభాలు గడించారని వారిపై అభియోగం మోపబడింది. ఈ కుంభకోణాల వలన వాటాల విలువలు పెరిగి కార్పొరేట్ కంపెనీలు లాభపడ్డాయి. కుంభకోణాల నివారణకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని అపుడు చెప్పారు. కానీ ఇపుడు మార్కెట్‌ను కుదిపేస్తున్న స్పెక్యులేటివ్ ట్రేడింగ్ 'సెబీ' కి గానీ, ప్రభుత్వానికి గానీ తప్పిదంగా కనబడటం లేదు.

అత్యధికంగా కొనుగోలు చేసి వాటాల విలువలను పెంచి వాటిని అధిక ధరలకు మరలా భారీగా విక్రయించి లాభాలు చేసుకోవటంతో పాటు మరలా తగ్గిన రేట్ల మీద షేర్లను కొనుగోలు చేయటం సాధారణంగా మారింది. తమ పెట్టుబడులతో మార్కెట్‌ను అతలాకుతలం చేసే గ్యాంబ్లింగ్ కొనసాగుతోంది. ఈ గ్యాంబ్లింగ్‌లో వ్యక్తిగత మదుపుదార్లు సమిధలవుతున్నారు.

అధికంగా జరుగుతున్న లావాదేవీలపై పన్ను వేయటానికి కూడా నిరాకరించిన పాలకులు ఇపుడు చాలా అతి స్వల్పంగా పన్ను వసూలు చేస్తున్నారు. కొద్దిపాటి లావాదేవీల పన్ను స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌ను నివారించలేకపోతోంది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు మన ప్రభుత్వాలను బెదిరించిన సంఘటనలు ఉన్నాయి. అదివరలో ఒక కేంద్ర మంత్రి హుటాహుటిన ముంబాయి పోయి విదేశీ పెట్టుబడులను బతిమలాడినంత పని చేశారు. ఇటువంటి వాటి మీద ఆధారపడటం మన ఆర్థిక వ్యవస్థకు మంచి చేయలేదని అనుభవం చెబుతోంది.

ఒకపుడు స్టాక్‌బ్రోకర్ల ద్వారా తమ వాటాల విలువలను అమితంగా పెంచుకునే ప్రయత్నం చేసిన కార్పొరేట్ కంపెనీలు ఇపుడు తమ పెట్టుబడులను షెల్ (డొల్ల) కంపెనీలకు బదలాయించి వాటి ద్వారా పెట్టుబడులు పెట్టిస్తున్నారు. తమ కంపెనీలు ఉత్పత్తి ద్వారా, సేవలు అందించటం ద్వారా లాభాలు గడించటంతో సరిపెట్టుకోకుండా, తమ వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతులకు పూనుకుంటున్నారు. 2023లో అదానీ కుంభకోణం స్టాక్ మార్కెట్లను పెద్ద కుదుపు కుదిపింది. అదానీ తన షెల్ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టించి తన వాటాల విలువలను పెంచుకునే విధంగా తారుమారు చేశారని యు.ఎస్ పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ అభియోగం.

తమ దగ్గర ఉన్న పెట్టుబడులతో వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతి ఇప్పటికీ ఏదో ఒక రూపంలో కొనసాగుతోంది. స్పెక్యులేటివ్ ట్రేడింగ్ దీనికి ఆదరువుగా నిలుస్తోంది. అధికారికంగానే ఈ ప్రక్రియ కొనసాగుతోంది. 'సెబీ'కి స్పెక్యులేటివ్ ట్రేడింగ్ పట్ల ఎటువంటి అభ్యంతరం లేదు.

2024 సెప్టెంబరు 27న ఇండెక్స్ అత్యధిక స్థాయిలో ఉన్న రోజున బిఎస్‌ఇలో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ. 478 లక్షల కోట్లకు చేరింది. ఆ తరువాతి 5 నెలలో 2025 ఫిబ్రవరి ఆఖరు నాటికి దానిలో నుండి రూ.94 లక్షల కోట్లు సంపద ఆవిరైంది. ఆవిరైందని చెప్పుకునే ఈ సంపద తిరిగి వచ్చిన తరువాత మరలా యథాతథ స్థితికి చేరుతుంది. ఈ పెరుగుదల కాలం గడిచే కొద్దీ జరుగుతూనే ఉంటుంది.

ప్రభుత్వాల ఫైనాన్స్ పెట్టుబడులకు అనుకూలమైన నయా సరళీకరణ విధానాలు సామాన్య మదుపుదార్లను బలి చేస్తున్నాయి. బ్యాంకులు, పోస్టాఫీసులలో ప్రజల డిపాజిట్లపై ఇచ్చే వడ్డీలను తగ్గించి, షేర్ మార్కెట్ వైపు మళ్లించటం కొనసాగుతోంది. ఉద్యోగులు, కార్మికులకు చెందిన రూ.లక్షల కోట్ల పి.ఎఫ్, పెన్షన్ నిధులను న్యూ పెన్షన్ స్కీం లేదా కంట్రిబ్యూటరీ పి.ఎఫ్ పేరుతో జూదపూరిత షేర్ మార్కెట్‌కు పాలకులు తరలిస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల ఆర్థిక సంక్షోభాలు వచ్చినా వాటి ప్రభావం తీవ్రంగా స్టాక్ మార్కెట్‌పై పడుతోంది. పెన్షన్ నిధులు ఆవిరైపోయి పెన్షనర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు.

స్వదేశీ, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడులకు, అంబానీ, అదానీ, బిర్లా, మహీంద్ర వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ఐక్యం కావాలి. తమ పొదుపు నిధులు స్టాక్ మార్కెట్‌లో స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌కు బలికాకుండా చూసుకోవాలి. సామాన్య ప్రజలను జూదాలకు బానిసలు చేసే విధానాలను వ్యతిరేకించాలి.

/ వ్యాసకర్త సిఐటియు ఉపాధ్యక్షులు /

జనవాక్యం

ఆన్‌లైన్‌లో మురికి ఉప్పెన

ఆన్‌లైన్ ద్వారా మురికి యథేచ్ఛగా ప్రవహిస్తోంది. ఇది సామాజిక సమస్యగా పరిణమిస్తోంది. బూతులు, హింస, వెకిలితనం లాంటివి ఏ అడ్డూఆపు లేకుండా ఉప్పెనలా ముంచేస్తున్నాయి. దేశంలో ఈ విపరీత పోకడను ఎలా నియంత్రించ బోతున్నారంటూ సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. నిజానికి ఆన్‌లైన్‌లో సామాజిక వ్యతిరేక పోకడల్ని నియంత్రించడం ఒక పెద్ద సవాల్. కంటెంట్ తయారీదారులు, వాటిని అందిస్తున్న ప్లాట్‌ఫారాలు స్వీయ నియంత్రణ పాటిస్తాయని భావించడం ఒట్టి మాట. ఏదో రకంగా నలుగురి దృష్టిలో పడాలి. వారి బలహీనతల్ని వాడుకొని లాభపడాలన్న ఉద్దేశ్యం తప్ప, వాటికి ఇంకే ఆలోచన, బాధ్యత ఉండదు. ప్రభుత్వం దగ్గర వాటిని నియంత్రించే వ్యవస్థ, ఏర్పాట్లు ప్రస్తుతానికైతే లేవు. ఆ దిశగా ఆలోచించడం ఇప్పుడు అత్యవసరమై పోయింది. యువతపై తీవ్ర దుష్ప్రభావం చూపే ఆన్‌లైన్ కంటెంట్‌ని సకాలంలో అడ్డుకొనే వ్యవస్థను ఏర్పరుచుకోవాలి. మీరలేని మార్గదర్శకాలు, చట్టాలు రూపుదిద్దడంతో బాటు, హద్దు మీరితే శిక్ష పడాలి. అది పారదర్శకంగా జరగాలి.

- డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ,
విజయనగరం.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

24న చలో పార్లమెంట్ విజయవంతం చేయండి

- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేటు విద్యుత్ బస్సుల కన్సార్టియం పేరుతో ఆర్‌టిసిని ప్రైవేటీకరణ నిలిపివేయాలని, దేశంలో రవాణారంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ నెల 24న చలో పార్లమెంట్ విజయవంతం చేయాలని ఆర్‌టిసి కార్మికులను ఎస్‌డబ్ల్యుఎఫ్ గౌరవాధ్యక్షులు జిలానీ బాషా కోరారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఆర్టీసి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన తెలియజేస్తారని పేర్కొన్నారు. ఆర్‌టిసి బస్ స్టేషన్ స్థలాలను కూడా కేంద్రప్రభుత్వం నగదీకరణ ప్రాజెక్టులో చేర్చారని తెలిపారు. నీతి ఆయోగ్ వీటికి పథకం రూపొందించిందని, దీనికి వ్యతిరేకంగా పోరాడి ఆర్‌టిసిలను కాపాడుకోవాలని అన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, VIJAYAWADA -520002 (A.P)

E Procurement Tender Notice

NIT No. 99/MAU72-PRJ0WTP(NULL)/1/2025-PADM-MAU72, Dated:06.03.2025.
Name of Work: APCRDA - "Manufacture, Supply, delivery and fixing of Vaporized Liquid Chlorine Cylinders, and Sensor for safe handling of Chlorine Gas Cylinders at Rayapudi 10MLD WTP on Bank of River Krishna."
ECV:Rs.11,74,600/-.
The bid can be downloaded on AP e-procurement portal from **12.03.2025** to **26.03.2025** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **26.03.2025** up to **15.00 Hrs,** Technical bid opening **26.03.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, APCRDA, Vijayawada

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత/డైరెక్టర్/ప్రమోటర్స్: 1(ఎ). మెస్సర్స్ ఇంటిగ్రల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం.35, 2వ లైను, కనకదుర్గా గెజిటెడ్ కాలని, విజయవాడ-520008, **1(బి). శ్రీ పి.శ్రీధర్ రావు, (మేనేజింగ్ డైరెక్టర్),** డి.నెం.54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం.35, 2వ లైను, కనకదుర్గా గెజిటెడ్ కాలని, విజయవాడ-520008, **1(సి). లేటు పి.శేషగిరిరావు (డైరెక్టర్) తరుపున చట్టబద్ధమైన వారసులు,** డి.నెం.54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం.35, 2వ లైను, కనకదుర్గా గెజిటెడ్ కాలని, విజయవాడ-520008, **హామీదారు: 2(ఎ). శ్రీమతి లింగం భవాని, భర్త: ఎల్. సుధాకర్ (హామీదారు),** డోర్ నెం.59ఎ-16-29/3, భద్రయ్యనగర్, ఎన్‌టిఆర్ సర్కిల్ దగ్గర, పటమట, విజయవాడ-520010, **2(బి). శ్రీమతి గోగినేని శోభ, భర్త: జి.రామనాథ బాబు,** ఫ్లాట్ నెం.101, బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫీస్ ఎదురు, సూర్య రెసిడెన్సీ, అగ్రహారం, ఏలూరు-534002, **2(సి). శ్రీ వి.సుబ్రమణ్యేశ్వరరావు,** డోర్ నెం.23ఎ-3-38, రామచంద్రరావుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి-534002, **2(డి). శ్రీమతి వి.ప్రేమలత, భర్త: సుబ్రమణ్యేశ్వరరావు,** డోర్ నెం.23ఎ-3-38, రామచంద్రరావుపేట, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురు, ఏలూరు, పశ్చిమ గోదావరి-534002, **3. లేటు పెద్దు శ్రీనివాసరావు (డైరెక్టర్) ఎస్టేట్ మరణించినందున వారి తరుపున: (ఎ). శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: పెద్దు శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం.1, 2వ అంతస్తు, శ్రీపతి అపార్ట్‌మెంట్, 3వ లైను, భారతినగర్, విజయవాడ-520008, **(బి). శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేటు పెద్దు శ్రీనివాసరావు,** డి.నెం.40-25-19/6, బాలాజి టవర్స్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010, **(సి). శ్రీ పెద్దు సద్భవ్, తండ్రి: లేటు పెద్దు శ్రీనివాసరావు,** డి.నెం.40-25-19/6, ఫ్లాట్ నెం.1, మొదటి అంతస్తు, బాలాజి టవర్స్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010, **(డి). శ్రీ పెద్దు శ్రీనిధి, తండ్రి: లేటు పెద్దు శ్రీనివాసరావు,** డి.నెం.40-25-19/6, బాలాజి టవర్స్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010, **(ఇ). శ్రీమతి పెద్దు శేషమాంబ, భర్త: పెద్దు శేషగిరిరావు,** డి.నెం.54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం.35, 2వ లైను, కనకదుర్గా గెజిటెడ్ కాలని, విజయవాడ-520008.

విషయం: బ్యాంక్ వారికి మెస్సర్స్ ఇంటిగ్రల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.28-12-2023** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.12-03-2024** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.
ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్నా విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి
తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు: ఆస్థి నెం.1: విజయవాడ పటమట లంక, కోగంటివారి వీధి, సర్వే నెం.71/1, డి.నెం.40-25-19/4లోని బాలాజి టవర్స్, మొదటి అంతస్తు నందలి అవిభాజిత మరియు అనిర్దేశిత వాటా అయిన 129.50 చ॥గ॥లలోని 2115 చ॥అ॥ల విస్తీర్ణం గల **శ్రీ పెద్దు శ్రీనివాసరావు** పేరుతో గల రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: ఉత్తరం** : బృందావనం అపార్ట్‌మెంట్, **దక్షిణం** : గ్రీన్ మెడోస్, **తూర్పు** : అరుణ రెసిడెన్సీ, **పడమర** : రోడ్డు. **స్థలమునకు హద్దులు: ఉత్తరం** : కె.అచ్చమ్మ యొక్క ఆస్థి, **దక్షిణం** : కాకర్ల వాణి కుమారి ఇతరులకు అమ్మిన ఆస్థి, **తూర్పు** : కాకర్ల వాణి కుమారి మరియు ఇతరుల యొక్క ఆస్థి మరియు మిగిలిన స్థలం, **పడమర** : 30 అ॥ల రోడ్డు.
ఆస్థి నెం.2: విజయవాడ,గురునానక్‌నగర్ కాలని, ఎల్.పి. నెం.324/78, సర్వే నెం.460/1, డి.నెం.54-20/4-2ఎ నందలి **శ్రీ పెద్దు శ్రీనివాసరావు** పేరుతో గల ఫ్లాట్ నెం.38లోని 574.88 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: ఉత్తరం** : లేఅవుట్ ప్రకారం 33 అ॥ల రోడ్డు, **దక్షిణం** : పి.వెంకటరామయ్య యొక్క ఫ్లాట్ నెం.49 ఆస్థి, **తూర్పు** : శ్రీమతి గురుదీప్ కౌర్ యొక్క ఫ్లాట్ నెం.39, **పడమర** : లేఅవుట్ ప్రకారం 40 అ॥ల రోడ్డు.
స్థలం : విజయవాడ — **సం/- అధీకృత అధికారి**
తేది : 07-03-2025 — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) / కో అప్లికెంట్(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) / సహఅబ్లిగెంట్(లు): 1) మెస్సర్స్ యుంబె ఫుడ్ ప్రొడక్ట్స్ (ఋణగ్రహీత/ప్రొప్రయిటర్), షేక్ ముంతాజ్ బేగం, చిరునామా: డోర్ నెం. 9-11-33, 2వ వీధి, సోమవారి వీధి, జలగం పబ్లిక్ స్కూల్, కొత్తపేట, జాని కాంప్లెక్స్, గుంటూరు-522001, ఎ.పి. **2) శ్రీ షేక్ ముంతాజ్ బేగం (ప్రొప్రయిటర్),** చిరునామా: డోర్ నెం. 9-11-33, 2వ వీధి, సోమవారి వీధి, జలగం పబ్లిక్ స్కూల్, కొత్తపేట, జాని కాంప్లెక్స్, గుంటూరు-522001, ఎ.పి. **3) శ్రీ షేక్ రహీం (తనఖాదారు), తండ్రి: జాని (లేటు)** చిరునామా: డోర్ నెం. 9-11-33, 2వ వీధి, సోమవారి వీధి, జలగం పబ్లిక్ స్కూల్, కొత్తపేట, జాని కాంప్లెక్స్, గుంటూరు-522001, ఎ.పి. **4) శ్రీ షేక్ రహీం (కో-అప్లింకెట్/ హామీదారు), తండ్రి: జాని (లేటు)** చిరునామా: డోర్ నెం. 9-11-33, 2వ వీధి, సోమవారి వీధి, జలగం పబ్లిక్ స్కూల్, కొత్తపేట, జాని కాంప్లెక్స్, గుంటూరు-522001, ఎ.పి.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ షేక్ రహీం ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.26-08-2021** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.19-08-2023** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్నా విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి
తనఖావుంచబడిన ఆస్తి వివరములు : ఆస్తి: ఐటమ్-1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, కొత్తపేట, మునిసిపల్ పాత వార్డు నెం.5, కొత్త వార్డ నెం.6, బ్లాక్ నెం.5, టి.ఎస్.నెం. 425, మునిసపల్ పాత అసెస్‌మెంట్ 4494, కొత్త అసెస్‌మెంట్ నెం. 18561/ఎ, డోర్ నెం. 9-11-38 నందు 3410 చ॥అ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ షాప్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** జి. వీరభద్రాచార్యులు యొక్క ఆస్తి 05'.05", **దక్షిణం:** ఈ ఆస్తి మరియు బొగ్గవరపు రమేష్‌కు చెందిన ఆస్థిలో ఉమ్మడి గోడ 33'-00", **పడమర:** ఉమ్మడి నడవగలిగిన గల్లీ 06'-00", **ఉత్తరం:** మద్దిరామ మోహనరావు మరియు అబ్దుల్ షుకూర్ సాహెబ్‌కు చెందిన ఆస్థిలో ఉమ్మడిగోడ 33'-00". పై హద్దుల మధ్యగల 21 చ॥గ॥లు లేదా 17.55 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా షాప్ అన్ని ఫిట్టింగ్ మరియు ఫిక్చర్‌లతో సహా. **(లీగల్ అభిప్రాయం ప్రకారం తేది.24-09-2008 మరియు తేది.13-05-2019 నాటి విక్రయ దస్తావేజు నెం.18130/2006, తేది.30-11-2006 నాటి శ్రీ షేక్ రహీం, తండ్రి: జానీ సాహెబ్ పేరునగల ఆస్తి).**
ఐటెం-2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, కొత్తపేట, మునిసిపల్ పాత వార్డు నెం.5, న్యూ వార్డ్ నెం.6, బ్లాక్ నెం.5, టి.ఎస్.నెం. 425, మునిసిపల్ పాత అసెస్‌మెంట్ 4494, కొత్త అసెస్‌మెంట్ నెం. 18561/ఎ, డోర్ నెం. 9-11-38 నందు గల 3410 చ॥అ॥ ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ షాప్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** మద్ది రామమోహనరావు యొక్క ఆస్తి 63'.00", **తిరిగి ఉత్తరం:** మద్ది రామమోహనరావు యొక్క ఆస్తి 16'.9", **తిరిగి తూర్పు:** జి. వీరభద్రాచార్యులు యొక్క ఆస్థి 37'.0" **దక్షిణం:** జి. వీరభద్రాచార్యులు యొక్క ఆస్తి 17'.06" **తిరిగి తూర్పు:** జి. వీరభద్రాచార్యులు యొక్క ఆస్తి, 4'.6", **తిరిగి దక్షిణం:** బి.హనుమయ్య యొక్క ఆస్తి, 15'.0", **పడమర:** మహ్మద్ హఫీజ్ మరియు మహ్మద్ నూర్ యొక్క ఆస్తి 98'.06", **ఉత్తరం:** మునిసిపల్ కమీషన్ రోడ్డు 16'.2". పై హద్దుల మధ్యగల 228 చ॥గ॥లు లేదా 190.63 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని 1వ మరియు 2వ అంతస్థులు గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఆర్.సి.సి. డాబా షాప్స్ మరియు అన్ని ఫిట్టింగ్ మరియు ఫిక్చర్‌లతో సహా ఆస్తి. **(లీగల్ అభిప్రాయం ప్రకారం తేది.24-09-2008, తేది.26-04-2017 నాటి యమ్ఒడి 2972, తేది.30-11-2006 నాటి విక్రయ దస్తావేజు నెం.18130/2006 ప్రకారం శ్రీ షేక్ రహీం, తండ్రి: జానీ సాహెబ్ పేరునగల ఆస్తి).**
స్థలం : విజయవాడ — **సం/- అధీకృత అధికారి**
తేది : 05-03-2025 — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

సమ్మె ఒప్పందాలు అమలు చేయాల్సిందే

- 15న చలో ఎస్‌పిడి ఆఫీస్
- సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దీక్షలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన చలో ఎస్‌పిడి (సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్) ఆఫీస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్లడించింది. గత ప్రభుత్వంలో జరిగిన సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నాచౌక్‌లో మంగళవారం ఫెడరేషన్ ఆధ్వర్యాన నిరసన దీక్ష జరిగింది. ఉద్యోగ భద్రత, వేతనాలు, సౌకర్యాలను మెరుగుపరిచేలా హెచ్‌ఆర్ పాలసీ అమలు, ఎంటిఎస్, వేతన పెంపు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, ఇపిఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ సెలవులు, హెల్త్‌కార్డులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చడం, సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసింది. క్లస్టర్ విధానంతో సీఆర్‌పీల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని, దీనిపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 15న చలో ఎస్‌పిడి నిర్వహిస్తామని హెచ్చరించింది. దీక్షా శిబిరాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఉద్యోగుల కనీస వేతనానికి నష్టం చేసే జీవో 2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎపి ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సమగ్ర శిక్షా ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి చైర్మన్ బి కాంతారావు, ప్రధాన కార్యదర్శి యు కళ్యాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జానీమోడీ, వైస్ చైర్మన్ వాసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

బ్యాంకుకు వెళ్లాలన్నా డోలీమోతే..!

ప్రజాశక్తి - అనంతగిరి (అల్లూరి జిల్లా)

'సంక్రాంతి రోడ్డు' అని ప్రభుత్వం చెప్పిన మాటలు... ఆ పండగ వెళ్లి రెండు నెలలు కావస్తున్నా ఆచరణకు నోచలేదు. ఏజెన్సీలోని నాన్ షెడ్యూల్ గ్రామాల గిరిజనులకు నేటికీ కష్టాలు తప్పడం లేదు. అందుకు ఈ ఘటనే ఓ తార్కాణం. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బూరిగ గ్రామానికి చెందిన బూరిగ మల్లప్ప, చినకోనెల గ్రామానికి చెందిన సోమెల జోగయ్యలు పని నిమిత్తం విజయనగరం జిల్లా మెంటాడ మండల కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లాల్సి ఉంది. వారిద్దరూ వృద్ధులు కావడంతో కుటుంబ సభ్యులు డోలీ కట్టి వానిజ వరకూ తరలించి అక్కడి నుంచి ఆటోలో మెంటాడలోని బ్యాంకుకు తీసుకెళ్లారు. అనంతగిరి మండలంలోని నాన్ షెడ్యూల్ గ్రామాలైన రొంపల్లి, ఎన్‌ఆర్.పురం. కొండ శిఖరు గ్రామాలైన బూరిగ, చిన్నకోనెల, ఎన్.పురం పంచాయతీ పరిధి సిమిడివలస, భోంగిజ, రాయపాడు, డెంజనివలస గ్రామాల ప్రజలు ఆస్పత్రి, బ్యాంకు, వారపు సంత వంటి అవసరాలకు విజయనగరం జిల్లా మెంటాడ మండల కేంద్రానికి వెళ్తుంటారు. వారంతా కొండ శిఖరాల మీదుగా కాలినడకన వెళ్తూ నిత్యం అవస్థలు పడుతున్నారు. డోలీ కష్టాలు వీరికి నిత్యకృత్యం మయ్యాయి. మెంటాడ మండలం వానిజ గ్రామం నుంచి అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ చిన్నకోనెల, బూరిగ వరకు ఉపాధి హామీ చట్టం కింద రూ.మూడు కోట్లతో రోడ్డు మంజూరైనా ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలపండంతో పనులు నిలిచిపోయాయి. తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల నాయకులు సోమెల అప్పలరాజు, బి.పెంటయ్య డిమాండ్ చేశారు.

వృద్ధులను డోలీ మోతతో బ్యాంకుకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడే నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని తెలిపారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం పిలిచి చర్చలు జరపాలని కోరారు. వీరికి వేతనం రూ.26 వేలకు పెంచాలని, గ్రాట్యుటీ ఉత్తర్వులు అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్పర్ల పదోన్నతులకు నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన అంగన్‌వాడీల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు చెల్లించాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

కేజ్రీవాల్‌పై కేసుకు ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఆరోపణలపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఇతర ఆప్ నాయకులపై కేసు నమోదు చేయాలని ఢిల్లీలోని రౌజ్‌అవెన్యూ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 2019లో ద్వారకలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారని, కేజ్రీవాల్, అప్పటి ద్వారక ఎమ్మెల్యే గులాబ్ సింగ్, ద్వారక వార్డు కౌన్సిలర్ నితిక శర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. 2022లో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈ ఫిర్యాదును తోసిపుచ్చారు. అయితే దిగువ కోర్టు నిర్ణయాన్ని సెషన్ కోర్టు కొట్టివేసింది.

ఉన్నతాధికారులకు అలాంటి అవకాశం ఇవ్వలేం : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నతాధికారులకు ఇవ్వలేమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా మహారాష్ట్రలో ఒక మహిళను గ్రామ సర్పంచిగా తిరిగి నియమిస్తూ గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. పంచాయతీ ప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన అనేక ఘటనలు ఇటీవల తమ దృష్టికి వచ్చాయని పేర్కొంది. "ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన రెండు, మూడు కేసుల్లో మేం తీర్పులు ఇచ్చాం. మహారాష్ట్రలో ఇలా తరచూ జరుగుతోంది. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులు ఉండాలి. గ్రామీణ స్థాయి ప్రజాస్వామ్యాన్ని నిరాశపరిచే అవకాశం బ్యూరోక్రాట్లకు ఇవ్వకూడదు" అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కొన్ని సందర్భాల్లో ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసేందుకు పాత కేసులను బయటకు తీసేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించామని తెలిపింది. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా రోహా తాలుకాలోని ఐంఘఢ్ గ్రామ సర్పంచి కళావతి రాజేంద్ర కోకలేపై అనర్హత వేటు వేస్తున్నట్లు స్థానిక కలెక్టర్ గతేడాది ప్రకటించారు. అక్కడ కొత్తగా ఎన్నిక నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి నియమించారు. ఈ కేసుపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు కలెక్టర్ ఆదేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ జులై 7, 2024న తీర్పు వెలువరించింది. తాజాగా దీనిని సుప్రీం కూడా సమర్థించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎ.పి.మారీటైం బోర్డు
టెండరు నోటీసు
నెం.04/హెచ్‌డి/ఎమ్/2024-25, — **తేది : 07.03.2025**
పని పేరు : "మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ వద్ద అనుబంధ భాగాలు మరియు లైన్లతో విద్యుత్ పోల్స్ బదిలీ" అంచనా విలువ : రూ.9,06,109/-. టెండర్ షెడ్యూల్ సరఫరా కొరకు అప్లికేషన్ రసీదు తేది : 14.03.2025 నుండి 27.03.2025, సా.5.00 గం. వరకు. టెండర్ల రసీదు తేది : 14.03.2025 నుండి 28.03.2025, మ.3.00 గం. వరకు. టెండర్ ప్రారంభ తేది : 28.03.2025, మ.3.30 గం. తదుపరి వివరాలను దిగువసంతకందారు నుండి పొందగలరు లేదా సంప్రదించాల్సిన నం.9949729757
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, మరీన్ డివిజన్, మచిలీపట్నం
DIPRNo.3580PP/CL/ADVT/1/1/2021-22

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత: 1. మెస్సర్స్ అమ్మ కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ వద్దూరి శ్రీనివాసరావు, అడ్రస్: డి.నెం. 6-27-10, దారోఅన్ని బిల్డింగ్స్, 1వ వీధి, సాలిపేట, 1వ వీధి, సాలిపేట, గుంటూరు-522002. 2) **శ్రీ వద్దూరి శ్రీనివాసరావు (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి: రామయ్య,** అడ్రస్: ఫ్లాట్ నెం. 406, ఎస్‌విఆర్ ఎంపైర్, కొత్తపేట మెయిన్ రోడ్, గుంటూరు-522001, **3) శ్రీ వద్దూరి శ్రీనివాసరావు (హామీదారు), తండ్రి: రంగయ్య,** అడ్రస్: డి.నెం. 9-11-144 నిస్సంకర వి వారి వీధి, కొత్తపేట మెయిన్ రోడ్, గుంటూరు-52201.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ వద్దూరి శ్రీనివాసరావు ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.11-04-2023** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.13-06-2023** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి
తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు దిగువ పేర్కొనబడినవి: ఆస్తి 1 : ది.03-02-2009 నాటి విక్రయ దస్తావేజు నెం.3528/2009 ప్రకారం గుంటూరు, ఆర్‌టిసి కాలనీ ఎక్స్‌టెన్షన్, గణపతి దేవాలయం దగ్గర, గుంటూరు లోని డి.నెం. 536, సమీప డోర్ నెం. 15-15-155 నందు **శ్రీ వద్దూరి శ్రీనివాసరావుకు** చెందిన 958.30 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు :** నాదెండ్ల పుష్పావతి మొదలైన వారి యొక్క ఆస్తి, 218 లింకులు లేదా 143-10 అడుగులు, **దక్షిణం :** 30 లింకుల వెడల్పుగల రోడ్డు - 90 లింక్‌లు లేదా 59.5 అడుగులు, **పడమర :** 37-1/2 లింకుల వెడల్పుగల రోడ్డు - 222 లింక్‌లు లేదా 146.6 అడుగులు, **ఉత్తరం :** చెంగయ్య యొక్క ఆస్తి - 90 లింకులు లేదా 59.5 అడుగులు. ఈ హద్దుల మధ్య గల 958.30 చ॥గ॥లు లేదా 801.23 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము. అక్షాంశ రేఖాంశములు : 16.301923, 80.471911.
స్థలం : విజయవాడ — **సం/- అధీకృత అధికారి**
తేది : 05-03-2025 — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ వెంకట మారుతి కాటన్ ట్రేడర్స్, రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **1ఏ) శ్రీ గండికోట మధు సుధాకర్ రావు,** తండ్రి: చిన్న మాల్యాద్రి (ప్రొప్రయిటర్), డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **సహ ఋణగ్రహీత/హామీదారు: 2. శ్రీమతి గండికోట లక్ష్మీ నరసమ్మ,** భర్త: చిన్న మాల్యాద్రి, డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **3. శ్రీ గండికోట గోపి,** తండ్రి: చిన్న మాల్యాద్రి, డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ వెంకట మారుతి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-08-2016** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.02-01-2017** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-08-2016** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
1. ఏపి, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సంగడిగుంట ఏరియా, టి.ఎస్.నెం.525, డి.నెం.18-36-19 (పాత), డి.నెం.67-14-483 (కొత్త), 100.00 చ.గ.లలో గల ఆస్తి శ్రీమతి గండికోట లక్ష్మి నరసమ్మ, భర్త: చిన్న మాల్యాద్రి గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 218/2008, తేది: 11-01-2008) భూమికి హద్దులు: **తూర్పు:** అరంబి గారి ఆస్తి, **పడమర:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** మంత్రి వీరయ్య గారి ఆస్తి, **దక్షిణం:** అరిశెట్టి గణేశ్వరరావు & ఇతరుల కాంపౌండ్ గోడ.
2. ఏపి, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నవత ట్రాన్స్‌పోర్ట్ రోడ్డు, రామచంద్రపుర అగ్రహారం, ప్లాట్ నెం.3, డి.నెం.59/2లో 111.00 చ.గ.ల నివాస ఖాళీ ప్లాట్ శ్రీ గండికోట మధు సుధాకర్‌రావు, తండ్రి: చిన్న మాల్యాద్రి గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.439/1999, తేది: 28-01-1999). **ఆస్తికి హద్దులు: తూర్పు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ముక్కంటి నటరాజు వైడ్ ప్లాట్ నెం.24 ఆస్తి, **ఉత్తరం:** సూర్యదేవర రఘుపతిరావు గారి వైడ్ ప్లాట్ నెం.2 ఆస్తి, **దక్షిణం:** షేక్ భాషామియా గారి వైడ్ ప్లాట్ నెం.4 ఆస్తి. **3.** ఏపి, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నవత ట్రాన్స్‌పోర్ట్ రోడ్డు, రామచంద్రపుర అగ్రహారం, ప్లాట్ నెం.13, సమీప డి.నెం.20-18-89, డి.నెం.58/2లో 406.44 చ.గ.ల నివాస ఖాళీ ప్లాట్ శ్రీ గండికోట మధు సుధాకర్‌రావు, తండ్రి: చిన్న మాల్యాద్రి మరియు శ్రీ గండికోట గోపి, తండ్రి: చిన్న మాల్యాద్రి గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.13761/2004, తేది: 16-10-2004). **తూర్పు:** ప్లాట్ నెం.12, **పడమర:** ప్లాట్ నెం.14, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** రోడ్డు.
తేది: 10.03.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భౌతిక స్వాధీనత నోటీసు
ICICI Bank — **శాఖ కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	**చుండూరు రమణ మూర్తి/ చుండూరు శాలిని/ LBTEN00005378418 & LBTEN00004737722**	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం ఎ.పి., గుంటూరు జిల్లా, తెనాలి టౌన్ మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న ఆ ఇల్లు మొత్తం బేరింగ్ నం.1-24, టి.ఎస్.నం.507/3, బ్లాక్ నం.17, వార్డు నం.01, కొలత 400 చ.గ.లు. లేదా 334.44 చ.మీ.లు. మరియు హద్దులు : ఉత్తరం : 40.03 వెడల్పు రోడ్డు 8 చ.గ.లు. వెడల్పు, దక్షిణం : తుమ్మల సుబ్రమణ్యేశ్వరరావు 39-05 అ.లు. సరిహద్దు స్థలం, తూర్పు : పసుపులేటి సుబ్బారావు 80-04 అ.లు. సరిహద్దు ప్రదేశం, పడమర : మేడిశెట్టి సత్యనారాయణ 91-06 అ.లు. సరిహద్దు ప్రదేశం/ భౌతిక స్వాధీనతా తేది : 07.03.2025	11.06.2024 Rs. 1,45,83,236/-	తెనాలి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 12 మార్చి, 2025, ప్రదేశం : తెనాలి — అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారాంపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్ధన పై, బ్యాంకుపేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే** జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర. సం.	దరఖాస్తుదారు /సహ-దరఖాస్తుదారు/ హామీదారుల పేరు/ ఖాతా నెం.	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
4	1) **శ్రీ క్రాంతి ఇనంపూడి,** తండ్రి ఇనంపూడి రాంబాబు, డి.నెం.97/4, సైట్ నెం.1146, ఫ్లాట్ నెం.204, రెండవ అంతస్తు, ఎస్‌ఆర్ఎం దేవ్‌ముక్ అపార్ట్‌మెంట్లు, 9వ మెయిన్ 15వ క్రాస్, విజయా బ్యాంక్ లేఅవుట్, బిల్లేకహల్లి, బెంగళూరు, కర్నాటక-560076, ఇక్కడ కుడా: శ్రీ క్రాంతి ఇనంపూడి, తండ్రి ఇనంపూడి రాంబాబు, సెర్కో గ్లోబల్ సర్వీసెస్, డి.నెం.112, ఏఆర్‌కె టెక్ పార్క్, కృష్ణా రెడ్డి ఇండస్ట్రియల్ ఏరియా, 7వ మైల్, కుద్లుగేట్, బెంగుళూరు, కర్ణాటక -560068. **ఇక్కడ కుడా:** శ్రీ క్రాంతి ఇనంపూడి, తండ్రి ఇనంపూడి రాంబాబు, డి.నెం.11-2-33, లింగారావు బజార్, తెనూరు, జిల్లా, చెనాలిమ బజార్, జిల్లా 522202, 2) **శ్రీ ఇనంపూడి రాంబాబు,** తండ్రి లక్ష్మీ నారాయణ, డి.నెం.11-2-33, లింగారావు బజార్, చెంచు పేట, తెనాలి, గుంటూరు జిల్లా - 522202. **రుణ ఖాతా నెం: PHR006901323708** **డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2025** **ఎన్‌పిఏ తేదీ: 04-06-2021**	**05-02-2025** నాటికి చెల్లించాల్సిన బకాయిమొత్తం **రూ.27,89,382/-** (రూపాయలు ఇరవైఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ఎనభై రెండు మాత్రమే) ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం తదుపరి లెక్కించని వడ్డీతో కలిపి.	**షెడ్యూలు-ఏ: స్థిరాస్తులు:** నివాస ఫ్లాట్ ఆస్తి మొత్తం భాగం: చెంచుపేట, తెనాలి మున్సిపాలిటీలోని తెనాలి, గుంటూరు జిల్లాలోని "కె.ఎన్.ఆర్.క్యాసెల్", గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.జి1, డోర్ నెం.10-15-5, వార్డు నెం.1, బ్లాక్ నెం.1, టిఎస్ నెం.12/6, విస్తీర్ణం 1560 చ.అ.ల విస్తీర్ణంలో (ఫ్లింత్ ఏరియా 1248 చ.అ.లు, ఉమ్మడి ఏరియా 312 చ.అ.లు సహా), శ్రీ ఇనంపూడి క్రాంతి పేరున కలదు. సరిహద్దులు (డాక్యుమెంట్ నెం.1978/2015 తేదీ.25-03-2015, ఎస్‌ఆర్ఓ తెనాలి మరియు **సరిహద్దులు:** నివాస ఫ్లాట్ ఆస్తి మొత్తం భాగం: చెంచుపేట, తెనాలి మున్సిపాలిటీలోని తెనాలి, గుంటూరు జిల్లాలోని "కె.ఎన్.ఆర్.క్యాసెల్", గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.జి1, డోర్ నెం.10-15-5, వార్డు నెం.1, బ్లాక్ నెం.1, టిఎస్ నెం.12/6, విస్తీర్ణం 1560చ.అ.ల విస్తీర్ణంలో (ఫ్లింత్ ఏరియా1248 చ.అ.లు, ఉమ్మడి ఏరియా 312 చ.అ.లుసహా), శ్రీ.ఇనంపూడి క్రాంతి పేరున కలదు. సరిహద్దులు (డాక్యుమెంట్ నెం.1978/2015 తేదీ.25-03-2015, ఎస్‌ఆర్ఓ తెనాలి మరియు **దీని సరిహద్దులు: తూర్పు:** 30 అ.ల బజార్ వెడల్పు, **పడమర:** విజయసాయి అపార్ట్‌మెంట్స్ సరిహద్దు గోడ, **ఉత్తరం:** బొర్రా అవంతి, బొర్రా కార్తీక మరియు బండ్ల వెంకట్రావు సైటు, **దక్షిణం:** 30అ.ల వెడల్పు బజార్. **ఫ్లాట్ సరిహద్దు వివరాలు: తూర్పు:** మెట్లు మరియు ఉమ్మడి ఏరియా, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల లోపల 1560 చ.అ.ల విస్తీర్ణంలో ఇల్లు, అన్ని వినియోగ హక్కులు, నీటి మార్గాలు ఉన్నాయి.
5	1) **శ్రీ.అనిల్ కుమార్ గంధం, తండ్రి గంధం నారాయణరావు,** ఎంఐజి-11-93, 3వ అంతస్తు, 9వ ఫేజ్, కెపిహెచ్‌బికాలనీ, కూకట్‌పల్లి, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500072. **ఇక్కడ కుడా:** శ్రీ అనిల్ కుమార్ గంధం, తండ్రి గంధం నారాయణరావు, డోర్ నెం.26-198/20, బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం.208, మిలు రాయ్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225. **ఇక్కడ కుడా:** శ్రీ అనిల్ కుమార్ గంధం, కెరార్స బ్రాడ్‌రిడ్జ్ ఫైనాన్సిలా సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నెం.64, హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500081. 2) **శ్రీమతి గంధం ప్రసన్న, భర్త గంధం నారాయణరావు,** డోర్ నెం.26- 198/20, బాలాజీ టవర్స్, ఫ్లాట్ నం.208, మిలు రాయ్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521225 **రుణ ఖాతా సంఖ్య: PHR006902973636** **డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2025** **ఎన్‌పిఏ తేదీ: 09-08-2018**	**05-02-2025** నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ. 52,74,382/-** (రూపాయలు యాభైరెండు లక్షల నలభైఏడువేల మూడువందల ఎనభైరెండు మాత్రమే) ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం తదుపరి లెక్కించని వడ్డీతో కలిపి.	గొల్లపూడి గ్రామ పంచాయతీ, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్, కృష్ణా జిల్లాలోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతో 829చ.అ.ల ఫ్లింత్ ఏరియా, 87 చ.అ.ల ఉమ్మడి ఏరియామరియు 62 చ.అ.ల బ్యాలనీతో ఆర్ఎస్ నెం.547/4బి మరియు 517/3బి, శ్రీ బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం.208, మొదటి అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్‌తోసహా 3284 చ.గ.లు లేదా 2745.85 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలోని నివాస సైట్ యొక్క 34 చ.గ.లు లేదా 28.43 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని భాగం. **సరిహద్దులు: సైట్ కొరకు తూర్పు:** కొంత విస్తీర్ణంలో 33 అ.ల వెడల్పు రోడ్డు మరియు ఇతరుల కొంత విస్తీర్ణం, **దక్షిణం:** కుదరవల్లి రామకృష్ణ ప్రసాద్ ఆస్తి, **పడమర:** మల్లంపాటి సుబ్బయ్య మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** బైపాస్ రోడ్డు. **ఫ్లాట్ కోసం: తూర్పు:** ఇతరుల ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.207, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.209.
6	1) **అబ్దుల్ ముజీబ్ మహమ్మద్, తండ్రి హఫీజ్ మహ్మద్,** డోర్ నం.25-108, వార్డ్ నం.6, సమతా హాస్పిటల్, ఆర్‌ఆర్ పేట, కిసాన్ భవన్ ఎదురుగా, నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521201. **ఇక్కడ కుడా: అబ్దుల్ ముజీబ్ మొహమ్మద్,** తండ్రి హఫీజ్ మహమ్మద్, గ్రేస్‌ఫార్మా లిమిటెడ్, డి.నెం.1-4-63ఏ,& 63, గ్రౌండ్ మరియు 1వ అంతస్తు,ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్, నవత పక్కన, భవానీపురం, విజయవాడ- 520012. 2) **హఫీజ్ మహమ్మద్,** తండ్రి మూసా మహమ్మద్, డోర్ నెం.25-108, వార్డ్ నెం.6, సమతా హిస్పటల్, ఆర్‌ఆర్‌పేట, కిషన్ భవన్ ఎదురుగా, నూజివీడు, జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521201. **రుణ ఖాతా నెం.: PHR006902939353** **డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2025** **ఎన్‌పిఏ తేదీ: 04-07-2023**	**05-02-2025** నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ.8,83,390/-** (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభైమూడువేల మూడువందల తొంభై మాత్రమే) ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం తదుపరి లెక్కించని వడ్డీతో కలిపి.	గొల్లపూడి గ్రామ పంచాయతీ, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్, కృష్ణా జిల్లాలోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతో 829చ.అ.ల ఫ్లింత్ ఏరియా, 87 చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 62 చ.అ.ల బ్యాలనీతో ఆర్ఎస్ నెం.547/4బి మరియు 517/3బి, శ్రీ బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం.208, మొదటి అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్‌తోసహా 3284 చ.గ.లు లేదా 2745.85 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలోని నివాస సైట్ యొక్క 34 చ.గ.లు లేదా 28.43 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని భాగం. **సరిహద్దులు: సైట్ కొరకు తూర్పు:** కొంత విస్తీర్ణంలో 33 అ.ల వెడల్పు రోడ్డు మరియు ఇతరుల కొంత విస్తీర్ణం, **దక్షిణం:** కుదరవల్లి రామకృష్ణ ప్రసాద్ ఆస్తి, **పడమర:** మల్లంపాటి సుబ్బయ్య మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** బైపాస్ రోడ్డు. **ఫ్లాట్ కోసం: తూర్పు:** ఇతరుల ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.207, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.209.
ఎస్ఎల్‌బిసి సొరంగంలో ప్రమాదపుటంచున రెస్క్యూ టీం సభ్యులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. 14 కిలోమీటర్ల చివరన పైకప్పు కదులుతున్నా.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కార్మికుల ఆచూకీ కోసం రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం సొరంగంలోకి రోబోను తీసుకుని రెస్క్యూ టీం వెళ్లింది. డి-1, డి-2, డి-3 దగ్గర ఆపరేషన్ మొదలుపెట్టి డి-2 దగ్గర ఎనిమిది మీటర్ల మేర మట్టిని తీశారు. ఇక్కడ కార్మికుల ఆనవాళ్లు కనిపించినట్టు తెలుస్తోంది. అయినా టిబిఎం మిషన్ ఉండటంతో దానిని గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి ముందుకు వెళ్లాల్సి ఉంది. టిబిఎం మిషన్ మట్టిలో కూరుకపోవడంతో దానిని వెలికితీయడం కష్టంగా మారిందని అధికారులు తెలిపారు. టిబిఎం మిషన్ ముందు 15 మీటర్లు డేంజర్ జోన్‌గా అధికారులు చెబుతున్నారు. సొరంగం కింది భాగాన తవ్వుతుంటే పైభాగం నుంచి మట్టి, నీళ్లు వస్తున్నాయి. రోజుకు మూడు షిఫ్ట్‌ల్లో 110 మంది చొప్పున రెస్క్యూ టీం సభ్యులు పనిచేస్తున్నారు. 18 రోజుల నుంచి జరుగుతున్న సహాయక చర్యల్లో ఒక కార్మికుని మృతదేహం బయటపడగా.. మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది.

జమిలి ఎన్నికలపై సూచనలు, సలహాలకు వెబ్‌సైట్

న్యూఢిల్లీ : ఒక దేశం ఒక ఎన్నిక బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ త్వరలోనే ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రజల నుండి సూచనలు, సలహాలను ఆహ్వానించేందుకు వెబ్‌సైట్‌ను ప్రారంభించనుంది. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, 2024, కేంద్ర పాలిత ప్రాంతాలు (సవరణ) బిల్లు, 2024లను పరిశీలిస్తున్న సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్, బిజెపి నేత పి.పి.చౌదరి మాట్లాడుతూ, కమిటీ పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని చెప్పారు. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై తమ అభిప్రాయాలను పంచుకునేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని భావిస్తున్నామన్నారు. దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి, రాజ్యసభ సభ్యుడు రంజన్ గగోయ్, ఢిల్లీ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రాజేంద్ర మీనన్‌ల అభిప్రాయాలను కూడా ప్యానెల్ విందన్నారు. కమిటీ సభ్యులందరికీ వెబ్‌సైట్ ప్రజంటేషన్ ఇచ్చినట్లు చౌదరి చెప్పారు. 1952 నుండి 1967 వరకు దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయని, ఆ తర్వాతే ఆ సైకిల్ విచ్ఛిన్నమైందన్నారు. ఒకేసారి ఎన్నికల నిర్వహణకు 1980ల నుండి వివిధ వర్గాల నుండి డిమాండ్లు వస్తున్నాయన్నారు.

పోసాని కృష్ణ మురళికి ఊరట

- ఆదోని కేసులో బెయిల్

ప్రజాశక్తి-కర్నూలు

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, చంద్రబాబు, నారా లోకేష్‌ను దూషించారని నమోదైన కేసులో పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు ఊరట లభించింది. మంగళవారం కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. కర్నూలు జిల్లా ఆదోని త్రీటౌన్ పిఎస్‌లో జనసేన నేత రేణువర్మ ఫిర్యాదుతో 2024 నవంబర్ 14న ఆయనపై కేసు నమోదైంది. ఈనెల నాలుగున కర్నూలు జిల్లా త్రీ టౌన్ పోలీసులు కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడంతో 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన పిటిషన్‌లో సుదీర్ఘ వాదనల అనంతరం సోమవారం పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో వైసిపి లీగల్ సెల్ వేసిన బెయిల్ పిటిషన్‌ను అనుమతిస్తూ మంగళవారం బెయిల్ మంజూరు చేసింది.

జనాభా విధానంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

విషయమై ఆలోచన చేస్తామని అన్నారు. విద్యా దీవన పథకాన్ని కూడా నలుగురు పిల్లలు ఉంటే నలుగురికీ 40 వేలు ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇక పెద్ద కుటుంబాలకు కూడా రేషన్ సరుకులు వంటివి ఎక్కువగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

ఆర్థికభారం వల్లనే

నేటితరం మహిళలు కొన్ని కారణాల వల్ల పిల్లలు కనేందుకు వెనకడుగు వేస్తున్నారని ఎస్ఆర్ఎం ఛాన్సలర్ పారివేందర్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా మహిళలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా భయపడుతున్నట్లు తాను భావిస్తున్నానని వ్యాఖ్యానించారు.. అలాగే ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కూడా పెరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్‌పై ప్రభావం

జననాల రేటు తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనపైనా ప్రభావం పడుతుందని అనేక మంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరగుతుండడం, దక్షణాదిలో తగ్గుతుండడం వల్ల సీట్లపై కూడా ప్రభావం పడుతుందన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు. ప్రసవ సమయంలో ఎక్కువగా జరుగుతున్న సిజేరియన్ల వల్ల కూడా మహిళల్లో భయం పెరుగుతోందని, అందుకే ట్యూబెక్టమీకి సిద్ధమవుతున్నారని అభిప్రాయపడ్డారు. కాగా మళ్లీ జనాభా పెరిగితే ఉద్యోగాల కల్పన పెద్ద సమస్యగా మారుతుందని కొంతమంది విద్యార్థులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం విశేషం. అయితే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుందని చంద్రబాబు బదులిచ్చారు. ఎఆర్ఎం యూనివర్శిటీ ద్వారా ఏటా 50 వేల మంది విద్యార్థులను భావి తరాలకు అందించాలని, వారికి ఉద్యోగాలు కల్పించే బాధ్యతను తాను తీసుకుంటామని హామీనిచ్చారు.

లోక్‌సభ ఎన్నికల వరకే ఇండియా బ్లాక్

'ద హిందూ' ఇంటర్వ్యూలో ప్రకాశ్ కరత్



కొల్లాం : గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటం జరపాలన్న ప్రత్యేక ప్రయోజనం కోసమే 26 బిజెపియేతర పార్టీలతో కలిసి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్, ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా) రూపొందిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పారు. 2024 తర్వాత అది ఎలా వుండాలనే అంశంపై ఎవరికీ ఎలాంటి ఆలోచనలు లేవని అన్నారు. కొల్లాంలో ఆదివారం కేరళ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని హిందూకు ప్రకాష్ కరత్ ఇంటర్వ్యూ ఇచ్చారు. 'మా పార్టీ సిపిఎం ఇటువంటి తరహాలో సంస్థాగత నిర్మాణాన్ని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే విభిన్నమైన విధానాలు, సిద్ధాంతాలు, వ్యక్తిత్వాలు కలిగిన 26 పార్టీలు కలిసి కేంద్ర స్థాయిలో అటువంటి ఏకీకరణ నిర్మాణాన్ని కలిగి వుండలేవు' అని కరత్ చెప్పారు. 'సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడానికి ఆ పార్టీలు ప్రయత్నించాయి. కానీ అది సరిగా పనిచేయదని మేం చెప్పాం. కేవలం నేతలందరూ సమావేశమవుతున్నారు అంతే. కొన్ని కమిటీలను ఏర్పాటు చేశాం. కానీ వాటిల్లో ఏదీ పనిచేయడం లేదు. అఖిల భారత స్థాయిలో చర్చలు జరపడం సాధ్యం కాదు కాబట్టే ఎన్నికల అవగాహన లేదా సీట్ల సర్దుబాటు అనేది రాష్ట్రాలవారీగా వుండాలని మేం చెప్పాం. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, సిపిఎం కలిసి పనిచేయలేవు. అలాగే కేరళలో సిపిఎం, కాంగ్రెస్‌లు కలిసి పనిచేయలేవు. కాబట్టి, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే రాష్ట్రాల స్థాయిలో ఎన్నికల అవగాహన వుండాలని భావించాం. దానివల్ల మంచి ఫలితాలే వచ్చాయి. బిజెపి మెజారిటీని కోల్పోయింది. 240 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందువల్ల ఇండియా బ్లాక్ దార్శనికత లేదా దృక్పథం అనేది కేవలం లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే' అని కరత్ విశ్లేషించారు.

లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వెనుకపట్టు పట్టింది. ఎందుకంటే గ్రూపులోని పార్టీల మధ్య కలహాలే ప్రధాన కారణం. తమిళనాడు, బీహార్ వంటి కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఇండియా బ్లాక్ కంటే ముందుగానే ఈ పార్టీల మధ్య పొత్తు వుందని కరత్ చెప్పారు. 'లోక్‌సభ ఎన్నికల తర్వాత, తమకు ఒక వేదిక అవసరమా అని ఈ పార్టీలు ఆలోచించాల్సి వుంది. ఒకవేళ వుంటే దాన్ని ఎలా రూపొందించుకోవాలి అని కూడా ఆలోచించాలి. కేవలం ఎన్నికలను దృష్టిలో వుంచుకునే చేశారా? అదే గనుక అయితే ఇప్పుడు చేయాల్సిన అవసరమేమీ లేదు' అని కరత్ చెప్పారు.

కేరళలో బిజెపి పనితీరు

దాదాపు దశాబ్ద కాలంగా సిపిఎం నేతృత్వంలోని సంకీర్ణం అధికారంలో వున్న కేరళలో పార్టీ ముందున్న సవాలు రాజకీయమే గానీ సంస్థాగతం కాదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూసినట్లైతే, కేరళలో కొన్ని భాగాల్లో, కొన్ని తరగతుల్లో బిజెపి విస్తరించిందని చెప్పారు. 'లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మా సమీక్షల్లో, ఈ అంశం చాలా స్పష్టంగా బయటపడింది. అంతర్జాతీయంగా సాధారణంగా మితవాదుల వైపు మళ్ళింపు వుంది. కేరళ సమాజంలోనూ అలాగే వుంది. దాన్ని మీరు ఎలా ఎదుర్కొంటారన్నదే ప్రశ్న? ఈ రాష్ట్ర మహాసభలో తీవ్రంగా చర్చిస్తున్న పలు అంశాల్లో ఇది కూడా ఒకటి' అని కరత్ చెప్పారు. ఇటీవల మతతత్వం బాగా పెరిగిందని, మత తత్వ శక్తులు కూడా దాన్ని బాగా ఉపయోగించుకుంటున్నాయని కరత్ చెప్పారు. 'ఇది హిందువులను, ముస్లింలను, క్రైస్తవులను, ఇతరులను ప్రభావితం చేస్తోంది. భారతదేశానికి ఇది మంచిది కాదు, దీన్ని సాంస్కృతికంగా, సామాజికంగా పరిష్కరించడానికి కొన్ని మార్గాలను మేం రూపొందించాం' అని చెప్పారు.

ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు నిబంధనలు ఏకపక్షం : ప్రతిపక్షాల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ భద్రత పేరుతో విదేశీయులకు ప్రవేశాన్ని నిరాకరించడంతోపాటు విదేశీయుల బస, ప్రయాణం, తిరిగి రావడం వంటి అన్ని విషయాలపై నియంత్రణను కేంద్ర ప్రభుత్వానికి కల్పించే కొత్త 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025' లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఉన్న పాస్‌పోర్ట్ చట్టం, విదేశీయుల నమోదు చట్టం, విదేశీయుల చట్టం, ఇమ్మిగ్రేషన్ చట్టం స్థానంలో కొత్త చట్టం రానుంది. అయితే కేంద్ర హోం మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లులోని నిబంధనలు ఏకపక్షంగా ఉన్నాయని, ఉన్న హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. దేశ భద్రతకు, సమగ్రతకు ముప్పుగా భావించే విదేశీయుల ప్రవేశాన్ని, బసను నిషేధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుందని కొత్త బిల్లులోని ప్రధాన నిబంధన అని, అయితే కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని విమర్శించే విదేశీ మేధావులు, జర్నలిస్టులు, ఇతరులకు భారత్‌లో ప్రవేశం నిరాకరించే ధోరణి ఇప్పటికే ఉందని ప్రతిపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. భారతీయ-అమెరికన్ రాజకీయవేత్త కతిమసావంత్, బ్రిటిష్-భారత రచయిత నితాషా కౌల్‌లకు ప్రవేశం నిరాకరించడాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తు చేశారు. అధికారంలో ఉన్నవారు చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నారు.

కాగా, ఈ నూతన బిల్లు ప్రకారం, అత్యవసర పరిస్థితుల్లో వారెంట్ లేకుండా ఇమ్మిగ్రేషన్ అధికారులు విదేశీయులను అరెస్టు చేయవచ్చు. విదేశీయుల ప్రయాణాన్ని పరిమితం చేయడానికి, రక్షిత ప్రాంతాలలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి సంబంధిత అధికారులకు అధికారం ఉంటుంది. దర్యాప్తులో భాగంగా లేదా దర్యాప్తు సంస్థల అవసరాలకు అనుగుణంగా విదేశీయుల తిరుగు ప్రయాణాన్ని కూడా నిలిపివేయవచ్చు. విదేశీ పౌరులను అనుమతించే విద్యా, ఆరోగ్య సంస్థలు, ప్రైవేట్ నివాసాల యజమానులు వివరాలను అధికారులకు నివేదించాలనే నిబంధన కూడా ఉంది. నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు విధించేలా కూడా బిల్లులో నిబంధనలు ఉన్నాయి. ఆమోదించబడిన వీసా లేదా పాస్‌పోర్ట్ లేని వారికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. నకిలీ పత్రాలు సమర్పించిన వారికి రెండు నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, వీసా గడువు ముగిసిన తర్వాత దేశంలో ఉండే వారికి మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 మధ్య 9,840,321 మంది విదేశీయులు దేశాన్ని సందర్శించారు.

ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

- పార్లమెంట్ సమావేశాలు వదిలి.. విదేశీ టూర్లా.. : ప్రతిపక్షాలు

పోర్ట్‌లూయిస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్"ను మోడీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోడీ ఘనత సాధించారు.

మారిషస్ పర్యటనలో ఉన్న మోడీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు.

పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పదేండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హెూలీకి పది రోజులే ఉంది. ఈ సారి హెూలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం" అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

మంగళవారం ఉదయం మారిషస్ చేరుకున్న ప్రధాని మోడి అక్కడి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

కాగా, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రధాని విదేశీ పర్యటనలకు వెళ్లడమేంటని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి.

టెస్లా సేవలో ట్రంప్

- మస్క్ పట్ల ప్రజా నిరసనలపై ఆగ్రహం
- టెస్లా కారు కొంటానని ప్రకటన
- భారీగా పతనమైన టెస్లా షేర్ల ధరలు

వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్)కి నేతృత్వం వహిస్తున్న ఎలన్ మస్క్‌పై అమెరికాలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మస్క్‌కు ట్రంప్ మద్దతు ప్రకటించారు. మస్క్ నిజమైన గొప్ప అమెరికన్ అంటూ కొనియాడారు. బుధవారం ఉదయమే టెస్లా కారు కొనుగోలు చేస్తానని ప్రకటించారు. 'రిపబ్లికన్లు, కన్సర్వేటివ్‌లు, ఘనమైన అమెరికన్లు...అందరికీ నేను చెప్పేదేమంటే మన దేశానికి సాయపడేందుకు ఎలన్ మస్క్ ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన అద్భుతమైన పని చేస్తున్నారు. అయితే రాడికల్ వామపక్ష పిచ్చివాళ్లు తరచుగా చేస్తున్నట్లుగానే ఇప్పుడు కూడా కుమ్మక్కై, ప్రపంచంలో అతి గొప్ప కార్ల తయారీ సంస్థల్లో ఒకరైన టెస్లాను చట్ట విరుద్ధంగా బహిష్కరించారు. అది ఎలన్ సంస్థ. ఎలన్‌పై దాడి చేసి ఆయనకు నష్టం కలిగించేందు కు వారు ఈ చర్యకు పూనుకున్నారు' అని ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.

గత సంవత్సరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో కూడా తనను దెబ్బ తీసేందుకు వారు ఇలాగే ప్రయత్నించారని ట్రంప్ ఆరోపించారు. కానీ అది ఫలించిందా అని ఎద్దేవా చేశారు. ఎలన్ మస్క్ పట్ల విశ్వాసం వ్యక్తపరచేందుకు, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు కొత్త టెస్లా కారును కొనుగోలు చేయబోతున్నట్లు తెలిపారు. దేశానికి ఎంతో సేవ చేస్తున్న మస్క్ ఇలాంటి పరిణామాలను ఎందుకు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేక్ అమెరికా గ్రేట్ అమెరికా'కు సాయపడేందుకు తన అమోఘమైన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్న మస్క్‌ను ఎందుకు శిక్షించాలని ఆక్రోశించారు. కాగా ట్రంప్ ప్రకటనకు ఎలన్ మస్క్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏం జరుగుతోంది?

ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ నిర్వహిస్తున్న పాత్రను వ్యతిరేకిస్తున్న అమెరికన్లు టెస్లాపై పెద్ద ఎత్తునఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని వివిధ టెస్లా కేంద్రాలు, వాహనాలపై దాడులు జరుగుతున్నాయి. నిరసనకారులు టెస్లా కేంద్రాల వద్ద శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మస్క్ నేతృత్వంలోని డోజ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బడ్జెట్లలో కోత విధించడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వారంతా ప్లకార్డులు చేబూని 'ఇక మస్క్ ఇంటికి పోవాలి' అని నినాదాలు చేస్తున్నారు. ఇదిలావుండగా టెస్లా షేర్ల విలువ ఒక్క సోమవారం నాడే 15 శాతం పతనమైంది. గత కొన్ని సంవత్సరాల కాలంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అమెరికాను మాంద్యం ముంచెత్తబోతోందన్న వదంతులు కూడా ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సుంకాల విధానం మార్కెట్‌ను కుదిపేస్తోంది. 2020 తర్వాత టెస్లా షేర్ల ధరలు భారీగా పడిపోయాయి. గత సంవత్సరం డిసెంబర్ 17న ఈ సంస్థ షేర్లు రికార్డు స్థాయిలో 479 డాలర్ల వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇప్పుడు ఆ విలువ సగానికి సగం పడిపోయింది.

బహుళ ధృవ ప్రపంచానికి కృషి చేయాలి

- ఎన్నికల్లో అవకతవకలు జరగకపోతే గెలుస్తాం
- సిపిఎం ప్రతినిధుల బృందాన్ని కలిసిన రష్యా ఎంపిల బృందం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బహుళ ధృవ ప్రపంచానికి. కృషి చేయాల్సి ఉందని రష్యా కమ్యూనిస్టు పార్టీ ఎంపిలతో సిపిఎం నేతలు పేర్కొన్నారు. మంగళవారం నాడిక్కడ సిపిఎం కేంద్ర కార్యాలయం (ఎకె గోపాలన్ భవన్) వద్ద సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్‌తో రష్యాలోని మాస్కో పార్లమెంట్ సభ్యులు నికోలే జి. జుబ్రిలిన్, టిమోఖోవ్ సెర్గీ కాన్స్టాన్టినోవిచ్ సమావేశం అయ్యారు. అనంతరం సిపిఎం ఎంపిలు రాధాకృష్ణన్, అమ్రారామ్, బికాష్ రంజన్ భట్టాచార్య, సచ్చితానందం, వి. శివదాసన్, ఎఎ రహీమ్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్‌తో కూడిన బృందంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రష్యా ఎంపిలు అక్కడి రాజకీయ పరిస్థితులను వివరించారు. కమ్యూనిస్టు పార్టీకి 20 శాతం ఓట్లు వచ్చాయని, ఎన్నికల్లో అవకతవకలు జరగకపోతే గెలిచేవాళ్లమని అన్నారు. ఎన్నికల్లో జరిగిన అవకతవకల వల్లే కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం వెల్లడికావటం లేదని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఓటింగ్ వంటి పద్ధతుల్లో ఎన్నికలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ పద్ధతుల్లో ఓటింగ్ నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నామని అన్నారు.

సోవియట్ యూనియన్ కాలం నాటి ఉచిత విద్యా, వైద్యం, ఇల్లు సంక్షేమ పథకాలను కాపాడేందుకు కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నాలు చేసినప్పటికీ, కమ్యూనిస్టుల పోరాటంతో విద్యా, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామని తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీలో 30-34 ఏళ్ల యువకులు పెద్ద సంఖ్యలో కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

రష్యా కమ్యూనిస్టు నేతలకు సిపిఎం నేతలు దేశంలోని పరిస్థితులను వివరించారు. అలాగే ఎప్పటి నుంచో రష్యాన్ కమ్యూనిస్టు పార్టీ, సిపిఎం మధ్య ఉన్న సత్సంబంధాలను కొనసాగించాలన్నారు. ఇండియా, రష్యా దేశాల మధ్య ఎప్పటి నుంచో మంచి సంబంధాలు ఉన్నాయని, అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. అందుకే బ్రిక్స్, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ)లను పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

జెడ్డాలో అమెరికా, ఉక్రెయిన్ చర్చలు ప్రారంభం

జెడ్డా : అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య ఉన్నత స్థాయి చర్చలు మంగళవారం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో ప్రారంభమయ్యాయి. రెడ్‌సీ ఓడరేవు నగరమైన జెడ్డాలో విలాసవంతమైన హెూటల్‌లో సమావేశం ప్రారంభం కాగానే అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో జర్నలిస్టులను చూసి చిరునవ్వు నవ్వగా, ఉక్రెయిన్ అధికారులు మాత్రం ముఖాల్లో ఎలాంటి భావ ప్రకటన లేకుండా కూర్చున్నారు. గత నెల 28న ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య అసాధారణ రీతిలో వాదన జరిగిన నేపథ్యంలో కొత్త దౌత్యానికి నాంది ప్రస్తావనగా ఈ చర్చలు జరుగుతున్నాయి. నల్ల సముద్రంలో నౌకల రాకపోకలకు వీలుగా కాల్పుల విరమణ, ఖైదీల విడుదల, ఉక్రెయిన్‌లో పౌరుల స్థావ రాలపై జరుగుతున్న దీర్ఘశ్రేణి క్షిపణుల దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తాము కోరనున్నట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. కాగా ఎలాంటి రాయి తీలను ఇస్తున్నట్లు క్రెమ్లిన్ బహిరంగంగా ప్రకటించలేదు. నాటోలో చేరాలన్న ఆలోచనలను ఉక్రెయిన్ విడనాడి తేతనే తాము దాడులు విరమిస్తామని రష్యా తేల్చి చెప్పింది. రష్యా ఆక్రమించిన ప్రాంతాలన్నీ రష్యన్ ప్రాం తాలుగా గుర్తించాలని కూడా డిమాండ్ చేస్తోంది. తాము ప్రత్యేకంగా ఎలాంటి ప్రతిపాదనలతో ఇక్కడకు రాలేదని మార్క్ రూబియో చెప్పారు. ఉక్రెయిన్ ఏం చెబుతుందో వినాలనే వచ్చామన్నారు. ఏం చర్యలు చేపట్టడానికి వారు సుముఖంగా వున్నారో తెలియాలని అన్నారు.

కేంద్ర సాంస్కృతిక శాఖలో భర్తీకి నోచని 42 శాతం పోస్టులు

న్యూఢిల్లీ : కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతోంది. దేశవ్యాప్తంగా మ్యూజియంలు, లైబ్రరీలు, అనుబంధ సంస్థలు సహా 42 సబార్డినేట్ కార్యాలయాలను పర్యవేక్షిస్తున్న ఈ మంత్రిత్వ శాఖ తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. ఈ శాఖలోని 42 శాతం పోస్టులు నేటికీ భర్తీ కాలేదు. మంత్రిత్వ శాఖకు మొత్తం 280 పోస్టులు మంజూరు కాగా వీటిలో 79 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. సాంస్కృతిక శాఖకు అనుబంధంగా ఉండే ఏజెన్సీలలో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) కీలకమైనది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న 3,698 వారసత్వ కట్టడాలను పరిరక్షించాల్సి ఉంది. ఈ ఏజెన్సీ కూడా సిబ్బంది కొరతతో కూనారిల్లుతోంది. ఈ నెల 10వ తేదీ నాటికి ఏఎస్ఐలోని 45 శాతం పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దేశ రాజధానిలో ఉన్న నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ (ఎన్‌జీఎంఏ)లో 82, నేషనల్ మ్యూజియంలో 103 పోస్టులు భర్తీకి నోచుకోలేదు. మంత్రిత్వ శాఖ పరిధిలో దేశంలోని 42 సబార్డినేట్ కార్యాలయాలు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, అనుబంధ సంస్థల్లో మొత్తం 15,276 పోస్టులు ఉండగా వాటిలో 6,516 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తీవ్రంగా ఉన్న సిబ్బంది కొరతను మజ్లిస్ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లోక్‌సభలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఏఎస్ఐలో ఖాళీలను ఆయన ఎత్తిచూపుతూ అరకొర సిబ్బందితో స్మారక చిహ్నాలను పరిరక్షిస్తామని ఎలా హామీ ఇవ్వగలుగుతున్నారని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పందిస్తూ ఖాళీల సమాచారాన్ని యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ దృష్టికి తీసికెళ్లామని, వాటిపై పరిశీలన జరుగుతోందని తెలిపారు. ఖాళీల భర్తీకి త్వరలోనే నియామకాలు చేపడతామని చెప్పారు. హిందూత్వ సిద్ధాంతాన్ని ఏఎస్ఐ అమలు చేస్తోందంటూ వస్తున్న ఆరోపణలను షెకావత్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత పది సంవత్సరాల ఎనిమిది నెలలుగా మోడీ ప్రభుత్వం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ (అందరి మద్దతుతో అందరి అభివృద్ధి) అనేతత్వంతో పనిచేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.

రెండో దశ టెలిమెట్రీ కేంద్రాలకు రూ.ఏడు కోట్లు ఇవ్వండి

- సాగునీటి శాఖకు కెఆర్ఎంబి లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నీటి పంపకాల కోసం టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేసేందుకు రూ.ఏడు కోట్లు ఇవ్వాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) తెలుగు రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కెఆర్ఎంబి సభ్యులు డాక్టర్ ఆర్ఎన్ శంకువా మంగళవారం రెండు రాష్ట్రాల సాగునీటి శాఖ కార్యదర్శులకు లేఖ రాశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆమోదించిన నేపథ్యంలో నిధులు వెంటనే కేటాయించాలని కోరింది. 19వ కెఆర్ఎంబి భేటీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్ తన వాటా నిధులు ఇవ్వకపోతే, తామే మొత్తం వ్యయాన్ని సమకూరుస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం కెఆర్ఎంబికి చెప్పిన సంగతి తెలిసిందే.

27న పోలవరం ప్రాజెక్టు అథారిటీ భేటీ

పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) సమావేశం ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనుంది. ఈమేరకు పిపిఎ సభ్యకార్యదర్శి ఎం. రఘురామ్ మంగళవారం లేఖ రాశారు. ఈ మేరకు ఎపి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చారు. రెండు రాష్ట్రాల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ అంతరాష్ట్ర సమస్యలను పిపిఎ దృష్టికి తీసుకేళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

'అన్నదాతా...సుఖీభవ' ఒకేసారి ఇవ్వలేం...!

(మొదటి పేజీ తరువాయి)

కల్పించామన్నారు. వైసిపి హయంలో ఆత్మహత్యలు తగ్గాయని నీతి ఆయోగ్ చెప్పిందన్నారు.తాము వివిధ పథకాల ద్వారా రైతులను ఆదుకున్నామని కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులు ఏ విధంగా ఆదుకోలేదన్నారు. ధరలేక మిర్చి, వరి, పత్తి రైతులు నష్టపోయారని తెలిపారు. 2019లో టిడిపి ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ము రూ.1,180 కోట్లు తాము చెల్లించామని తెలిపారు. అలాగే 2019 నుంచి 2024 వరకు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద తాము రూ.3,240 కోట్లు చెల్లించామని కానీ టిడిపి ఎప్పుడు ఇంత సొమ్ము రైతులకు ఇవ్వలేదన్నారు. ఈ సందర్భంగా బొత్సకు, అచ్చెన్నాయడుకి వాగ్వావాదం జరిగింది. తాము రుణమాఫికి బాండ్లు ఇస్తే వైసిపి ప్రభుత్వం చెల్లించలేదని గుర్తు చేశారు. 2016లో బాండ్లు ఇచ్చారని, 2019 వరకు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉందని బొత్సా, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బాండ్ల కాపీలను సభలో ప్రదర్శించి ఎద్దేవా చేశారు. ఎవరైనా ఎన్నికలకు ముందు బాండ్లు ఇస్తే తదుపరి ప్రభుత్వం చెల్లించడం అనవాయితీ అని మూడేళ్ల పాటు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసి తరువాత తమను చెల్లించమనడం తగదని బొత్సా అన్నారు. రైతులకు మేలు చేసే నిర్ధిష్టమైన విధానం కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. బొత్సా ఆరోపణలపై స్పందించిన మంత్రి. వైసిపి హయంలో రైతు భరోసా కింద రూ.7500 ఇచ్చి వ్యవసాయ పరంగా మిగతా అన్ని పథకాలను నిర్వీర్యం చేశారని, దీని వల్ల క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ నిర్వీర్యమై పోయిందన్నారు. కేంద్రం ఇచ్చే 17 వ్యవసాయ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా వీటిని కూడా నిరుపయోగం చేసి కేంద్ర ప్రభుత్వ నిధులను దారిమళ్లించారని తెలిపారు. ఉద్యాన రైతులకు స్ప్రింక్లర్లు, స్ప్రేయర్ల సరఫరా నిలిపివేశారని, భూ సార పరీక్షలు జరపలేదని, వర్షపాతం నమోదుకు రెయిన్‌గేజ్ మీటర్లను పెట్టలేదని, ఆర్‌బికేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అలాగే , రేషన్ కార్డులపై ఇస్తున్న బియ్యం ప్రజలు తినడంలేదని, సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజనంలో ఈ బియ్యం వాడితే విద్యార్థులు తినడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అందువల్ల తాము సన్నరకాల ధాన్యం ఉత్పత్తికి శాస్త్రవేత్తలు, మిల్లర్లు, వ్యవసాయ నిపుణులతో చర్చిస్తున్నామని వచ్చే సీజన్ నుంచి వంగడాల మార్పుతో సేద్యం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. ఇంకా ఈచర్చలో పులివెందులలో జూదం ఆడి నష్టపోయిన వైసిపి కార్యకర్తలు చనిపోతే వారిని రైతు ఆత్మహత్యలుగా చిత్రీకరించి సొమ్ము ఇచ్చారని టిడిపి సభ్యులు రాంగోపాల్‌రెడ్డి చేసిన ఆరోపణపై వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ చేస్తే తాను నిరూపిస్తానని గోపాలరెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, పర్చూరి అశోక్‌బాబు, మర్రిరాజశేఖర్, కెఎస్ లక్ష్మణరావు, తదితరులు మాట్లాడారు.

ధర్మేంద్రపై ఆగ్రహజ్వాలలు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించాలని పట్టుబట్టారు. ఆ వెంటనే స్పందించిన ఖర్గే.. తాను ఆ పదజాలాన్ని వాడినందుకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. అయితే, అవి చైర్‌ను ఉద్దేశించి చేయలేదని, ప్రభుత్వ విధానాల గురించి అలా మాట్లాడానని స్పష్టత ఇచ్చారు.

కేంద్ర మంత్రిపై ప్రివిలెజ్ మోషన్

తమిళనాడు ఎంపీలు అనాగరికులంటూ ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించడంపై లోక్‌సభలోనూ రెండో రోజు తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన చేసిన వ్యాఖ్యలు అధికార దురహంకారంతో చేసినవిగా డిఎంకె ఎంపి కనిమొళి ఆగ్రహం వ్యక్తం చేవారు. తమిళ సమాజానికి భేషరతుగా ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఆయన తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొంటూ ఆయనపై సభ హక్కుల ఉల్లంఘన తీర్మానం (ప్రివిలెజ్ మోషన్) ప్రవేశపెట్టారు. తమిళులు అనాగరికులు అంటూ ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాల్సిందిగా డిఎంకెతో పాటు ఎనిమిది కోట్ల తమిళుల పక్షాన డిమాండ్ చేస్తున్నానని కనిమొళి అన్నారు. పిఎం శ్రీ పథకం విషయంలో తమిళనాడు ప్రభుత్వం ఎంఒయుపై సంతకాలకు అంగీకరించి, ఆపై వెనక్కి తగ్గిందని ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యల్లో ఏమాత్రం వాస్తవం లేదని ఆమె అన్నారు. ఈ ప్రకటన పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేదేనని, ఇది కూడా సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. కనిమొళి ఇచ్చిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా పరిశీలించనున్నారు. ఒకవేళ స్పీకర్ గనుక ఆ తీర్మానాన్ని అంగీకరిస్తే దర్యాప్తునకు ఆదేశిస్తారు. అందులో ఉల్లంఘన జరిగినట్లు తేలితే క్రమశిక్షణా ఉల్లంఘన కింద ధర్మేంద్ర ప్రధాన్‌పై చర్యలు తీసుకోవాల్సివుంటుంది.

విఒఎలకు గుదిబండలా కాలపరిమితి సర్క్యులర్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ భద్రతకు ఏమాత్రం ముప్పు వాటిల్లినా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను సవరిస్తూ ఉద్యోగ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు రూ.178 చొప్పున నెలకు రూ.4,800 వేతనాలతో కార్మికులు ఎలా బతకాలో మోడీ, చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయా రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు అభివృద్ధి గురించి మాట్లాడటం శోచనీయమని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ.. తొమ్మిది మాసాల వ్యవధిలో విఒఎలతోపాటు ఆయా రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు వేతనాలు ఇవ్వాలంటే ఖజానా ఖాళీ అయిందని చెప్తున్న ప్రభుత్వం కాంట్రాక్టర్ల జేబులు నింపే పనిలో నిమగ్నమైందని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి తిరుపతయ్య, రాష్ట్ర నాయకులు నిర్మలమ్మ, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకులు ఎ కమల పాల్గొన్నారు.

మీకోసం

రెండు లేదా మూడు వెల్లుల్లి రెమ్మలు చిదిమి ఒక స్పూన్ తేనెతో కలిపి తీసుకుంటే నులి పురుగుల సమస్య తగ్గుతుంది.

జీవన సౌరభం

జీవితంలో ప్రతిరోజూ నిన్నటి కన్నా ఎక్కువ విషయాలు నేర్చుకుంటూ ఉండాలి.

జాగృతి

బాలల్లారా
భావి భారత పౌరుల్లారా
రండోయ్ రారండోయ్..
ఉషోదయపు ఉషస్సులై
పరుగు పరుగున రారండోయ్..

చాచా హృదయ సీమనేలిన
గులాబీల్లారా
కలాం కలలుగన్న
ఆశాజ్యోతుల్లారా
రండోయ్ రారండోయ్..
ఉషోదయపు ఉషస్సులై
పరుగు పరుగున రారండోయ్..

కులమతాల కోటగోడలు
పగులగొట్టి
మనమంతా ఒకటని
కోటి గొంతుకలతో నినదించగా
రండోయ్ రారండోయ్..

పేరుకున్న పేదరికపు
పునాదులు పెకిలించి
సమసమాజ స్థాపనే ధ్యేయంగా
పదునెక్కిన ఆలోచనలతో
రండోయ్ రారండోయ్..

– కాసర లక్ష్మీ సరోజా రెడ్డి,
జంగారెడ్డిగూడెం.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

బి.అంకిత,
4వ తరగతి,
ఎంపిపి స్కూల్,
చిరుమందడ్డి,
అన్నరి మండలం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సాక్ష్యాలున్నా స్పందించని నీతిమాలిన వ్యవస్థ ఇది ...

అంకితా, మమ్ము క్షమించు..!

ఇది భారతదేశం.. ఇక్కడ రాళ్లు, రప్పలు.. చెట్లు, చేమలు.. నీళ్లు, నిప్పలకు ప్రతిరూపాలుగా మహిళలను కొలుస్తారు. మొక్కులు చెల్లిస్తారు. అయితే ఈ గౌరవ మర్యాదలు ప్రాణం లేని ప్రతిమలకే అందుతాయి. ప్రాణాలున్న మహిళలకు కాదు. ఎందుకంటే అనాదిగా ఈ దేశంలో అన్యాయానికి గురైన మహిళలను చట్టం, న్యాయం అక్కున చేర్చుకోవు. మూడేళ్ల క్రితం డెహ్రాడూన్‌లో హోటల్ రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్న 18 ఏళ్ల అంకిత భండారి అనే యువతిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేశారు. ఉత్తరాఖండ్ బిజెపి మంత్రి కొడుకు ఆ హోటల్‌ని నిర్వహిస్తున్నాడు. అతనే ఇందులో ప్రధాన దోషి. నిందితులు కళ్ల ముందే ఉన్నారు. అయినా వారు నేరస్తులుగా పరిగణించలేదు. సాక్ష్యాలను గల్లంతు చేశారు. నిందితులను రక్షిస్తూ, పోలీసులు, అధికారులు, పాలకులు అంతా కుమ్మక్కై ఆమెకి అన్యాయం చేశారు. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఆమె హత్య కేసును సిబిఐకి అప్పగించమన్న అభ్యర్థనను తోసిపుచ్చింది.

సుప్రీంకోర్టు తాజా తీర్పుపై తీవ్రంగా కలత చెందిన సీనియర్ అడ్వకేట్ కోలిన్ గోన్సల్వ్స్, చనిపోయిన అంకితకి బహిరంగ క్షమాపణ లేఖ రాశారు. భావోద్వేగభరితమైన ఆ లేఖ ఇప్పుడు ప్రసార మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ లేఖలో ఇలా ఉంది.

'అంకితా, క్షమించు,

నన్ను క్షమించు, నీ హత్యపై సిబిఐ దర్యాప్తు కోరుతూ వేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మేము ఇంతవరకు ప్రధాన నిందితుణ్ణి పట్టుకోలేకపోయాం.

నన్ను క్షమించు అశుతోష్, నువ్వొక నిర్భయ జర్నలిస్టువి. ఈ కేసును కోర్టులో వేసినందుకు

మీరు బలిపశువు అయ్యారు. మీపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. మీ భార్యని బదిలీ చేసి మీకు దూరం చేశారు.

నన్ను క్షమించండి సోనీ దేవి (అంకిత తల్లి).. హోటల్‌లో పనిచేస్తున్న అంకిత ప్రత్యేక సేవలు కోరిన వ్యక్తిని ప్రతిఘటించడమే ఆమె హత్యకి దారితీసింది. ఏ నేరం చేసినా తప్పించుకోవచ్చు అనేంతగా రాజకీయ నాయకుల ముందు పోలీసులు సాగిలపడినందుకు నేను చింతిస్తున్నాను. (ఈ కేసులో మొదటి నుండి ఇప్పటి వరకు జరిగిన సంఘటనలన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయి. అయినా అవన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. దీనిపై ఆవేదన చెందుతూ కోలిన్ ఇలా రాశారు)

మొదటిది.. అంకిత, ఆమె స్నేహితుడు పుష్పదీప్ మధ్య వాట్సాప్ చాట్. అందులో ఆమె ఒక విఐపి తమ హోటల్‌కి అతిధిగా వచ్చారని, అతను, తనని ప్రత్యేక సేవలు కోరాడని ఫిర్యాదు చేసింది. ఉత్తరాఖండ్ పోలీసులు ఆ చాటింగ్‌ని చార్జ్‌షీట్ నుంచి తొలగించారు. ఆ చాట్‌లో ఆమె తనకు భయంగా ఉందని, వెంటనే వచ్చి తనని తీసుకెళ్లమని కోరింది.

రెండవది.. పుష్పదీప్‌కి, విఐపి సహచరుడికి మధ్య స్విమ్మింగ్‌పూల్ దగ్గర జరిగిన వాగ్వివాదం. ఆ దృశ్యాలను సీసీటివి ఫుటేజ్‌లో చూసిన పుష్పదీప్, ఆ సహచరుడిని గుర్తించాడు. అయితే ఆ వివరాలు పోలీసులు చార్జిషీట్‌లో నమోదు చేయలేదు.

మూడవది.. ఆ సహచరుడు తన బ్యాగులో నగదు, ఆయుధాలను కలిగిఉన్నాడు. అయినప్పటికీ పోలీసులు అతడిని నిందితుడిగా గుర్తించలేదు. ప్రశ్నించలేదు.

నాల్గవది.. అంకితని హత్య చేసేముందు, బలవంతంగా ఆమెని బయటకి తీసుకెళ్లారు. అప్పుడు ఆమె గదిలో బిగ్గరగా ఏడ్చింది. ఆ ఘటనకి ప్రత్యక్షసాక్షి ఇచ్చిన వాంగ్మూలాన్ని కూడా చార్జ్‌షీట్‌లో పేర్కొనలేదు.

ఐదవది.. అంకిత బస చేసిన గదిలోని లాబోరేటరీ ఫోరెన్సిక్ నివేదికను కూడా జోడించలేదు.

ఆరవది.. స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంకిత బస చేసిన గదిని బుల్డోజరుతో నాశనం చేసినా నేరంగా పరిగణించలేదు.

ఏడవది.. విఐపితో సంభాషణలు జరిపిన హోటల్ సిబ్బంది మొబైల్ ఫోన్లని ఇంతవరకు స్వాధీనం చేసుకోలేదు.

ఎనిమిదవది.. విఐపి, అతని పరివారం గుర్తింపును స్పష్టంగా చూపించే సిసిటీవీ ఫుటేజ్‌ని కెమెరాలు పనిచేయడం లేదన్న సాకుతో ఇంతవరకు అందించలేదు.

తొమ్మిదవది.. హత్యకి ముందు అంకిత పరధ్యానంగా ఉందని చెప్పిన సాక్షులను సరిగ్గా విచారించలేదు.

పదవది.. కాల్ రికార్డ్‌ని పరిశీలించామని, అనుమానాస్పదమైన కాల్ రికార్డులు, మెసేజ్‌లు ఏమీ లేవని ఉత్తరాఖండ్ పోలీసులు కేసును పక్కదారి పట్టించారు. హత్యకు గురైన అంకిత కాల్ రికార్డులు మాత్రమే పరిశోధించి, హోటల్ సిబ్బంది కాల్ రికార్డులను ఉద్దేశపూర్వకంగా విస్మరించారు.

చివరికి.. నిందితుల్లో ఒకరితో కలిసి అంకిత బైక్‌పై ప్రయాణిస్తున్న వీడియోను ప్రాసిక్యూషన్ తప్పుగా ప్రస్తావించింది. అయితే తనపై జరిగిన అమానుషానికి షాక్‌కి గురైన అంకిత చేష్టలుడిగిన దానిలా అలా కూర్చొంది. బైక్‌పై వెళ్లిన కొద్దిసేపటికే అంకితని హత్య చేసి కాల్వలో పడేశారు. అయితే అంతకు కొద్ది క్షణాల ముందు అంకిత తనకి ఫోన్ చేసిందని, తన చుట్టూ కొంతమంది వ్యక్తులు గుమిగూడారని, చాలా భయంగా వుందని, తనను మాట్లాడనివ్వడం లేదని ఆమె చెప్పిందని పుష్పదీప్ కోర్టులో సాక్ష్యం చెప్పారు.

తాజాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హోటల్ ఉద్యోగి పుల్‌కిత్ ఆర్యా తమని నార్కో ఎనాలసిస్‌కి అనుమతించమని కోర్టుని అభ్యర్థించాడు. అయితే ట్రయల్ కోర్టు ఆ పిటిషన్ను తిరస్కరించింది. ఆరోపణలకు గురైన వాళ్లు తమంతట తాము ఇవ్వదలిచిన ఆ సాక్ష్యం, నిందితుడిని, అతని గుర్తింపును బహిరంగపరిచేది.

ఈ కేసులో విఐపి గుర్తింపును పోలీసులు కప్పిపుచ్చారు. సిబిఐ విచారణ చేపడితే ఈ తెర తొలగుతుంది. అతను ఉన్నతస్థాయి రాజకీయ నాయకుడని, తన పార్టీ సభ్యులతో తరచూ హోటల్‌కి వెళ్లేవాడని అంకిత తల్లి ఫిర్యాదులో పేర్కొంది. దాని ఆధారంగానైనా సీసీటీవీ ఫుటేజ్ లేదా సిబ్బంది మొబైల్ ఫోన్ల ద్వారానైనా ఆధారాలు సేకరించవచ్చు. నిందితుడిని గుర్తించవచ్చు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అందుకే, అంకితా.. క్షమించు! ఇది భారతదేశం.. ఇక్కడ సామాన్య మహిళల జీవితాలకు లెక్క లేదు. గొప్పవాళ్లు, ధనవంతులు మళ్లీ మళ్లీ తప్పించుకుంటారు.

– కొలిన్ గోన్సాల్వ్స్,
సీనియర్ న్యాయవాది,
సుప్రీంకోర్టు.



పోరుబాటలో కాటికాపరులు

- వృత్తిగా గుర్తించాలి
- నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలి
- ధర్నాలో వక్తలు

కాటికాపరుల ధర్నాలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాటికాపరుల వృత్తిని గుర్తించాలని, ఇప్పటికైనా నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాటికాపరులు మంగళవారం నాడు విజయవాడకు తరలివచ్చారు. విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి నల్ల చొక్కాలు, తెల్ల పంచలు, ఎర్ర కండువా ధరించి ధర్నా చౌక్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం ధర్నా చౌక్‌లో డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహించారు. శ్మశానంలో గుంతలు తీసి, పూడ్చే, కాల్చే కాటికాపరుల సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాకు ఎన్‌జికెఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.జి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఉన్నాడో లేడో తెలియని దేవుడి కోసం గుళ్లలో పూజలు చేసే పూజారులకు, మసీదుల్లోని మౌలాకు, చర్చిల్లోని పాస్టర్‌కు గౌరవ వేతనం అందిస్తున్న ప్రభుత్వాలు తరతరాలుగా ఎవరు చనిపోయినా శ్మశానంలో గుంతలు తీసి పూడుస్తూ, కర్రలు పేర్చి కాల్చే వృత్తిదారులకు ఎలాంటి భృతిని కల్పించకపోవడం పాలకుల దుర్మార్గానికి నిదర్శనమన్నారు. మూగబోయిన మీ గొంతుకను శాసన మండలిలో తాను వినిపిస్తానని, అయితే సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ పోరుబాటను కొనసాగించాలని సూచించారు. కాటికాపులు వేసుకున్న నలుపు చొక్కా నిరసనకు నిదర్శమని, ఎర్ర కండువా విప్లవానికి సంకేతమని, చేతి కర్రే ఆయుధంగా ప్రభుత్వానికి హెచ్చరికను తెలియజేయాలని కోరారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ... సమస్త వృత్తులను గుర్తించి సహకారం అందిస్తున్న పాలకులకు, ఎవరు సచ్చినా భుజానెత్తుకుని మోసి, గుంతలు తీసి పూడుస్తూన్న, కర్రలు పేర్చి కాలుస్తున్న కాటికాపరుల వృత్తి ఎందుకు గుర్తుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా ఒక ప్రధాన వృత్తిని వృత్తిగా గుర్తించాలని ఆందోళన చేయాల్సి రావడం దారుణమన్నారు. ఎన్‌జికెఎస్ రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్‌బాబు మాట్లాడుతూ... ఎవరు చనిపోయినా గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించే వీరికి మాత్రం అవమానాలు, చీత్కారాలు మిగిలాయన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనైనా ప్రత్యేకంగా చర్చించి కాటికాపరులుగా పని చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి, నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని కోరారు. ఉపాధి వయస్సు నిండిన వారందరికీ రూ.8 వేలు పెన్షన్ ఇవ్వాలని, వృత్తి పరికరాలైన గడ్డపార, రెండు చలికలు, రెండు గంపలు, గ్లౌజు, బూట్లు, డ్రస్సు, టార్చ్‌లైట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి డికెవిఎస్ రాష్ట్ర కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ... శ్మశానాలకు ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు కబ్జాకు గురికాకుండా కాపాడాలన్నారు. వృత్తిలో భాగంగా వ్యాధుల పాలయ్యే కాటికాపరులకు ప్రమాద, ఆరోగ్యబీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, ఎస్‌సి, ఎస్టి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బందెల కిరణ్ రాజు, జైభీమ్ యాక్టివిస్ట్ చింతా వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు సహాయ కార్యదర్శులు నటరాజ్, కె.రంగమ్మ, నాయకులు రమణ, కాటికాపర్ల సంఘం జిల్లా నాయకులు యోగానంద్, జయమ్మ, కరుణాకర్, హుస్సేనమ్మ ప్రసంగించారు. అన్ని జిల్లాల నుంచి కాటికాపరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

బిల్లులు చెల్లించకపోతే గడ్డి తిని బతకాలా?

- మారేపల్లిలో 'ఉపాధి' కూలీల వినూత్న నిరసన

చేతిలో గడ్డి పట్టుకుని నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ప్రజాశక్తి- దేవరాపల్లి (అనకాపల్లి జిల్లా)

'ఉపాధి బిల్లులు చెల్లించకపోతే గడ్డి తిని బతకాలా' అంటూ అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం దేవరాపల్లి, గర్సింగి, తేనుగుబూడి, డొంకచెరువు, మారేపల్లి గ్రామాల ఉపాధి హామీ కూలీలు మారేపల్లిలో మంగళవారం చేతులతో గడ్డి పట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. నాలుగు వారాల నుంచి ఎనిమిది వారాల వరకూ బిల్లులు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి పోరాటానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, ఉపాధ్యక్షులు బిటి.దొర మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మర్ అలవెన్సులు, పే స్లిప్పులు, పెండింగ్ బకాయిల చెల్లింపులు వంటి డిమాండ్లపై ఈ నెల 12న తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల నుంచి వలసలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కోసం తెచ్చిన ఉపాధి హామీ చట్టం అమలులో కేంద్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందన్నారు. వంద రోజుల పనిదినాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఎండా కాలంలో నేల గట్టిగా మారడంతో ఉపాధి కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. రాజకీయ జోక్యం పెరిగి కూలీలకు మస్తర్లు ఇవ్వకుండా కొందరు నాయకులు చేస్తున్నారని తెలిపారు. పేదలకు వరంలాంటి ఉపాధి హామీ చట్టాన్ని అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై, చట్ట స్ఫూర్తిని నీరుగార్చడం శోచనీయమన్నారు.

ముంబయి ప్రత్యర్థి గుజరాత్

- చివరి లీగ్‌లో బెంగళూరు చేతిలో ఓటమి
- ఫైనల్‌కు ఢిల్లీ
- ముగిసిన డబ్ల్యుపిఎల్ లీగ్ మ్యాచ్‌లు

ముంబయి: ఫైనల్‌కు నేరుగా చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్లు నిరాశపరిచారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలతో మంగళవారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ముంబయి జట్టు .. పరుగుల తేడాతో అనూహ్యంగా ఓటమిపాలైంది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ 10పాయింట్లు (+0.32) రన్‌రేట్‌తో నేరుగా ఫైనల్‌కు చేరగా.. ముంబయి, గుజరాత్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది.

బ్రాబౌర్న్ స్టేడియంలో మంగళవారం జరిగిన మహిళల ప్రీమియర్ చివరి లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. కెప్టెన్ మంధాన (53), మేఘ్నా(26), పెర్రీ(49నాటౌట్), రీచా ఘోష్(36), వారేహామ్(31) రాణించడంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 199పరుగులు చేసింది. ముంబయి బౌలర్లు మాథ్యూస్‌కు రెండు, అమేలియా కెర్ర్‌కు ఒక వికెట్ దక్కాయి. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్ల కోల్పోయి 188పరుగులే చేయగల్గింది. స్కీవర్ బ్రంట్(69) ఒంటరి పోరాటం మినహా.. మిగిలిన బ్యాటర్లు నిరాశ పరిచారు. హర్మన్(20), సజన(23) మాథ్యూస్(19), అమన్‌జ్యోత్ కౌర్(17), సంస్కృతి గుప్తా(10) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. బెంగళూరు బౌలర్లు స్నేహ్ రాణాకు మూడు, కిమ్ గ్రాత్, ఎలైసే పెర్రీకి రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: సబ్బినేని మేఘ్నా (సి)సిసోడియా (బి)మాథ్యూస్ 26, మంధాన (సి)ఇస్మాయిల్ (బి)అమేలియా కెర్ర్ 53, ఎలైసే పెర్రీ (నాటౌట్) 49, రీచా ఘోష్ (సి)స్కీవర్ బ్రంట్ (బి)మాథ్యూస్ 36, వారేహామ్ (నాటౌట్) 31, అదనం 4. (20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 199పరుగులు. **వికెట్ల పతనం:** 1/41, 2/100, 3/153 **బౌలింగ్:** ఇస్మాయిల్ 4-0-41-0, స్కీవర్ బ్రంట్ 2-0-16-0, మాథ్యూస్ 4-0-37-2, అమన్‌జ్యోత్ కౌర్ 4-0-27-0, అమేలియా కెర్ర్ 3-0-47-1, సంస్కృతి గుప్తా 1-0-6-0, సిసోడియా 2-0-24-0

ముంబయి ఇండియన్స్ మహిళల ఇన్నింగ్స్: మాథ్యూస్ (సి)హీథర్ గ్రాహమ్ (బి)స్నేహ్ రాణా 19, అమేలియా కెర్ర్ (సి)మంధాన (బి) స్నేహ్ రాణా 9, స్కీవర్ బ్రంట్ (సి అండ్ బి)ఎలైసే పెర్రీ 69, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి)రీచా ఘోష్ (బి)కిమ్ గ్రాత్ 20, అమన్‌జ్యోత్ కౌర్ (బి)గ్రాహమ్ 17, యాస్టికా భాటియా (సి అండ్ బి)స్నేహ్ రాణా 4, సజీవన్ సజన (సి)మేఘ్నా (బి)ఎలైసే పెర్రీ 23, కమిలిని (సి)ఎలైసే పెర్రీ (బి)వారేహామ్ 6, సంస్కృతి గుప్తా (సి)జోషిత (బి)కిమ్ గ్రాత్ 10, ఇస్మాయిల్ (నాటౌట్) 4, సిసోడియా (నాటౌట్) 0, అదనం 7. (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 188పరుగులు.

వికెట్ల పతనం: 1/27, 2/38, 3/78, 4/129, 5/134, 6/140, 7/152, 8/167, 9/186 **బౌలింగ్:** కిమ్ గ్రాత్ 4-0-23-2, ఎలైసే పెర్రీ 4-0-53-2, స్నేహ్ రాణా 4-0-26-3, హీథర్ గ్రాహమ్ 4-0-47-1, వారేహామ్ 4-0-29-1.

మహిళల ప్రీమియర్ లీగ్ పాయింట్ల పట్టిక

జట్లు	ఆ	గె	ఓ	పా	నె.ర.
ఢిల్లీ క్యాపిటల్స్	8	5	3	10	+0.48
ముంబయి	8	5	3	10	+0.19
గుజరాత్ జెయింట్స్	8	4	4	8	+0.22
బెంగళూరు	8	3	4	6	-0.19
యుపి వారియర్స్	8	3	5	6	-0.62

డబ్ల్యుఎఫ్ఐపై సస్పెన్షన్ ఎత్తివేత

న్యూఢిల్లీ: కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ)పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్‌ల నిర్వహణకు, అంతర్జాతీయ టోర్నీలకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. కాగా డబ్ల్యుఎఫ్ఐకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజయ్ సింగ్ డబ్ల్యుఎఫ్ఐ కొత్త అధ్యక్షుడి ఎన్నికైన అనంతరం అండర్-15, అండర్-20 జాతీయ పోటీలను ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రెజ్లర్లు పోటీలకు సిద్ధమయ్యేందుకు సమయం ఇవ్వకుండా ప్రకటన వెలువరించిన కారణంగా కొత్త కార్యవర్గంపై వేటు వేసింది. క్రీడా శాఖ విధి విధానాలను అమలు చేయలేదనే కారణంతో తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు సస్పెన్షన్ అమలులో ఉంటుందని 2023 డిసెంబర్ 24న క్రీడా మంత్రితవ్వశాఖ వెల్లడించింది. అయితే, ప్రస్తుతం దిద్దుబాటు చర్యలు తీసుకున్న కారణంగా డబ్ల్యుఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు క్రీడా మంత్రిత్వశాఖ పేర్కొంది.

దీప్తి శర్మకు 5వ ర్యాంక్

- ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ సత్తా చాటింది. ఆల్‌రౌండర్ల విభాగంలో 5వ ర్యాంక్‌లో నిలిచింది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్ర్‌తో కలిసి సంయుక్తంగా దీప్తి 5వ ర్యాంక్‌లో నిలిచింది. 27ఏళ్ల దీప్తి శర్మ ఖాతాలో 344రేటింగ్ పాయింట్లు ఉండగా.. టాప్‌లో ఆస్ట్రేలియాకు చెందిన అష్లే గార్డినర్ ఉన్నారు. శ్రీలంక లెజెండరీ ఆల్‌రౌండర్ ఛమీరి ఆటపట్టు రెండు స్థానాలు ఎగబాకింది. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో 25పరుగులు చేయడంతో మూడు వికెట్లు పడగొట్టింది. సిరీస్ 0-2తో కోల్పోయినా.. ఇక వన్డే మహిళా బ్యాటర్ల జాబితాలో స్మృతి మంధాన ఒక్కరే టాప్-10లో నిలిచారు. మంధాన వన్డే బ్యాటర్ల జాబితాలో 2వ స్థానంలో నిలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68